

వనితలకు ప్రత్యేకము
25-10-63



సొగసైన ఒంపులను తీర్చు .... ఆకర్షణీయమైన వస్త్రములు

శ్రీనివాస్




వాయిల్స్
ప్రింట్స్
లాన్స్
పాప్లిన్స్

శ్రీ

SN/C/32


గోకుల్ ప్రొడక్షన్స్
శ్రీ తిరుపతమ్మ కథ
దర్శకత్వం: బి.యస్.నారాయణ * నిర్మాత: దోనేపూడి కృష్ణమూర్తి
డిస్ట్రిబ్యూటర్స్: ఆంధ్ర: శ్రీ కృష్ణా పిక్చర్స్ + సీడెడ్, నైజాం: పూర్ణా పిక్చర్స్
REVATHI
STUDIO Ketna



తప్పక చూడండి!
Studio SARAGAM
R.R.PICTURES
ఆర్. ఆర్. పిక్చర్స్ వారి
మంచి-చెడు
TARAKA
దర్శకత్వం రామన్న
మాటలు, పాటలు ఆచార్య ఆత్రేయ
సంగీతం విశ్వనాథం-రామమూర్తి
కెమెరా M.A. రెహమాన్
విజయ రిలీజ్

ఉత్తరాలు

కథలు

"హరి పిడుగుల్లారా" కథలో ఎరుకలసాని కుడి పైట వేసుకున్నదని ప్రచురించారు. కాని చిత్రంలో ఎడమ పైట వేసుకొని యున్నది. ఇది చిత్రకారుని పొరపాటా, లేక అచ్చు పొరపాటా?

దమ్మవళం రామారావు (అమ్మనబ్రోలు)

* * *

"మీనాక్షి' అను కథ నన్నెంతో ఆకర్షించినది.

ఎల్. నరసింహారావు (తిరుమల)

* * *

ఆర్యా 11—10—63 వార పత్రికలో ప్రచురించిన సుప్రసిద్ధ ఆసియా కథలలో మొదటి కథ 'ప్రధానం' చాలా బాగుంది. ఒక దేశపు సంప్రదాయాన్ని ఆచార వ్యవహారాల్ని ఇంత చక్కగా చిన్న కథలో చిత్రించిడం అపూర్వం.

కస్తూరిరావు (బొబ్బిలి)

నా డైరీలో ఒక పేజీ

పై సీరియల్ కథ రచన మొత్తానికి నాకు బాగుంది. కాని కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చ లేకుండా ఉన్నాను. సహృదయంతో స్వీకరించమని రచయిత్రికి మనవి.

యథార్థానికి అట్టే దూరంగా ఉండని ఏ కథలో నయినా వ్రాసేవారికి సంబంధంలేని సంఘటనలు, భావన ఉండవని అంగీకరించాలిసిందే. ఎంత కాదన్నా వ్రాసే వ్యక్తి కథలో ఒక పాత్ర అయి కూర్చో వచ్చు. అయినా రచయితగా (అంటే రచయిత్రిగా కూడాను!) ఆ వ్యక్తి సమస్యలు, అభిప్రాయాలు కొంచెం (కొంచెం ఏమిటి బాగా కూడా నేమో) అప్రస్తుతాలని నా మనవి. కేవలం వ్యక్తిగా అతను, లేక ఆమె ఏ విధంగా ఏ సన్నివేశాలలో పాల్గొంటారో అనే విషయం మాత్రమే చదివే వారికి ఆసక్తి కలిగిస్తుంది. ఇతర విషయాలు విసుగు పుట్టించే అవకాశం ఉంది.

ఉదాహరణకి, ఒక గడియారాలుచేసే వ్యక్తి ఉన్నా డనుకోండి. అతన్ని గురించిన కథలో గడియారాల తయారీ గురించి విపరీతంగా వ్రాసేస్తే ఏంచదవ బుద్ధి వేస్తుంది? సమస్యలు సాధారణ జీవితానికి సంబంధించి ఉండాలికాని సాంకేతికంగా ఉంటే విరక్తి పుట్టిస్తాయని సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

గండవరపు రామారావు (మద్రాసు)

త్వరలో ప్రారంభం!

ఒక సరికొత్త

క్రిస్టిన్ కీలర్

శీర్షిక!

మీకు చాలా ఉపయోగం

తేలు కుడితే కీళ్ళలో కుంకుడుగింజపప్పు సమరితే బాధ వెంటనే పోతుంది. నిత్యజీవితాని కుపయోగించే ఇలాంటి 200 అద్భుత రహస్యాలు 'చేతిపనులు' పుస్తకంలో ఉన్నాయి. అతి చౌకగా మంచిబలానికి, పిప్పిపంటి పోటుకి, మొటిమలకు, మూలశంఖకు, శరీరనొప్పులకు, నరాల బలహీనతకు, గుండె బలానికి, వాతాన్ని పోగొట్టేవి, ఇలాంటివెన్నో సులువుగా, స్వంతంగా చేసుకొనే పద్ధతులందున్నాయి. ఇంకా అత్తర్లు, తలనూనెలు, సబ్బు, స్నో, టూత్‌పేస్టు, పౌడర్లు మొదలయినవన్నీ చేసే పద్ధతులున్నాయి. 'చేతిపనులు' అనే ఈ పుస్తకం చాల ఉపయోగమైనదిగా ఉన్నదని 3-8-52 ఆంధ్రప్రభ వ్రాసింది. వెల రు. 3-50 న॥ పై. పోస్టు ఖర్చులు ఉచితం. ఇవి క్రిందిచోట మాత్రమే దొరుకును. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, వ్రాస్తే వి. పి. పోస్టులో వెంటనే మీకుకూడా ఒక పుస్తకం పంపబడును.

SWASTIK

నెర్విటాల్

నరముల బలహీనతకునూ, రక్తపోటుకున్నూ రామబాణము. అనుభవయుక్తముగా చేయబడినది.

8 ఔ. సీసా 5-75, పోస్టేజి 1-75.

ఇండియన్ మెడిసన్ హౌస్,

విజయవాడ-2.

జల్లుకొనిని ప్రతిసారీ ఈ టాల్కం పౌడరు మీ చర్మానికి రెట్టింపు రక్షణ సమకూరుస్తుంది



కుటికురా టాల్కం పౌడరు మూలంగా మీకు చేకూరే లాభం యిదే. మీ చర్మానికి ఇది రక్షణ కల్పించిన విధంగా మరే పౌడరూ కలిగించదు. దీనికి కారణం కుటికురాలో తగుమాత్రం ఔషధాలు కలియుటమే.

కుటికురా చెంటనిపేయనీయదు. చికాకు కలిగించే దద్దుర్ని శాంతపరుస్తుంది. వాసనపుట్టించే చెమటను పీల్చి, మిమ్ము రోజంతా పూవులా సువాసనగా వుంచుతుంది. దీనికి చేర్చిన ఒక ప్రత్యేకమైన సువాసన మీకెంతో ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఈ నాడే ఒక కుటికురా డబ్బా కొనండి. ఈ టాల్కం పౌడరుకు 110 సంవత్సరాల సాంప్రదాయముంది.

కుటికురా

కుటికురా ఆయింట్‌మెంట్. పుండ్లను మాన్పుతుంది. పంటి పూతనూ, చర్మదురదనూ మాన్పి చర్మరోగ్యాన్ని కాపాడుతుంది

NATIONAL C 30162A

నేతలో, మన్నికలో పనితనంలో

కొఠారీ మల్లులు

విశిష్టమైనవి లాంగ్‌క్లాత్‌లు కూడా!

...ఎందుకంటే

- కొఠారీ మల్లులు మరియు లాంగ్‌క్లాత్ బట్టల తయారీలో ఉపయోగింపబడిన నూలు ఉత్తమ రకపు కొఠారీ నూలు.
- వాటింతటవే తిరిగే ఆటోమాటిక్ లూములమీద నేసిన బట్ట నేత బాగా ఉంటుంది.

ఎప్పుడూ కొఠారీ మల్లు M-7 మరియు అదే పేరుతో లాంగ్‌క్లాత్ L-1 లేక L-2 అడగండి.

ఈ ట్రేడ్ మార్కుని గమనించండి



KS తయారుచేసినవారు :

కొఠారీ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

పెంగనల్లూరు, కోయంబత్తూరు.

భారతీయ మానక్ సంస్థ సర్టిఫైయింగ్ మెంబర్లు.

మేనేజింగ్ ఏజెంట్లు :

కొఠారీ & సన్స్, కొయంటల్ బిల్డింగ్స్, ఆర్మీనియన్ స్ట్రీటు, మద్రాసు-1.

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం : 25—10—63
శోభకృన్నామ సం॥ (అధిక) కార్తీక శుద్ధ సప్తమి
సంపుటము : 56 సంచిక : 8
స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail) రు. 20.00. (విమానం ద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా : 135.00.)

*

విడి ప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1

మనలోమాట

ఈ వారం ఆంధ్ర సచిత్ర వార పత్రిక వనితలకు ప్రత్యేకం అన్నాము. ఈ సంచికలో స్త్రీల ప్రత్యేక శీర్షికలు:

- నిప్పాణి జమున బొమ్మల కొలువు వ్యాసం.
- మందరపు లలిత ఫాషన్‌లను గురించి వ్రాసిన వ్యాసం.
- నిట్టింగ్ మొదటి పాఠాలేకాక ఒక కోటు వంటి వస్త్రం కుట్టేందుకు కావలసిన సూచనలు.
- నేటి పత్రికా సాహిత్యంలో స్త్రీల పాత్రను చర్చించే వ్యాసం: రచన రామవరపు సత్యవతి.
- 'సరాగమాల'లో సైతం వనితలకు సంబంధించిన విషయాలే వ్రాశారు శ్రీ వి. ఎ. కె. రంగారావుగారు!

ఇక వనితలకి మాత్రం ప్రత్యేకంకాని ఆకర్షణలు! ఈ వారం మొదలు సినిమా పేజీలలో హైదరాబాదులో జరిగే షూటింగ్ వార్తలు చూడవచ్చు. విలేఖరి పేరు వాశిరాజు ప్రకాశం......ఇది ఒకటి.

రెండవది రు. 1000 —పొందిన మొదటి బహుమతి నవల 'మనిషి—మిథ్య' రచయిత 'ఆదివిష్ణు' పాఠకులకు సుపరిచితులే!

వీరు 1940 లో బందరులో పుట్టారు. 1960 లో బి. కాం. డిగ్రీ పుచ్చుకుని, ప్రస్తుతం ఆర్. టి. సి. లో పని చేస్తున్నారు. నివాసం విజయవాడ. నాటకాలంటే అభిమానం. విద్యార్థిగా కళాశాలలో ఉత్తమ నటుడిగా ఎన్నిక అయ్యారు.

రచయిత ఈ క్రింది మాటలు వెయ్యమని కోరారు—

ఇందులో వచ్చే ప్రతి పాత్రా, సన్నివేశమూ కేవలం కల్పితాలు.

ఇది నాన్న చెప్పిన కథ. ఆయన చెప్పే ప్రతి కథపైనా నాకు గౌరవమూ, గురీ ఉంటాయి. నే రాసే కథని చదివి నిండుగా నవ్వుతో తన అమూల్య అభిప్రాయాలిచ్చే మా నాన్న నాకు దేవుడు. ఒక విధంగా ప్రాణ మిత్రుడూను. ఆయన మంచితనమూ, వ్యక్తిత్వమూ, నే నెప్పుడూ మరువలేను. నా ప్రథమ ప్రయత్నమైన ఈ నవలా రచనకు ముఖ్య కారకులు మా నాన్న! అందుకే ఆయనకు కృతజ్ఞత!



ఆదివిష్ణు విఘ్నేశ్వరరావు.

నవలకి పేరు పెట్టిన మిత్రుడూ, శ్రేయోభిలాషి మా సి. రా. ఉరఫ్ సింగరాజా రామచంద్రమూర్తి! అతనికీ నా కృతజ్ఞత!

సెలవు, భవదీయుడు
ఆదివిష్ణు.

* * *


నవలల పోటీలో రెండవ, మూడవ బహుమతి పొందిన నవలల వివరాలు పై వారం ప్రచురిస్తాము.


పాఠకులకు మా దసరా శుభాకాంక్షలు



బొమ్మల కొలువు

విషయానుక్రమణిక


త్వరలో రా!
విఠల్ ప్రొడక్షన్స్ వారి
గురువును మించిన శిష్యుడు
రచన: జి.కె.మూర్తి
సంగీతం: కోదండపాణి
కెమెరా: రవికాంత్
కో-డైరెక్టర్: ఎస్.డి.లాల్
పూర్ణ రిలీజ్
నిర్మాత-దర్శకుడు: విఠలాచార్య
Negative Rights by SREE SREENIVASA MOVIES


బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ
చిక్కుల్లో వుంది—
వాళ్లు కామరాజ్‌ను
సంప్రదిస్తారా? ఏం?
కేరళ కాంగ్రెస్
సోషలిజం
మన ఆర్థిక విధానం
'మన ఆర్థిక విధానం కావల్సినంతగా
పెరగటంలేదు'—టి.టి.కె. ఉవాచ
హిందీవాది
OOMMEN.



ఇది చాలా మంచివూరు—అనుకున్నాడు రమాపతి. అంతటితో వూరుకోకుండా ఆ అభిప్రాయాన్ని బాహాటంగా పదిమందితోనూ చెప్పేశాడు..

"అలాగా" అంటూ ఆశ్చర్యాన్ని ప్రకటించారు కొందరు. "నిజం, నిజమే" అంటూ ఏకీభవించారు కొందరు. 'రిసెర్చి చేసి గొప్ప విషయమే కనిపెట్టాడయ్యా ఈ ప్రబుద్ధుడు' అనుకున్నారు కొందరు.

తలా ఒక విధంగా అనుకుని తలలు పంకించుకుని ఎవరి దారిని వాళ్ళు వెళ్ళిపోయారు లోకులు. వాళ్ళల్లో మచ్చు కొక్కడైనా రమాపతి అభిప్రాయానికి ప్రాధాన్య మిచ్చిన పాపాన పోలేదు.

కానీ యిది చాలా మంచి వూరని అన్నాడో లేదో యింతలేసి కళ్ళతో అతడివైపు ఆశ్చర్యంగా చూసి "ఐనా ఈ వూరిని గురించి మీ కప్పుడే ఏం తెలిసిందండీ! అసలు మనమీ వూరికి వచ్చి ఎంతకాలమైంది?" అంటూ భర్తను నిలదీసి అడిగింది రాజేశ్వరి.

చొప్పదంటు సందేహాన్ని వ్యక్తపరచినందుకు చిరచిర లాడిపోతూ, తన విజ్ఞతను శంకిస్తున్న భార్యకేసి చురచుర చూచాడు రమాపతి!

ఆమాత్రానికే వెనుకంజవేసే తత్వంగాదు రాజేశ్వరిది! "అదేమిటండీ! అలా చూస్తారు? చూపులకే గ్రుడ్లు తేలవేసి క్రిందపడి పోవడానికి నేనేమీ కొంగనుకాను లెండి!" అంటూ ఓ పురాణ గాథను జ్ఞప్తికి తెచ్చింది రాజేశ్వరి.

ఆడవాళ్ళతో గొప్ప విషయాలు చెప్పనే గూడదనుకున్నాడు రమాపతి. చెప్పి అవహేళన పాలైనందుకు కించపడ్డాడు. తనీ విషయాన్ని ఎందరితో చెప్పాడు! అందరూ తన అభిప్రాయాన్ని యథాతథంగా ఆమోదించేశారు. రాజేశ్వరికేం తెలుస్తుంది? ఈవిడకు వితండవాదం తప్ప మరొకటి చేతగాదు.

—ఐనా నాలుగు గోడల మధ్య జీవితాన్ని గడపుకు పోవడానికి అలవాటుపడిన ఆడవాళ్ళకేవూరైతే నేమి? వాళ్ళకా వూరెంతో, ఈ వూరూ అంతే! ఇక్కడి హెడ్మాస్టరుగారు మంచివారనీ, సహోపాధ్యాయులు స్నేహితులంటే ప్రాణాలు విడిచిపెట్టేస్తారనీ, విద్యార్థులు ఉపాధ్యాయుల కనుసన్నల్లో మసలుకుంటారనీ, చివరికిక్కడి హోటలు సర్వర్లు, చిల్లరంగడి వర్తకులు, జట్కాబళ్ళ సాహెబులు సైతం ఎంతో మర్యాదస్తులనీ విశదంగా వివరాలు ఏకరువు పెడితే మాత్రం ఈవిడకు వాస్తవం అవగత మౌతుందన్న నమ్మకమేమిటి?

తీరా తానింతగా కంఠశోష పెట్టుకున్న తరువాత రాజేశ్వరికి సరిక్రొత్త సందేహాలు స్ఫురించవని మాత్రం రమాపతి ఎలా అనుకోగలడు?

రమాపతికి మౌనమే శరణ్యమైంది.

కానీ ఎలాంటి దురభిప్రాయాలనైనా సమూలంగా తుడిచిపెట్టగలిగినది కాలం? కాలం గడిచినకొద్దీ రాజేశ్వరికి వాస్తవం తనంతటదే తెలిసి వస్తుంది లెమ్మనుకున్నాడు రమాపతి.

కాలం దొర్లిపోతోంది.

నిన్న గాక మొన్ననే జరిగినట్టున్నా రమాపతి సతీసమేతుడై ఆ వూరిలో కాపురం పెట్టి, అప్పుడే నెల రోజులు గడిచిపోయాయి.

ఓరోజు ఉదయం లాబొరేటరీలో ఏదో ప్రయోగం కోసం రమాపతి ఉపకరణాలను ఎన్నుకుంటూ ఉండగా ఓ విద్యార్థి సుడిగాలిలా వచ్చిపడ్డాడు. ఎవడో ఒకడు ఆగంతకుడు ఆఫీసు రూం వరాండాలో తనకోసం వేచి ఉన్నాడట! 'రమాపతిగారెక్కడ, రమాపతిగారెక్కడ' అంటూ అతడు కనుపించిన వారినల్లా వాకబుచేసి పారేస్తుంటే వసారాలో కూర్చోమని చెప్పి, ఈ విద్యార్థి తనకోసం యిలా పరుగెత్తి వచ్చాడట!

ఎవరో బంధుసత్తముడు కాబోలు ననుకున్నాడు రమాపతి. ఇల్లు దూరకమునుపే ఎలుకల రాకడని చెప్పనే చెప్పారు మరి!

బంధువైనా బాగుండేది! ఓ కుర్రాడిని తోడిచ్చి ఇంటికి పంపగలిగి ఉండేవాడు రమాపతి. ఆగంతకుడు బంధువు కాడు. ఒక మానాన వదలిపెట్టడు. తుమ్మబంకలా అంటుకున్నాడు. "సన్నగా, తుంగ కాడలా ఉండేవాడివి, ఇప్పుడు బాగా కండబట్టి పోయావురా రమాపతి! రైటో రైటో! మనిషన్న తర్వాత ఈమాత్రం పుష్టిగానైనా ఉండాలి. నాకేం తెలుసు—నువ్వీవూళ్ళో ఉన్నావని! నా పనేమిటో, నా లోక మేమిటో! ఈరోజెవరో కుర్రాళ్ళు మాట్లాడుకుంటూ ఉండగా విన్నాను. 'మా సైన్సు మాష్టారు రమాపతిగారు ఎంత బాగా పాఠం చెబుతారనానుకున్నావురా' అంటూ ఓ కుర్రాడు తెగ మురిసిపోతున్నాడు. పేరు వినగానే నా బుర్రలో ఓ మెరుపు మెరిసిందిలే! దగ్గరికి పిలిచి విచారిద్దును గదా, నా అనుమానం కాస్తా నిజమైపోయింది. ఎలాగైతేనేం, నిన్ను కనిపెట్టేశాను. అన్నట్టు ఎప్పుడొచ్చావు? ఏం కథ? ఈవూరు నీ కెలా ఉంది? ఎక్కడుంటున్నావు?...." మాటల ధోరణి సంగతలా ఉండగా, ఆగంతకుడి వేషం కూడా చూపరులను ఆకర్షింపగలిగిందనే చెప్పాలి. అతడు కాకీ ట్రౌజరు తొడుక్కున్నాడు. రంగు అరచొక్కా వేసుకున్నాడు. ఆ దుస్తులపైన మసి మరకలకు కొదువ లేదు. క్రాపింగు బుట్టలా పైకి లేచింది. చెంపలపైన చెమట ధారలు ధారలుగా స్రవిస్తోంది.

పది పదిహేనుగురు విద్యార్థు లక్కడ ప్రోగైపోయారు. టీచర్సు రూములోనుంచి నలుగు రైదుగురు ఉపాధ్యాయులు గూడా బయటికి వచ్చేశారు. జవాను రాఘవులైతే స్తంభం చాటున నిల్చుని ముసి ముసి నవ్వులు నవ్వుకుంటున్నాడు.

ఉదయం తాను నిద్రలేచిన వేళ మంచిది కాదేమో ననుకున్నాడు రమాపతి. లేకుంటే తనకిలా తలవంపులు కలిగేవి కావు. ఎదుటి వ్యక్తి

ఒకానొక హైస్కూలు టీచరన్న పరిజ్ఞానం ఆగంతకుడికి బొత్తిగా ఉన్నట్టు లేదు. అతని ధోరణి అతనిది. అతనివే ప్రశ్నలు! అతనివే సమాధానాలు. కనుబొమలు పైకెత్తి ముక్కును క్రిందికి దించి ప్రసంగం మధ్య మధ్యలో ఆశ్చర్యార్థకపు గుర్తులు!

అరగంటసేపు గాలివానలా పీడించిన తరువాత అతడు సెలవు తీసుకున్నాడు. ధర తగ్గుట హెచ్చు కొరకే నన్నట్టుగా ఆ సెలవు తీసుకోడం గూడా మళ్లీ కలుసుకోడానికే! ఒకటి, రెండు రోజుల్లో అతడు రమాపతిని ఇంటిదగ్గరే సంధిస్తూ వన్నాడు. గృహిణితో పరిచయం చేసుకుని అలా మగల దాంపత్యం తాలూకు ముద్దూ ముచ్చటలు గమనిస్తూ న్నాడు.

"ఎవడోగానీ 'జూ' లో ఉండవలసిన వాడండీ రమాపతిగారూ!" అన్నాడు డ్రాయింగు మేష్టారు కోదండం.

"ఎందుకైనా మంచిది! ఎవడైనా పేషంటు పిచ్చి ఆసుపత్రి నుంచి పారిపోయి వచ్చాడేమో తెలుసుకుంటావా రమాపతీ!" అన్నాడు లెఖ్ఖల టీచరు రామకృష్ణ.

"ఇంతకూ ఇత డెవరో, ఏవిధంగా నీకు పరిచితుడో చెప్పవయ్యా రమాపతీ! అతగాడి ఉదంత మేమిటో ఆకర్ణింపగా కుతూహలం బయ్యెడిని" అన్నారు తెలుగు పండితులు అవధానిగారు.

"అబ్బే, పెద్దగా పరిచయ మేముందండీ! జీవితం కదా! ఎందరినో కలుసుకుంటాము. విడిపోతాము. అందరినీ జ్ఞప్తిలో ఉంచుకోగలమా!" అంటూ పొసగీ పొసగని మాటలతో తప్పించుకున్నాడు రమాపతి.

కానీ, అప్పటికప్పుడు తప్పించుకోడంతో ఏమైంది? ఇదేదో అపశ్రుతిలా తనను వెన్నంటే సూచన లున్నాయి. వీడి పేరు కామేశం. చిన్ననాటి స్నేహితుడు. ఆ వీధిలోని కుర్రాళ్ల కందరికీ రింగ్ లీడరు వంటివాడు. మిత్ర బృందంలో వాడి మాట కెదురుండేది గాదు. ఎటొచ్చీ వాడి వాచ్చ మీరిన వాళ్లకు మళ్లే కలిగినవాడు కాదు. అందుకు తోడుగా చదువుపైన వాడి శ్రద్ధ అంతంత మాత్రం! ఫోర్తు ఫారంతో వాడి చదువు ఆగిపోయింది. ఆ తరువాత అత డొకటి రెండు పర్యాయాలు మాత్రం కనిపించాడు. ఒకసారి రైల్వేలో తాత్కాలికోద్యోగం ఒకటి చేస్తున్నట్టు చెప్పాడు. మరొకసారి కిళ్లీకొట్టు వ్యాపారం లాభదాయకంగా ఉందన్నాడు.

ఆరోజు ఉదయం స్కూల్లోకి గాలి వానలా వచ్చిపడిన కామేశం తా నిప్పుడు స్థానిక బస్సుల కంపెనీకి సంబంధించిన మరమ్మత్తుల కార్ఖానాలో పనిచేస్తున్నా నన్నాడు. అలాగైతే యిది వీడి సరిక్రొత్త అవతార మన్నమాట!

మధ్యాహ్నం ఇంటికి రాగానే రమాపతి భార్యను పిలిచి "చూడు రాజేశ్వరీ! మనపాలిటి కివ్వాళ్లొక తోకచుక్క మొలిచింది" అన్నాడు.

"తోకచుక్కా!" విస్తుపోయింది రాజేశ్వరి.

"అవును మరి! నిజమే!! ఆ తోకచుక్క పేరు కామేశం. రేపో మాపో వాడు మనపైన విరుచుక పడిపోగల ప్రమాదం ఉంది. మనం జాగ్రత్తగా ఉండడం ఎంతైనా అవసరం!" ఎందుకంటావా్ ఆ కామేశంగా డున్నాడే, వాడు పొమ్మని మెడబట్టి గెంటినా చూరు పట్టుకుని వ్రేలాడే రకం!"

"అలాగా! అయితే మీ కెందుకూ, మీ రూరుకోండి. పొమ్మనకుండా పొగబెట్ట నాచేత నౌను" అంది రాజేశ్వరి.

కానీ, తీరా కామేశం వచ్చిన తరువాత పొగ బెట్టలేక పోయింది రాజేశ్వరి. పళ్లతో, పూలతో, ప్రసన్న వదనంతో మూర్తీభవించిన బంధు ప్రేమలా వచ్చాడు కామేశం! వచ్చినవాడు తెచ్చిన పళ్లన్నీ భార్యాభర్తలకు వొలిచిపెట్టి తానుమాత్రం బాల్యస్మృతులు నెమరు వేసుకో సాగాడు. 'అలాంటి రోజులిక రావురా రమాపతీ! తాటిముంజలు తిని, కడుపునిండా ఏటి చలమలో నీళ్లు త్రాగి యిసుక తిన్నెలపైన ఆటలాడుకుని ప్రొద్దు గ్రుంకు చీకటి పడ్డాక యింటిదారి పట్టి తల్లిదండ్రుల దగ్గర మెత్తగా నాలుగు చీవాట్లు తిని ఒళ్లెరుగకుండా పడి నిద్రపోయే రోజులు మళ్లీ ఎప్పుడొస్తాయి? వయసు పైబడినకొద్దీ బరువులు, బాధ్యతలూ మనిషిని కృంగదీసేస్తాయి తోడునీడగా ఉండే అర్ధాంగి, నవ్వుతూ ఎదురయ్యే బిడ్డలు, మనసిచ్చే స్నేహితులు లేకపోతే ఈ జీవితం పక్కా ఎడారే ననుకో! .... అన్నట్టు మీ రిద్దరూ ఒకసారి మా యింటికి రావాలమ్మా రాజేశ్వరీ! ఎప్పుడో కాదు. నాలుగు వీధులు దాటి రావడానికి వాయిదాలు కూడా ఎందుకు? ...."

"అలాగే అన్నయ్యా! తప్పకుండా వస్తాముగానీ మీరీపూట భోజనం చేయందే వెళ్లగూడదు" అంది రాజేశ్వరి.

ఆచరణలోకి వచ్చేసరికి తన హెచ్చరిక బూడిదలో పోసిన పన్నీరై పోయినందుకు లోలోపల అగ్గి, మీద గుగ్గిలమై పోయాడు రమాపతి. కానీ పైకి మాత్రం "ఔనౌనురా కామేశం! భోజనం చేసే వెళ్ళు ...." అన్నాడు.

కానీ రమాపతి ఊహించినట్టు తిండికోసం అంతగా కక్కుర్తి పడేవాడిలా కనిపించలేదు కామేశం! "భోజనానికి కేమమ్మా! ఎప్పుడో ఒకప్పుడు నా అంతట నేనే వూడిపడగలను. ఇంటి దగ్గర భోజనంచేసి వచ్చాను. గనుక, యిప్పుడు మళ్లీ రెండో విడత భోజనానికి సిద్ధ మయితే మీకు పెట్టిన తృప్తీ ఉండదు. నాకు తిన్న తృప్తీ ఉండదు" అన్నాడు కామేశం.

ఉండి ఉండి ప్రాణాంతకమైన సందేహాలను బయటపెట్టే రాజేశ్వరి కామేశం వెళ్లిపోగానే "అదేమిటండీ! ఇలాంటి మంచివాణ్ణి పట్టుకుని తోకచుక్క అనేశారూ!" అంటూ సాదీసింది.

తాను నిల్చున్నచోట భూకంపం వాటిల్లినట్లు తలక్రిందులైపోయాడు రమాపతి. "ఆహా, అది, కాదు రాజేశ్వరీ! మరి .... ముఖాన్ని చూసి గానీ మాటల్నిబట్టి గానీ మంచితనాన్ని నిర్ణయించ గూడదు. వీ డున్నాడే కామేశం—పైకి కనిపించే టంత మంచివాడు కాడు...."

తన సంజాయిషీ తన చెవులకే కృత్రిమంగా ధ్వనించడంవల్ల నైతేనేమి, సంజాయిషీ పూర్తిగాక మునుపే రాజేశ్వరి వంటగదిలోకి వెళ్లిపోవడంవల్ల నైతేనేమి రమాపతికి మళ్లీ మౌనమే శరణ్యమైంది.

* * *

మానవుడు దేనినుంచి దూరంగా లనుకుంటాడో అది వాడికి మరింత సన్నిహితం గావడం విధిలీలకు సంబంధించిన విచిత్రాల్లో ఒకటి. కామేశం పట్ల తన కెందుకు వైముఖ్యం కలిగిందో రమాపతికి తెలియదు. ఆమాత్రం ఆత్మపరిశీలనకు అతడు పూనుకోలేదు. బహుశా కామేశం సంస్కారము లేనివాడని రమాపతి భావించి ఉండవచ్చు

నా పాట

చందూ

ఈ గాలి హోరులో
సెలయేటి జోరులో
నేను పాడేపాట
నాకె వినపడదాయె...

మా పాటలో రాలు
కరిగి పోలేదేమొ
మా పాటలో పూలు
వికసించ లేదేమొ...

నా పాటతో పోటి
సెలయేటి జోరు
అద్దానితో పోటి
సుడిగాలిహోరు...

చుట్టూ కూర్చున్న చెట్లన్ని
ప్రేక్షకులుగా మారి
మా పాటను వినీ వినీ
గలగల నవ్వాయి...

ఈ జోరు ఈ హోరు
నేను పాడే తీరు
ప్రకృతిలో లీనమై
ప్రవహించి పోయాయి...

ఈ గాలి హోరులో
ఈ యేటి జోరులో
నేను పాడే పాట
నాకె వినపడదాయె... ★



అతనితో కలిసి మెలిసి తిరగడం తన అంతస్తుకు తగనిపనిగా అతనికి తోచి ఉండవచ్చు. వింతలలో కల్లా వింత మానవుడి మనస్సు. వెయ్యి ధాతువుల రసాయనిక సమ్మేళనం లాంటిదది. ఎవడి మనస్సులో ఏముందో వాడికే తెలియనప్పుడు, ఇతరులెందో వాడి మానసిక ప్రవృత్తుల్ని సూక్ష్మ వివరాలతో సహా విశ్లేషించి చెప్పడం ఎవడితరం ?

వీధిలో ఎక్కడైనా కామేశం తారసిల్లితే రమాపతి యిరకాటంలో తగులుకున్నట్టు గింజుకునేవాడు. ఆ తారసిల్లడం గనుక హైస్కూలు మిత్రుల సమక్షంలో నయితే రమాపతి ముంత పొగలో వూపిరాడనివాడిలా విలవిల లాడిపోయేవాడు. ఒకప్పుడు గత్యంతరంలేక కామేశం పలకరింపుల్ని పరామర్శల్ని సహిస్తూ, ముభావంగా ఉండిపోయేవాడు. మరొకప్పుడు మొగమాటానికి స్వస్తి చెప్పి దులపరించుకునేవాడు. కామేశం గాకుండా మరొకడెవడైనా అయితే అంతటితో రమాపతి అంతరంగంలోని యింగితాన్ని అవగతం చేసుకో గలిగి ఉండేవాడు. సంస్కారాన్ని గణించి చెప్పడానికి నిర్ణీతమైన కొలబద్దలు లేవు. కనుక కామేశం సంస్కారహీనుడౌనా కాదా అన్నది వివాదాస్పదమైన విషయం. కానీ కామేశాన్ని గురించి నిస్సంశయంగా ఒకమాట చెప్పుకోవచ్చు. పరేంగితాన్ని పసిగట్టే తెలివితేటలకూ అతడికి చాలా దూరం. కామేశం కందుకంలాంటి వాడు. గోడకు వేసి మోదినకొద్దీ, మళ్లీ కొట్టినవాడి వైపుకే తిరిగి రావడం కందుకం స్వభావం !

భార్యాసహితంగా వచ్చి రమాపతి తన యింట ఆతిథ్యం స్వీకరించగలడన్న ఆశ లరొక ఎండమావిలా నాలుగైదు మాసాలపాటు కామేశంతో దాగుడుమూత లాడుకుంది. "పిలుస్తూనే ఉన్నావుగా ! ఎప్పుడో వస్తాములే !" అనేవాడు రమాపతి. నిజమే కాబోలు ననుకున్నాడు కామేశం. ఆఖరు కొకనాడు రమాపతి "రావాలని నిర్బంధ మేముంది! వస్తే వస్తాం. లేకుంటే లేదు" అనేశాడు.

అప్పటికీ మిత్రుడు తనతో పరిహాస మాడుతున్నాడేమో ననుకున్నాడు కామేశం.

మళ్ళీ కొంతకాలం గడిచిపోయింది.

ఓరోజు రాత్రి తొమ్మిది గంటలవేళ పాలార బోసినట్టు కాస్తోంది వెన్నెల. పగటిపూట ఎండ దెబ్బకు శోషిల్లిపోయిన ప్రాణాలకు హాయిగా చల్లటి గాలి వీస్తోంది. ఇంటికి వెనక ఆరు బయట చాప వేసుకుని పడుకున్నాడు రమాపతి. దగ్గరగా లాంతరు వెలుగులో పత్రిక చదువుకుంటోంది రాజేశ్వరి. కామేశం అన్నీ అవకతవక పనులు చేయడానికే పుట్టాడనుకునే రమాపతి గూడా అలాంటి ప్రశాంత సమయంలో అతడు వూడిపడవచ్చు ననుకోలేదు. అనుకోకపోతే నేమి, అంతపనీ జరిగింది ! తలుపు దబదబా బాది, రాజేశ్వరి గడియ తీయగానే ముఖం లోపలికి చూపించి "మరేం భయపడొద్దు" లేవమ్మా రాజేశ్వరీ ! భోజనం చేసే వచ్చాను. కానీ కాసిన్ని మంచినీళ్లు మాత్రం త్రాగలేకపోము అంటూ రమాపతిని సమీపించాడు కామేశం !

మిత్రుణ్ణి కూర్చోమనైనా చెప్పలేదు రమాపతి. కామేశం చాపపైన కూలబడ్డాడు. కూర్చున్న కాసేపటికి "ఏమిటోరా రమాపతీ ! ఇప్పుడే ఇంటికి వెళ్లి స్నానంచేసి భోజనం చేశాను. ఎందుకో బుద్ధి సీపైకి మళ్లింది. చక్కా వచ్చేశాను." అంటూ తలగడ పైకి ఒరిగిపోయాడు.

వచ్చినవాడు దూరంగా కూర్చోకుండా తాను పడుకున్న చాపపైన్నే కూర్చోడ మేమిటి ! కూర్చున్నాడుబో, అంతటితో ఆగకుండా తన శరీరాన్ని చిత్తుచిత్తు చేస్తూ తలగడపైకి వ్రాలిపోవడ మేమిటి ? కామేశం ప్రవర్తన రమాపతికేమాత్రము నచ్చలేదు. కానీ, ఆగ్రహాన్ని ఎలా వ్యక్తం చేయాలో అతనికి తోచడంగూడా లేదు.

"అన్నయ్యా ! మంచినీళ్లు" అంటూ పళ్లెరంలో ఉపాహారంతో సహా ప్రత్యక్షమైంది రాజేశ్వరి.

కామేశం ఫలహారం స్వాహా చేసి ఒక గ్రుక్కలో గ్లాసు ఖాళీ చేసేశాడు. గొంతుక సవరించుకుంటూ అసలు విషయానికి మెల్లిగా ఉపోద్ఘాతం ప్రారంభించాడు.

"మా ఆవిడ దగ్గర నేను తలెత్తుకుని తిరగలేక పోతున్నానురా రమాపతీ !"

"పోనీ, తల దించుకునే తిరుగు !" ఎందుకు

"వివాహితులైనవాళ్ళే ఉద్యోగాని కక్కర్లేదనా, ఎందుకయ్యా !" అన్న ఒక స్నేహితుని ప్రశ్నకు.

"వాళ్ళయితేనే మనం కోప్పడ్డా పడుండగలరు", అని షాపు యజమాని సమాధానం.

రంగారావు (కాకరపర్రు.)

పుల్లను విరిచినట్లు పెళుసుగా బదులు చెప్పేశాడు రమాపతి.

వెన్నెల్లో కామేశం ముఖం వెలవెల బోవడం గమనించింది రాజేశ్వరి.

కామేశం నోటికి తాళం పడిన మాట నిజం. అత డెంతగానో ప్రయత్నించాడు. వూహూఁ, మాట పెకిలిందిగాదు. పది పదిహేను నిమిషాలు మౌనంగానే గడిచిపోయాయి. కామేశం ఓ నిర్ణయానికి వచ్చినవాడిలా తటాలున లేచి కూర్చున్నాడు కూర్చుంటూ "నీతో ఒక మాట చెప్పాలి రమాపతీ !" అన్నాడు.

"రహస్యమా !" అన్నాడు రమాపతి కామేశం ముఖంలోకి విచిత్రంగా చూస్తూ.

"వడ్లగింజలో బియ్యపుగింజ ! రహస్యమేముంది నా తలకాయ ! మిత్రుడివి. ఆంతరంగికంగా నా మనసులోని విషయాలు బయటపెట్టుకుందామని ...."

"ఐతే పద" అంటూ రమాపతి లేచి నిల్చుని చరచరా వీధిలోకి వచ్చేశాడు.

వీధిలోకి వచ్చిన రమాపతి ఒక్క విసురుతో ముందుకు తిరిగేసరికి, వెనువెంటనే వచ్చిన కామేశం ఓ అడుగు వెనక్కు వేసి "మరేం లేదురా రమాపతీ ! నీకొక కొరత వుంటే ఉండవచ్చు. మాటిమాటికి మిమ్మల్ని పిలవడమే గాన్ని మేము మీ యింటికి వచ్చి ఒకటి రెండు పూటలుండి పోవడం నీ మనసుకు బాధాకరంగానే ఉంటుంది. కానీ ఒక విషయం గమనించాలి నువ్వు ! మీరైతే భార్యాభర్త లిద్దరు ! మేము పిల్లా జెల్లా కలిసి అరడజను మందికి తక్కువగా లేము. పైగా అమ్మాయిని చూద్దామంటే పట్టి మనిషిగా కూడా లేదు. ఇలాంటప్పుడు బంధువుల ఇళ్లకు వెళ్లాలనీ, విందులు తినాలనీ, వినోదంగా కాలం గడపాలనీ ఆడవాళ్ల కెన్నయినా కోరిక లుంటాయి...."

"ఇదిగో కామేశం !" కటువుగా అడ్డు తగిలాడు రమాపతి. "ఎవరి కోరికలు వాళ్ల కుంటాయి ఎవరి హద్దులు వాళ్ల కుంటాయి. మర్యాదో పిలిచావు. రావడమో, రాకపోవడమో నిర్ణయించుకునే వంతు మాది. మా పాటుకు మమ్మల్ని బ్రతకనివ్వకుండా నువ్వెందు కిలా తొందర పెడతావో తెలియకుండా ఉంది !!...."

అలాంటి జవాబు వస్తుందని కలలోనైనా అనుకోని కామేశం కృంగిపోయాడు.

* • *

కాల మొక్క రీతిగా గడవదని చెబుతారు లోకజ్ఞులు. సన్నగా, పూల రెమ్మలా యింటిలో అమూలాగ్రం ఈ మూలకు చకచకా తిరుగుతూ ఉండిన రాజేశ్వరి పండ్ల బరువుతో వంగిపోయిన రసాల వృక్షంలా బుట్ట బొమ్మలా తయారైంది. కానీ నవమాసాల కింకా వ్యవధి లేకపోలేదు. ప్రతిరోజూ మామగారి రాకకోసం ఎదురుచూస్తున్నాడు రమాపతి. మామగారు రాగానే రాజేశ్వరి పుట్టింటికి వెళ్లిపోయింది. ఆ తరువాత తన బ్రతుకు 'సత్రంలో భోజనం, మఠంలో నిద్ర' కు ఉటో అయిపోతుంది. గత్యంతర మేముంది ? ఈ వియోగము తప్పనిసరి. అమాటకొస్తే వియోగానంతర సంయోగం నిర్భరానంద హేతువు. అందుకు తోడుగా పొత్తిళ్లలో చిన్నారి పాపతో సహా తరలి వస్తుంది రాజేశ్వరి. అప్పుడప్పుడూ ఆ సన్నివేశాన్ని తలచుకుని పులకితు డవుతున్నాడు రమాపతి.

ఓరోజు ఉదయం నిద్రలేచి, కాలకృత్యాలు తీర్చుకుని పత్రికా పఠనం కోసం రీడింగురూము దాకా వెళ్లొచ్చాడు రమాపతి. గంట ఎనిమిదిన్నర కావస్తున్నా రాజేశ్వరి యింకా పడుక్కొన్నదల్లా లేవలేదు. "అదేమిటి రాజేశ్వరీ ! ఇంకా తెల్లవార లేదా నీకు ?" అన్నాడు రమాపతి.

"ఏమిటోనండీ ! ఒళ్ళు ఒకమాదిరిగా ఉంది" అంది రాజేశ్వరి.

అంతకుముందు దినపత్రికలో పడిన మునకను గురించి, వివాహ ప్రమాదాలను గురించి చదివిన రమాపతి, అవన్నీ తన వెనకనే వచ్చి ఒక్కుమ్మడిగా ఇంటిలోపలికి జొరబడినంతగా గగ్గోలు పడిపోయాడు. నిల్చున్నచోట నిల్చోలేక, కూర్చున్న చోట కూర్చోలేక ఏవేవో సందేహాలతో, భయాలతో కలవరపడి పోయాడు. తలవు చీటి వ్రాసి హెడ్మాస్టరుగారికి పంపించాడు. ఆ తరువాత ఏం చేయడానికీ పాలుపోక "వెళ్లి డాక్టరమ్మగారిని పిలుచుక రమ్మంటావా రాజేశ్వరీ" అన్నాడు.

"డాక్టరమ్మగా రెందుకుగానీ, ఒకసారి ఎదురింటి

56 వ పేజీ చూడండి

సరాగమాల

వి ఎ కె రంగారావు

"ఆడ బ్రతుకే మధురం
వయసూ వలపూ సొగసు కులికే
యువతి బ్రతుకే మధురం
పసుపు కుంకుమా నొసటను వెలిగే
ఆడ బ్రతుకే మధురం
పతి కౌగిటిలో పరవశమయ్యే
భార్య బ్రతుకే మధురం
పసికూనకు పాలొసగుచు మురిసే
పడతి బ్రతుకే మధురం
విరజాజులతో చిరునగవులతో
కుంకుమ రాగము అనురాగముతో
సిరిసంపదతో పసిపాపలతో
అనుగత పతియై ఆనందవతియై
అలరు సుమంగళి బ్రతుకే మధురం"

స్త్రీల గురించి పాటలు తెలుగు సినిమాలలో చాలా విన వచ్చినా దేనికీ పై పాటకు వచ్చినంత పేరు ప్రతిష్ఠలు రాలేదు. "సుమంగళి" విడుదలై దాదాపు ఇరవై ఏళ్ళు కావస్తున్నా, పై సముద్రాల రచనను మరచినవారికన్న గుర్తుంచుకున్నవారి సంఖ్యే ఎక్కువ. పై పాటలో భావ సౌందర్యానికి తగిన పదజాలం, పద సౌందర్యానికి తగిన భావ జాలం అంత చక్కగా అమరినవి. "అనుగత పతియై ఆనందవతియై" అన్నది తిమ్మన "పూసలలోని దారంబు మాడ్కి" పద్యంలోని భావమే మరి. ఈ పాట ఇంత వరకు ప్రజల మనసులో ఉండటానికి కొంత కారణం వి. నాగయ్య స్వరస్వన సంపద.

పై పాటలు స్త్రీకి ముఖ్యమైన రెండు రూపాంతరాల గురించి పొగడ్త ఉన్నది. కేవలం తల్లిగానే పూజించిన పాట అంతకుముందే వచ్చిన "వందే మాతరం" లో ఉన్నది. ఇదీ సముద్రాల రచనే. నాగయ్య వరసే. "తల్లినిమించే దైవము వేరే ధారుణి లేదోయ్" అన్నది ఆనాడు ఆ పాట పొందిన ప్రజాదరణను కొంతవరకు ఉపయోగించుకోవవచ్చుననే ఉద్దేశంతో కాబోలు ఇటీవలి "అభిమానం"లో దాదాపు అదే మాటలతో శ్రీ శ్రీ కలం ద్వారా వెలసిన గీతం "తల్లినిమించే ధారుణి వేరే దైవము లేనే లేదుగా, చల్లని తల్లి దీవెనలున్నా ఇల్లే స్వర్గముగా" వినపడింది. కాని అంత ప్రజాదరణకు నోచుకోలేదు. ఈ కోవకు చెందినదే "అనురాగం" లోని ఆత్రేయ రచన "అమ్మా అమ్మా అనే మాటలో ఎంతటి కమ్మదనం ఉంది" అన్నది.

ఇక భార్యగా, ఇల్లాలుగా స్త్రీ జాతిని కీర్తించే పాటలకు కొదవేంలేదు. కాని వాటిలో సాహిత్య పరంగా చూస్తే విలువైనవి మూడో నాలుగో ఉంటాయి. అందులో ఒకటి.



రఘురాం ఫిలింస్ "కలవారి కోడలు"లో గిరిజ, రామారావు.

"ఇల్లాలు ఇల్లాలు
ఇంటి కలంకారం ఇహపరముల కాధారం
సతి సౌభాగ్యవతి—ఇల్లాలు"

స్త్రీల గురించి ఉన్న పాటలన్నీ పొగడ్తలే కాదు. విమర్శలూ ఉన్నవి.

"నమ్మరాదురా ఆడదానిని
నమ్మరాదురా
నయ వంచన చేసే ఆడదానిని
నమ్మి చెడనివారూ
ఇమ్మహిలోలేరూ
దీనికి జవాబు
"ఆడదంటే అలుసుకాదోయ్
అవనిలో దేవతోయ్
అరసి చూడాలేదు భేదం
అతివ మన సమభాగిని"

పై రెండూ రెండు దృక్పథాలు. తోలేటి రచనలు. 'సంఘం' చిత్రంలోనివి. రెండు మగవాళ్ళు పాడినవి. అంతమాత్రాన ఆడది పాటే ఆడదాన్ని విమర్శించదనా! అయితే ఇది చూడండి.

"గంప గయ్యాళి అదే గంప గయ్యాళి
తెగరంకె వేసి అదరగొట్టు
లంకిణి ఎవతో అదె
గంప గయ్యాళి"

అసలు ఈ పాటకు మాతృక మరొక స్త్రీ స్తోత్రం. "పెళ్లికూతురు" చిత్రంలో మధురం పాడిన "మంచి చిన్నది" అన్న పాట స్త్రీలకు పురుషులు చెప్పిన నీతులు, స్త్రీలు తమకు తామే చెప్పుకున్న సూక్తులు కూడా చాలా సినిమా పాటలయినవి. వాటిలో హాస్యధోరణి కూడా కనబడుతుంటుంది.

"యువకులను శాసించుటకే
యువతు లవతరించిరనీ
తెలుసుకొనవే యువతీ"
అని పురుషుడంటే
"మగవారికి దూరముగా
మగువ లెపుడు మెలగాలని
తెలుసుకొనవె చెల్లీ"

అని స్త్రీ అంటుంది. ఇవి రెండూ "మిస్సమ్మ" లో పింగళి రచనలు. హాస్యం వినా ఇదే ప్రబోధం మరికొన్ని పాటల్లో ధ్వనిస్తుంది. సతీ పతులకు "హాయిగా ఆలూ మగలై కాలం గడపాలి" అంటూ దీవిస్తూ, స్త్రీ కి ప్రత్యేకంగా హెచ్చరిక.

"ఇరుగమ్మలు పొరుగమ్మలతో
ఇంటి సంగతు లనవద్దు
చీరెలు నగలిమ్మని భర్తతో
చీటికి మాటికి అడగొద్దు
అత్తింటను అదరి పాటుతో
పుట్టింటిని పొగడొద్దు
తరుణం దొరికిందే చాలని
తలగడ మంత్రం చదవద్దు"

శ్రీ శ్రీ కి స్త్రీ హృదయం ఎంత చక్కగా తెలుసునో పై 'మాంగల్యబలం" గీతం వలన విశదమవుతుంది.

అప్పగింతల పాటల్లో స్త్రీలకు సూక్తులు, అత్తగారింట అణగి మణగి ఉండు, భర్తగారి దగ్గిర బుద్ధిగా ఉండు అని ఎన్నో ఉంటాయి. వాటి గురించి మరోసారి. ★

హైదరాబాద్ - సినిమా

మద్రాసు నగరంలో తమిళ చిత్రాలకు, తెలుగు చిత్రాలకు ఎలాంటి ప్రాముఖ్యత వచ్చిందో, అదే ప్రాముఖ్యత హైదరాబాదులో హిందీ చిత్రాలకు, తెలుగు చిత్రాలకు క్రమంగా వస్తున్నది.

ఒకవైపు సారథి స్టూడియోలో తెలుగు చిత్రాల నిర్మాణం భారీఎత్తున కొనసాగుతున్నది. ఆరుగురు తెలుగు నిర్మాతలు, తమ చిత్రాలకి హైదరాబాదు నగరమే అనువైన స్థానంగా ఎన్నుకొన్నారు.

ఇది ఇలా ఉండగా ఉత్తర హిందూదేశం నుంచి, కొందరు నిర్మాతలు హైదరాబాదు వచ్చి, ఇక్కడే షూటింగు జరుపుకొని పోతున్నారు. వాటిలో ''ఆవారా అబ్దుల్లా'' చిత్రం కూడా ఒకటి.

ఇందులో కుస్తీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. భారతదేశంలో గొప్ప 'రజలర్' గా పేరుపొందిన దారాసింగ్, అతని సోదరుడు రాంధ్య ఇందులో ప్రధాన భూమికలను నిర్వహిస్తున్నారు. ఇంగ్లండు నుంచి జాన్—డి—సిల్వా అనే కుస్తీల నిపుణుడు, వెస్ట్ ఇండీస్ నుంచి లబేరోడ్గోవా అనే మరో దృఢకాయుడు కూడా ఇందులో పాల్గొంటున్నారు. జాన్ డి సిల్వాకు చిత్రాలలో నటించటం ఇదే మొదటిసారి.

హన్సా ఫిలింస్ పేరుతో శ్రీ బేరితల్వార్ నిర్మిస్తున్న యీ చిత్రంలో ఇప్పటికే పదకొండు రీళ్ళ షూటింగు చేశారు. ఇప్పటికి జరిగినదంతా 'ఇండోర్' షూటింగేనట.

కొన్ని ఔట్‌డోర్ దృశ్యాలను షూటింగు చేసేందుకు నిర్మాత శ్రీ తల్వార్, డైరెక్టరు శ్రీ తారా హరీశ్ హైదరాబాదు వచ్చారు.

నగరంలో పలు తావులను దర్శించిన అనంతరం, హిమాయత్‌సాగర్, గండిపేటల దృశ్యాలను ఔట్‌డోర్ షూటింగుకుగాను ఎన్నిక చేసుకొన్నారు. ఈ చిత్రంలో పాల్గొనే నటీనట వర్గం మొత్తం 42 మంది, హైదరాబాదులో 15 రోజులపాటు ఉంటారు.

* * *

రాజధానిలో నిర్మాణంలో ఉన్న తెలుగు చిత్రాలలో బాబూ మూవీస్ వారి ''మూగ మనసులు'' కూడా ఒకటి. ఇందులో నాగేశ్వరరావు, సావిత్రి, జమున, గుమ్మడి, సూర్యకాంతం, పద్మనాభం, నాగభూషణం ప్రభృతులు నటిస్తున్నారు. శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ చిత్రంలోని పాత్రలన్నీ కొత్త తరహాలో పోషించబడుతున్నాయి. సావిత్రి, పద్మనాభం వధూవరుల్లా ఉంటారు. జమున అందమైన గొల్లపిల్ల. నాగేశ్వరరావు పడవసరంగు.

* * *

నాగేశ్వరరావుగారి పుట్టినరోజు (సెప్టెంబరు 20) రాజధానిలో ఎలాంటి సందడి లేకుండా గడిచిపోయింది. అందుకు కారణం వారు ఇక్కడ లేకపోవటమే. జగపతి పిక్చర్సువారి చిత్రంలో నటిస్తున్న శ్రీ నాగేశ్వరరావు, ఔట్‌డోర్ దృశ్యాల షూటింగు నిమిత్తం ఊటీ వెళ్ళారు.

నాగేశ్వరరావుగారు ఆరోజున ఉంటారని, ఆరోజంతా ఉల్లాసంగాను, ఆనందంగాను గడుపుదామనుకొన్న మిత్రులందరి ఆశలు నిరాశలయ్యాయి.

ఏమైనా, నాగేశ్వరరావుగారు తిరిగి వచ్చాక ఆ లోటును భర్తీ చేయగల, మరికొన్ని విచిత్రాలను, తమాషాలను చేయాలని అతని మిత్రబృందం పట్టుపట్టి ఉన్నది. ఏం జరుగుతుందో వేచిఉందాం.

* * *

అన్నపూర్ణావారి కొత్త చిత్రం ''డాక్టర్ చక్రవర్తి'' అనుకొన్న ప్రకారం పోయిన నెలాఖరులో షూటింగు ప్రారంభం కాలేదు. అక్కినేని జగపతివారి చిత్రం నిమిత్తం ఊటీ వెళ్ళినందున, అన్నపూర్ణావారి కొత్త చిత్రం షూటింగు వాయిదా పడిందని వినికిడి.

కుమారి కోడూరి కౌసల్యాదేవిగారు వ్రాసిన ''చక్రభ్రమణం'' నవలను ఆధారంగా చేసుకొని, అన్నపూర్ణావారు యీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు, ఈ చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు, జగ్గయ్య, సావిత్రి. జానకి ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. ఆదుర్తి వారి దర్శకత్వం క్రింద, శ్రీ డి. మధుసూధనరావుగారి నిర్మాణంతో నిర్మించబడనున్నది.

ప్రముఖ దర్శకులు శ్రీ పి. పుల్లయ్యగారి దర్శకత్వం క్రింద నిర్మించబడుతున్న కొత్త చిత్రంతో ఒక చిన్న ఘట్టం—'వ్రేలి ఉంగరం'—చుట్టూ తిరుగుతుంది. కథానాయకుడు నాగేశ్వరరావు చేతిని వ్రేలి ఉంగరం ఉండటం, నాయిక జమునలో పౌరుషాన్ని కలిగిస్తుంది. ఇదే అంశంమీద నాయికా నాయకు లిద్దరిలో వాదోపవాదాలు చెలరేగుతవి కూడా.

ఈ చిత్రానికి నిర్మాత శ్రీ వి. వెంకటేశ్వర్లు. సారథి స్టూడియోలోని కొత్త ఫ్లోరులో ఈ చిత్రాన్ని ప్రారంభించారు. నాగేశ్వరరావు, జమున శారద, ఝాన్సీ, ఉషారాణి, శ్యామలరావు మున్నగువారు నటిస్తున్నారు.

వాసిరాజు ప్రకాశం. ★

అవీ - ఇవీ - అన్నీ

సెట్టుమీద హైద్రాబాద్ మూవీస్

మోహన్ (జగ్గయ్య) చిన్న వయస్సులోనే తల్లిదండ్రుల్ని పోగొట్టుకున్నందువల్ల పిన్ని అన్నపూర్ణమ్మ (కన్నాంబ) దగ్గరే పెరిగి పెద్దవాడయ్యాడు. మోహన్ వివాహ విషయం ఎప్పుడు అన్నపూర్ణమ్మ ప్రస్తావించినా పెళ్లి చేసుకోకుండా తప్పించుకుపోతుండేవాడు.


ప్రక్కఇంటి రామశేషయ్య (గుమ్మడి) గారి కుటుంబం చితికి పోయింది. కాని సంప్రదాయ

59 వ పేజీ చూడండి



'నర్తనశాల'లో శోభన్ బాబు, విజయలక్ష్మి.

ఆడంబరాలను విడనాడండి
దేశసంపదను వృధా కానీయకండి



మీవంటి
ఉత్సాహవంతులైన
యువకులకు

ఫిలిప్స్

సైకిల్ అవసరము

అందంగా ముద్దులొచ్చే ఫిలిప్స్ సైకిల్ మీవంటి నేటి ఉత్సాహవంతులైన యువకుల అవశ్యకతలకు అనుగుణ్యంగా నిర్మించబడినది. ఎంత చెడతొక్కినా తట్టుకోనేటట్టు అచ్చమైన టెంపర్ ఉక్కుతో తయారైంది. ప్రపంచమంతటా 70 యేళ్లబట్టీ ప్రశస్తమైన ఫిలిప్స్ సైకిళ్లు టి. ఐ. సైకిల్స్ వారి అధునాతన ఫ్యాక్టరీలో నిర్మింపబడుతున్నాయి.

RENOWNED THE WORLD OVER
PHILLIPS

PHILLIPS

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు—మద్రాసు

JWT-TIC-PH-2053a

డా॥ గాలి బాలసుందరరావు

మనము-మనదేహస్థితి

ప్రేగులు: వాటి రోగస్థితులు

ప్రేగును గ్రీకు భాషలో ఎంటెరాన్ (Enteron) అంటారు. లేటిన్ భాషలో ఇంటెస్టినస్ (Intestinus) అంటారు. ఇంగ్లీషులో ఇన్‌టెస్టైన్ (Intestine) అంటారు. ఆయుర్వేద పరిభాషలో 'ఆంత్రము' అంటారు. ఆధునిక వైజ్ఞానిక పరిభాష ఇంచుమించుగా గ్రీకు లేటిన్ మాటలతోనూ, ఆ మాటలనుండి ఏర్పడిన పదాలతోనూ నిండి ఉన్నది. ఈ మాటలను తెలుసుకుని ఉండడము, ఆంత్ర వ్యాధి విశేషములను అర్థం చేసుకొనడంలో చాలా సహకరిస్తుంది.

పెద్ద ప్రేగు, చిన్న ప్రేగు అని ప్రేగులను నిర్మితి ధర్మముల భేదమునుబట్టి రెండు ప్రధాన భాగములుగా విభజిస్తారు. అంగము నిర్వహించవలసిన ధర్మమును బట్టి నిర్మితి ఏర్పడుతుంది. చిన్న ప్రేగులో మళ్ళీ రెండు భాగములున్నవి. పైలోరస్‌ను అంటి ఇంగ్లీషులో (ఆకారం గల డుయోడినం ఉన్నది. ఆ డుయోడినం వంపులో కవెల్లి ఆకారంగల పేంక్రియస్ గ్రంధి తల ఉన్నది. డుయోడినంలోకి పేంక్రియస్ రసమూ పిత్తరసమూ ప్రత్యేక నాళముల ద్వారా వచ్చి చేరుతవి.

జఠరాశయంలో జీర్ణమయిన ఆహార పదార్థము. డుయోడినంలో ప్రవేశించగానే, పేంక్రియస్ రసము, పిత్తరసముల ప్రభావానికి గురి అవుతుంది. ప్రోటీనులు, కొవ్వులు, కార్బోహైడ్రేటులు ఇక్కడ చాలావరకు జీర్ణమైపోతవి. పిత్తరసం, ఈ జీర్ణ కార్య ఫలితంగా తయారయిన వస్తువుల 'ఆహరణం' (Absorption) లో సహకరిస్తుంది. డుయోడినంలో పూర్తిగా జీర్ణం కాకుండా మిగిలిపోయిన వస్తువులు. చిన్న ప్రేగులో పూర్తిగా జీర్ణమవుతవి. ఈ జీర్ణ ప్రక్రియకు సంబంధించిన విషయములన్నీ ఇదివరకే వివరింపబడ్డవి. పాఠకులు వాటిని మళ్ళీ పునరాలోచించడ చాలా అవసరం.

డుయోడినం చివరనుండి చిన్న ప్రేగు ఆరంభమవుతుంది. దానిలోనూ జెజూనం (Jejunum) అనీ, 'ఇలియం' (Ilium) అనీ రెండు భాగములున్నవి. డుయోడినమునకూ ఇలియమునకూ మధ్య ఉండే భాగము జెజూనము. జెజూనం అన్న లేటిన్ మాటకు 'ఖాళీగా ఉండేది' అని అర్థము. మరణానంతరం ఖాళీగా ఉంటుంది గనక ఈ ఆంత్ర భాగానికి ఈ పేరు వచ్చింది. "ఐలియోస్" (Eileos) అంటే మెలికలు తిరిగినది. అని అర్థము. అనేక మెలికలు తిరిగి ఉన్నందున, చిన్నప్రేగులో చివర భాగమును ఇలియము అంటారు. ఇదే కారణంచేత అనేక వంపులు తిరిగిన అంచులుగల తొంటి ఎముకను ఇలియం అనే అనడం జరిగింది. ఆంత్రరసమును పాశ్చాత్య పరిభాషలో సక్కస్ ఎంటెరికస్ (Succus Entericus) అంటారు. 'సక్కస్' అంటే రసము అని అర్థము. ఈ ఆంత్రరస ప్రభావం వల్ల భోజ్య పదార్థములన్నీ, ఏ రూపంలో ఉంటే శరీరం వాటిని వినియోగించుకోగలదో ఆ రూపములుగా మారిపోతవి. చిన్న ప్రేగులో ఉండే మ్యూకస్ పొర ద్వారా ఇవి ఆహరింపబడి, పోర్టల్ వెయినులో ప్రవేశించి, లివరులోకి చేరుకుంటవి. ఇలియం చివర భాగంలో ఆహారం చాలా సేపు ఉంటుంది. శరీరానికి పనికివచ్చే ఆహార పదార్థములు ఆహరింపబడ్డ తరవాత మిగిలిపోయిన పదార్థములు ద్రవ రూపంలో పెద్ద ప్రేగులో ప్రవేశిస్తవి.

పెద్ద ప్రేగును పాశ్చాత్య పరిభాషలో 'కోలన్' (Colon) అంటారు. ఆయుర్వేద పరిభాషలో స్థూలాంత్రము అంటారు. చిన్నప్రేగును 'క్షుద్రాంత్రము' అంటారు.

కోలన్ కుడి డొక్కలో ఆరంభిస్తుంది. పైకిపోయి, లివరు క్రింది వైపున ఎడమవైపు తిరిగి ఉదరానికి అడ్డంగా స్ప్లీనువరకూ పోయి, అక్కడ క్రిందికివంగి, ఎడమ డొక్కలో నాభి మట్టంలో శరీర మధ్యరేఖ వైపుకు మళ్ళి, రెక్టం అనే మలాశయంలో అంతమౌతుంది. కుడిడొక్క నుండి, పైకిపోయే భాగమును ఆరోహభాగము (Ascending Colon) అనీ, ఉదరానికి అడ్డంగా ఉండే భాగమును తిర్యగ్భాగము (Transverese Colon) అనీ, స్ప్లీనునుండి మలాశయము వరకూ ఉండే భాగమును అవరోహ భాగము (Descending Colon) అనీ అంటారు. గ్రీకు భాషలో 'సిగ్మా' అనే అక్షరము 'S' ఆకారం గలది. దీనిని కొడవలితో పోల్చవచ్చును. 'సిగ్మా' ఆకారం గలది గనుక ఈ భాగమును 'సిగ్మాయిడ్ కోలన్' (Sigmoid Colon) అంటారు. ఈ భాగమును కొడవలితో పోల్చవచ్చును. కొడవలితో కత్తి భాగము అవరోహ భాగము. పిడి భాగము రెక్టం. రెక్టస్ (Rectus) అంటే నిడుపైనది. అని అర్థము. కొడవలి పిడిలాగే ఈ భాగము నిడుపుగా ఉంటుంది.

అవరోహ భాగంలో ప్రవేశించిన పదార్థము ద్రవ రూపంలో ఉంటుంది. అయితే అది నీరులాగా కేవలం పలచగా ఉండదు. దోసముగా అట్టు పిండిలాగా ఉంటుంది. షుమారు 500 గ్రాముల బరువుగల దోసమువంటి పదార్థము ఈ ప్రదేశంలో ప్రవేశిస్తుందని శాస్త్రజ్ఞులు నిరూపించారు. ఈ పలచని పదార్థమును 'కైమ్' (Chyme) అంటారు. ఇందులో మాటికి 90 పాళ్ళు నీరు మిగతా పది పాళ్ళు అల్ప పరిమాణాల్లో శర్కరలు, కొవ్వు లవణములు, ప్రోటీనులు, జీర్ణంగాని మొక్క ఖండములు, కలిపి ఏర్పడుతవి. ఇలియం, సీకంలో కలిసేచోట ఉన్న ద్వారంలో ఒక వాల్వు వంటి నిర్మితి ఉన్నది. ఒక భాగంలో నుండి వస్తువును మరొక భాగంలోకి మాత్రమే పోనిచ్చి మళ్ళీ అది వెనక్కు రాకుండా ఉండే వేల్వును ఇలియోసీకల్ వేల్వ్ (Ileocaecal Valve) అంటారు.

కోలన్‌లో అవరోహ భాగము, తిర్యగ్భాగములలో శరీర మధ్యరేఖకు కుడివైపున ఉండే భాగము ఇలియమునకు సమీపమందున్నందున వాటిని సమీప భాగము అంటారు (Proximal colon). 'ప్రాగ్జిమస్' (Proximus) అన్న లేటిన్ మాటకు తరువాతది (Next) అని అర్థము. దీనికి వ్యతిరేక పదము డిస్టన్స్ (Distans) దీనినుంచి వచ్చిన విశేషణము డిస్టల్ (Distal) ఈ వర్ణన పదములు ముఖ్యమైనవి. ఒక ప్రదేశమునకు దూరంగా ఉన్నది డిస్టల్. ఇలియం చివరను గుర్తుగా పెట్టుకుంటే అవరోహ భాగము సమీపము, మిగతా భాగములు దూరములు ఈ స్థూలాంత్రపు సమీప దూర భాగములు. వివిధ పిండ భాగములనుండి ఏర్పడతవి. వాటికి పోయే నరములు ఒకే గేంగ్లియాన్‌నుండి (నరాణువుల కూడలిని గేంగ్లియాన్ అంటారు) ఆరంభం కావు. ఇచ్ఛాధీన నరములన్నీ అని బ్యాధీన నరములని నరములు రెండు రకములని ఇదివరకే తెలుసుకున్నాము. ఈ స్వచ్ఛందన రాశయంలో మళ్ళీ సింపతెటిక్ పేరాసింపతెటిక్ అని రెండు భాగములున్నవి. కోలన్, సమీప దూర భాగములూ, పిండములో వేరు వేరు భాగములనుంచి వృద్ధి చెందినవి. వాటికి పోయే సింపతెటిక్ పేరా సింపతెటిక్ నరములు వేరు వేరు గేంగ్లియానులనుండి వస్తవి. కొన్ని పరిస్థితులలో ఈ గేంగ్లియానుల మధ్య సమన్వయము కుదరక, స్థూలాంత్రంలో సమీప దూర భాగముల సంధి వద్ద అతి తీవ్రమైన దుస్సంకోచము (Spasm) ఏర్పడుతుంది. ఈ ప్రదేశంలో నైరిక కారణములచేత కొన్ని వ్యాధులు ఏర్పడతవి. వాటిని తరవాత వివరిస్తాము.

ధార్మికంగా స్థూలాంత్రము సమీప భాగంలో, కైమ్‌లో మిగిలిపోయిన ఆహార పదార్థములు, నీరూ ఆహరించబడడం జరుగుతుంది. ఇంతవరకు అది జీర్ణకోశంలో భాగమే అవాలి. కోలన్ దూర భాగంలో జీర్ణంకాని, పనికిరానివి అయిన వ్యర్థ పదార్థములు ప్రవేశిస్తవి. అందులో మిగిలిన నీటిని సిగ్మాయిడ్ కోలన్ పీల్చుకుని మలం గట్టిపడుతుంది. మల విసర్జన జరిగే వరకూ స్థూలాంత్రం దూర భాగంలో మలం నిలవ ఉంటుంది. ఇదే నిజమైన మలాశయం.

రెక్టం, తనలో ప్రవేశించిన మల పదార్థమును విసర్జిస్తుంది. మల విసర్జన కాలంలో తప్ప, ఇతర సమయాలలో రెక్టంలో ఏమీ ఉండదు. అందులో మలం ప్రవేశించగానే దాని గోడలో ఉండే కండ

63 వ పేజీ చూడండి

బొమ్మల కొలువు

నిర్మాణి జమున

మగపిల్లలికి పండుగైతే దసరా ఆడపిల్లల వేడుక! నిజానికి బొమ్మల కొలువు పేరు అనగానే శరీరం పులకరిస్తుంది. అసలు ఈ కొలువు పిల్లల సంబరమే అయినా పిల్లల కంటే యెక్కువ ఉత్సాహాన్ని చూపేది మన అమ్మలే. వాళ్ళఅనుభవంతో పిల్లలఆనందంతో తీర్చిదిద్దే యీ 'కొలువు', రంగు రంగుల అందమైన బొమ్మలతో అంతకంటే అలంకారాలతో, అందాలతో వచ్చే ముత్తయిదులతో ముగ్ధలతో కలకల లాడి ఎంతో సంతోషాన్ని ఇస్తుంది.

బొమ్మలంటే పిచ్చి ...

నేను ఈ బొమ్మలకొలువును చిన్నప్పటి నుంచి పెట్టేస్తూ ఉండేదాన్ని. ఈ నాటికి నాకు బొమ్మలకొలువు మాత్రం పెట్టడం తప్పలేదు. అసలు చిన్నప్పటి నుంచి నాకు బొమ్మలన్నా, కుక్కపిల్లలన్నా చాలా సరదా. మా నాన్నగారు వ్యాపారరీత్యా మద్రాసు అప్పుడప్పుడు వెళ్ళి వస్తుండేవారు. నాన్న మద్రాసునుంచి వచ్చేటప్పుడు తప్పకుండా బొమ్మలు తేవల్సిందే. బొమ్మలు కొనితేవడం నాన్నవంతు. వాటన్నిటిని అందంగా అమర్చి కొలువులో పెట్టించడం అమ్మవంతు. మరి చిన్నప్పుడు బొమ్మలు పెట్టుకోవాలనే ఉత్సాహమే తప్ప, ఎలా పెట్టాలి, కొలువులో ఎలా అందంగా అమర్చాలి మొదలైనవి తెలిసేవి కావుగా! అందుకని కొలువు పెట్టడానికి 10 రోజుల ముందు నుంచే అమ్మ కొంగు పట్టుకొని తిరిగేదాన్ని. మరి పిల్లలంతా ఎవరు ముందు కొలువు పెట్టుకుంటారని పందెం వేసుకునే వాళ్ళం. అదే కాకుండా వూళ్ళో అందరి కొలువు కంటే, నా కొలువు బాగుందనిపించుకోవాలనే తాపత్రయం ఒకటి. అందుకని అమ్మ వెంట వెంట తిరుగుతూ త్వరగా బొమ్మలు పెట్టమని సతాయించేదాన్ని. నా పోరు పడలేక ఆఖరికి అమ్మ కొలువుకు 3 రోజులు ముందుగానే తీరిక చేసుకుని బొమ్మలు పర్చడానికి వచ్చేది. నేను దగ్గర ఉండి, అమ్మ చెప్పిన ఒక్కొక్క బొమ్మ అందిస్తూ ఉండేదాన్ని. పండుగకు ముందే అమర్చిన ఈ కొలువును— రోజు పిలల్నను పోగుచేసుకొచ్చి, అందరికి చూపించేదాన్ని. మన వాళ్ళు కొందరు సంక్రాంతికి కొలువు పెట్టడం ఆచారంగా పాటిస్తున్నారు. అందువల్లే నేను కూడా సంక్రాంతికి 7 రోజులు బొమ్మలుపెట్టే దాన్ని.


సంక్రాంతికి కొలువు

రెండురోజులు ముందుగానే, వూరంతా పేరంటానికి పిలిచివచ్చేదాన్ని. 7 రోజులకు ముత్తైదువులు రావాలంటే మరి వూరంతా తిరిగి పిలవాల్సి వచ్చేది. సాయంత్రం 6 గంటలనుంచి పసుపు కుంకుమలతో, క్రొత్త బట్టలతో, కళకళలాడే ముఖాలతో ముత్తైదువులు, కిలకిల లాడుతున్న చిన్న పిల్లలు వచ్చేవారు వారందర్ని వాకిట్లో నుంచే ఆహ్వానించి లోపలకు తీసుకువెళ్ళి కూర్చో బెట్టేదాన్ని. మన సంప్రదాయానుసారం పేరంటాళ్ళకు పసుపు కుంకుమ గంధం ఇచ్చేదాన్ని. ఫేషన్‌కి తక్కువ అని కొంతమంది కాళ్ళకు పసుపు రాసుకోమంటే, వాళ్ళకాళ్ళు పట్టి లాగి బలవంతాన పసుపు రాసేదాన్ని సహజంగా ఆడపిల్లలు, ముత్తైదువుల కాళ్ళకు పసుపు రాయడాన్కి సరదాపడ్తారు. నేను కూడా అంతే. ఒక ప్రక్క ఇన్ని పనులు చేస్తున్నా, నా కళ్ళు, మనస్సు మాత్రం, కొలువు దగ్గర కూర్చున్న చిన్న పిల్లలపైనే ఉండేది. వాళ్ళు ఎక్కడ బొమ్మలు చేతిలో తీసుకుంటారోనని, ఎక్కడ క్రింద వేసిన పగలకొడ్తారోనని, బెంగపడిపోయే దాన్ని. స్త్రీలు మంగళహారతి పాటలు పాడేవారు. చిన్న పిల్లలు వచ్చిరాని డాన్సులు చేసేవాళ్ళు. వాళ్ళను చూస్తే నాకు కూడా ఉత్సాహం కలిగేది. నేనూ పాటలు పాడేదాన్ని నే పాటలు అందుకున్నానూ అంటే మళ్ళీ ముత్తైదువులకు పాడే అవకాశం ఇచ్చేదాన్ని కాదు. అమ్మకు విసుగొచ్చి "వాళ్ళందర్నీ పాడనీయవే నీవు కాసేపు నోరు మూసుకో" అనేది. అప్పటికిగాని నా నోరు మూత పడేదికాదు.

అసలు చిన్నప్పుడు నాచేత మా అమ్మ, అనేక సార్లు బొమ్మల పెండ్లి చేయించింది. కొలువు 7 రోజులు. ఆట పాటలతో ఆనందంగా గడచిపోయేది. ఆఖరిరోజు అంటే 7వ రోజు సాయంత్రం ముత్తైదువులందరు వచ్చి తరువాత అంతవరకు పూజలు చేసిన 'గౌరిదేవిని' పూలూ అలంకారాలుతో సహా పళ్ళెంలో ఉంచి, అందరం కలసి తుంగభద్రా నది కాలువలో వదిలివేసే వాళ్ళం. కాలువ ఒడ్డు చేరగానే, అక్కడే గౌరిని పూజించి హారతిపాటలు పాడి గంగలో విడిచే వాళ్ళం. ఆ రోజు మాత్రం మామూలు పండు తాంబూలమే లేకుండా, ప్రత్యేకంగా శనగలతో పాటు, పులిహోర, చక్కర పొంగలి మొదలైనవి కూడా పేరంటాళ్ళకు పంచేవాళ్ళం. ఒడ్డునే మెట్లమీద ఈ ఫలహారాలన్ని తిని పేరంటాళ్ళు ఎవరింటికి వారు వెళ్ళేవారు. మా వూరిలో ఉన్నంత కాలం ఈ విధంగా బొమ్మలు పెట్టే దాన్ని.

ఇప్పటికీ కొలువుసరదా....

సామాన్యంగా చిన్న పిల్లలున్న ఇంట్లో వారి వారి శక్తిని అనుసరించి కొలువు తప్పకుండా పెట్టుకుంటారు. మా ఇంట్లో ఇప్పటికీ కొలువు పెట్టుకోడానికి కారణం నాకు కొలువు పెట్టాలనే ఉత్సాహం, నా తరువాత ఇంక చిన్న చెల్లెళ్ళు లేనందున అమ్మ, నాన్నలకు పెద్ద అమ్మాయిని చిన్న అమ్మాయిని నేనే కనుక, నా ఆనందానికి అడ్డు చెప్పకపోవటం ఇప్పటికీ బొమ్మల కొలువు పెట్టడానికి నాలో పసితనపు ఉత్సాహమే కాకుండా, విరామం లేకుండా జరిగే షూటింగ్స్ నుంచి విశ్రాంతి దొరకడమేకాక్క ఆ సందర్భంలోనే



ఇంటికి వచ్చిన అతిథులతో ఇల్లు కలకలలాడుతుంది.



బంధువులను — మిత్రులను, నా సోదరి వంటి మణులను కలుసుకుని సంతోషంగా కాలక్షేపం చేసే అవకాశం కలుగుతుంది. ఇదో కారణం.

కొలువు తీసేస్తే వెలితి

ఈ మద్రాసులో దసరాకు 9 రోజులు కొలువు పెడ్తారు. ఇక్కడి పద్ధతి ననుసరించి, నేను, నవరాత్రి 9 రోజులతో ఆఖరి మూడు రోజులు తప్పకుండా కొలువు పెడుతున్నాను. పూర్వంలా 7 రోజులు కుదురగా .... ఆ మూడురోజులు ముచ్చట్లతో, అందంగా, ఆనందంగా గడిచి పోతుంది. ఆ తరువాత ఉంది బాధ. నాకేమో ఆ బొమ్మలన్నీ, ఎన్నాళ్ళైనాసరే అలానే ఉంచే య్యాలనిపిస్తుంది. పండుగ అయిన వారందాకా ఆ బొమ్మలన్నీ అలానే ఉంచేస్తాను. స్కూడియో నుంచి రాగానే ఒకసారి లైట్స్ అన్నీ వేసి, కాస్సేపు ఆ బొమ్మలన్నీ చూస్తూ కూర్చుంటాను. 'స్పాట్ లైట్స్' వెలుగులో, వివిధ రకాల బొమ్మలు,

బొమ్మల కొలువు

రంగుల బొమ్మలు, నాచేత స్వయంగా అలం కారం చేయబడిన బొమ్మలు, రాళ్ల నగలతో మిలమిలా మెరిసిపోతూ కనిపిస్తూ ఉంటవి. ఎంత చూస్తున్నా, ఇంకా చూడాలనిపిస్తుంది నాకు.

అలా ఉంచేస్తే మాసిపోతవి కనుక, ఒకరోజు అన్నిటిని తీసి పెట్టెల్లో, బీరువాల్లో సర్ది వేస్తాను. నిజంగా ఈ బొమ్మలు పేర్చడం కూడా ఒక చక్కని కళే. అనుకుంటాను. మనం కొన్ని బొమ్మలకొలువుల్లో చూస్తుంటాము. కృష్ణుని బొమ్మ ప్రక్క ఏ సీతబొమ్మనో, లక్ష్మి బొమ్మనో పెట్టడం, దేవుళ్ల మధ్య కుక్కల్ని, పిల్లుల్ని, ఎద్దుల్ని పెట్టడం జరుగుతూ ఉంటుంది. ఈ బొమ్మలన్నీ దేనికవి పొందికగా అందంగా అమర్చడం చక్కని కళ అనిపిస్తుంది.

ఈ బొమ్మలన్నీ పేర్చడానికి చెక్కలతో చేసిన గ్యాలరీ, అవసరం.. చిన్నప్పుడు ఈ చెక్కల గ్యాలరీ తమాషాగా ఏర్పాటు చేసేవాళ్లం. పెద్ద పెద్ద కిరసనాయిల్ డబ్బాలు అడుగున పెట్టి దానిమీద పొడుగ్గైన చెక్కలు వేసేవాళ్లం. చెక్కలు కనిపించకుండా తెల్లటి పంచెలు వేసే వాళ్లం. ఈ గ్యాలరీలో ఉండే మెట్ల సంఖ్య 9, 7, 5, 3 ఇలా బేసి సంఖ్యలో ఉంటూ ఉండే వాళ్లం. అలానే పెట్టాలని పెద్దలు అంటారు. బొమ్మలు ఎక్కువ ఉన్నకొద్దీ, ఈ మెట్ల సంఖ్య పెరుగుతూ ఉంటుంది. మా ఇంట్లో ప్రతి సంవత్సరము పెడ్తాము కనుక ఈ గ్యాలరీని చెక్కలతో శాశ్వతంగా ఉండే విధంగా, దేనికది విడిగా విభజించి, ఒక మూల సర్ది వేయడానికి వీలుగా చేయించాము. పై నుంచి మొదటి మెట్టులో ఎత్తైన పెద్ద బొమ్మలు పెట్టి, రెండో మెట్టులో అంతకంటె చిన్న బొమ్మలు — ఒక్కొక్క మెట్టుకు సైజును అనుసరించి పెడుతూవస్తే



బాగుంటుంది. కృష్ణుని బొమ్మ ఉందంటే దాని ప్రక్కలేక చుట్టూనూ నాట్యం చేస్తున్న గోపికల బొమ్మలు అమరిస్తే బాగుంటుంది.— పెళ్ళికూతురు పెళ్ళికొడుకు బొమ్మలుంటే— చిన్నకార్లో కూర్చోపెట్టి— కారు ముందు బ్యాండ్ మేళం పెట్టిపెడితే బాగుంటుంది. అలాగే జంతువుల బొమ్మలుంటే, 'జూ'లాగా లేదా అడవి లాగా నిర్మించవచ్చు. అడవులు 'జూ' మొదలైన పెట్టడానికి ఆ స్థలం చాలదు. కనుక నేల మీద కాని— లేదా వెడల్పైన బల్లమీద గాని, చిన్నచిన్న చెట్లు, కొలను నిర్మించి చెట్లమీద పక్షి బొమ్మలు పెడితే బాగుంటుంది. ఇవన్నీ మరీ ఎక్కువ స్థలంలో, అంటే సగం ఇల్లు ఆక్రమించేటట్లు విశాలంగా నిర్మిస్తే చూడ్డానికి 'ఎగ్జిబిషన్'లో పెట్టే మోడల్స్‌లా కనిపిస్తవి. సహజత్వానికి, సంప్రదాయానికి దూరమవుతుందేమో అని నా భావన. అయినా చూడ్డానికి బాగుంటుంది. నేను ఎప్పుడు పైన చెప్పిన విధంగానే బొమ్మలు అమరుస్తుంటాను.

నాలుగడుగుల కృష్ణుడు బొమ్మ

నాకు దంతపు బొమ్మలంటే ఎక్కువ ఇష్టం. విలువైనవి. అందమైనవి కూడా. ఆ బొమ్మల్లో ఎంతో చక్కని కళ కనిపిస్తుంది. గంధపు బొమ్మలు, రాతిబొమ్మలు కూడా ముచ్చటగా ఉంటాయి. కాని నాకు దంతం బొమ్మలంటేనే ఇష్టం. 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్' వీటిపైన 'పెరల్ కోటింగ్' లైట్ కలర్స్ ఉన్న బొమ్మలు కూడా ఇష్టం. నా దగ్గర వివిధ రకాల బొమ్మలున్నవి. బొమ్మలు కలెక్ట్ చేయడం కూడా నా హాబీల్లో ఒకటి.

ఈ నాటికి ఎక్కడైనా షాపులో మంచి బొమ్మ ఉంటే చాలు వెంటనే కొనేయాల్సిందే, ఒకసారి బొంబేలో చెవుల రింగు కొందామని వెళ్ళాను. దారిలో పెద్ద బొమ్మల దుకాణం కనిపించి అందులోకి వెళ్ళాను. 'ఇయర్ రింగ్స్' మాట కాస్త మరిచి 'రింగ్స్' కోసం తెచ్చిన డబ్బు అంతా, దంతపు బొమ్మలు, ప్లాస్టిక్ బొమ్మలు కొని — రెండు చేతులలో బొమ్మల ప్యాకెట్లతో షాప్ బయటికి వచ్చా, నాన్నగారు 'ఇదేమిటని' అడిగితే 'నాకు బొమ్మలే కావాలి' 'రింగ్స్' అక్కర లేదు. అన్నాను. అందుకే మా నాన్నగారు నేను 'బొంబే' విమానాశ్రయంలో దిగగానే నన్ను వెంటనే ఒక 'రెస్టారెంట్'లోకి తీసికెళ్ళి అక్కడ కాఫీ వంకతో కూర్చో పెడ్తారు. రెస్టారెంట్ మేడ మీద ఉన్నది.— క్రిందనే ఉంది ఒక బొమ్మలషాపు. ప్రతిసారి బొంబే నుంచి వచ్చేటప్పుడు తప్పకుండా ఏదో ఒక బొమ్మ కొంటూనే ఉంటాను. నాకు అదే సరదా.

నా దగ్గర అన్నిరకాల బొమ్మలున్నవి. దంతావివి, వెండివి, గాజువి, పింగాణీవి, ప్లాస్టిక్‌వి, ప్లాస్టర్ ఆఫ్‌పారిస్‌వి, కీ బొమ్మలు, కాగితపు బొమ్మలు, ఉల్లిపప్పులవి, కొండపల్లివి, గుడ్డ బొమ్మలు, తిరుపతి చెందనం బొమ్మలు, పేడ బొమ్మలు మొదలైనవి. ఇన్ని ఉన్నా ప్రతి సంవత్సరము క్రొత్త బొమ్మలు కొంటూనే ఉంటా.

ఈ బొమ్మలన్నింటిలోకి నాకు చాలా ఇష్టమైనవి రెండే బొమ్మలు. ఒకటి 4 అడుగులు ఎత్తు ఉండే శ్రీ కృష్ణ విగ్రహం—రెండు 3 అడుగుల ''వాకీ టాకీడాల్''— నాకు తీరిక ఉన్నపుడు వాటికి అలంకారాలు చేయడమే నాకుఎంతో ఇష్టం.


'పల్లె పల్లెయే బస్తీ బస్తీయే'....

ఈ బొమ్మల కొలువు పేరంటం పిలిచే విధానంలో— పల్లెటూరుకి— బస్తీకి ఎంతో తేడా కనిపిస్తుంది. పల్లెటూరి సహజ సంప్రదాయాల ముందు పట్నవాసపు సంప్రదాయం కృత్రిమంగా కనిపిస్తుంటుంది. పల్లెలలో ఏదైనా పండగ వచ్చిందంటే 10 రోజులు ముందు నుంచే హడావుడి, పండుగనాటి వరకు తీరిక లేనంత పని కనిపిస్తుంది. ఇక్కడ అలాకాదు. డబ్బుఖర్చు పెడ్తే మనం కదలకుండా కూర్చుంటే పనులు వాటికవే జరుగుతుంటవి. ముఖ్యంగా ఈ బొమ్మలకొలువు మనం మన చేతులతో పొందికగా అమర్చుకుంటే కలిగే ఆనందం ఇతరులద్వారా చేయించడంలోలేదు. ఏమంటారు!

కార్డుల పిలుపు

అంతేకాకుండా ఇక్కడ శుభకార్యాలకు ఇంటింటికి వెళ్ళి బొట్టుపెట్టి పిలిచి రావడం చాలా తక్కువ— అందరికి ఆహ్వాన పత్రికలు పంపించడం జరుగుతుంది. దీనిలో ఒక చిక్కు ఉంది. ఈ ఆహ్వాన పత్రికలు కొంతమందికి అడ్రసులు సరిగా లేనందునో— ఏదో విధంగా వారికి అందకుండా పోతుంటవి. పత్రిక అందినవారు వస్తారు. లేనివారు నేను కనిపించగానే 'ఏమమ్మా! ఈ ఏడు బొమ్మలు పెట్టలేదా' అని అడుగుతారు. 'పెట్టానే— ఆహ్వానం అందలేదా' అని అడగాల్సి వచ్చేది. 'అయ్యో! ఈ ఆహ్వాన పత్రిక అందలే పోబట్టే కదా రాలేక పోయాను.' అని బాధపడాల్సి వస్తుంది. కాని బస్తీలో ఇంటింటికి వెళ్ళి పిలిచి రావడం కూడా మాటలతో పనికాదు. పల్లెలలో అయితే— ఎంచక్కా కొత్తబట్టలు, నగలు వేసుకుని నిండుగా కాటుక, తల్లో పూవులతో, చేతిలో కుంకుమ బరిణ తీసుకుని ఇంటింటికి వెళ్ళి పిలిచివచ్చే ఆనందం— ఇక్కడ లభించదనిపిస్తుంది.

మొత్తానికి మనం అందరం ఇలాంటివి పెడ్తాంకదూ! (1) రామపట్టాభిషేకం. (2) అహల్యా శాపవిమోచనం (3) మహిషాసుర మర్దని (4) కృష్ణుని రాసక్రీడలు (5) పార్కు, పిల్లల ఆటలు పాటలు, (6) జూ, మొదలైనవి గాక జపాన్ వైనా బొమ్మలు ''ఫన్నీ''గా ఉంటాయి అని పెట్టుకోవచ్చును.



పండుగ అంటే అందరికీ సరదాయే!

నా శుభాకాంక్షలు

ఎలాంటివి పనులున్నా నేను బొమ్మల కొలువు పెట్టడం మానలేదు. ఎన్ని పనులున్నా ఇది నాకు ముఖ్యమైన కార్యక్రమంగా ఉంటుంది. చిన్న జంతు ప్రదర్శన శాల, లేదా ఒక నమూనా అడవి పెట్టాలనుంది ఈసారి— కొలువు పెట్టడానికి చాలారోజు ముందు నుంచే నాకు ఉబలాటం ఎక్కువ. నిజంగా ఇంటింటా ఆడపిల్లలకూ— వాళ్ళ 'కొలువు' ఆటా పాటా మాటా ముచ్చటా ఇవి తెచ్చే సరదా పండుగకు మరో పండుగ పాటిరాదేమో అనుకుంటాను. ఈ ఏడాది బొమ్మలకొలువు పెట్టుకొనే పాపలకు చెల్లెమ్మలకూ అందరకూ నా శుభాకాంక్షలు అందిస్తున్నాను. ★

గ్రహస్థితి

మిధునంలో రాహువు, తులలో రవి, బుధులు, తులా వృశ్చికాలలో శుక్రుడు ధనుస్సులో కేతువు, మకరంలో శని, మీనంలో గురువు, మకర కుంభ మీనాలలో చంద్రుడు.



ఈ వారము ధరలు

మిర్చి ధర పెరుగుతుంది. కందుల ధరలో తగ్గుదల వస్తుంది. వేరుశనగపప్పు ధర లేటీలో నిలుస్తుంది. నూవుల ధర సాధారణంగా ఉంటుంది. మినుముల ధర ముందు పెరిగి, తిరిగి తగ్గే అవకాశాలున్నవి.

25-10-1963 శుక్రవారము మొదలు 31-10-1963 గురువారము వరకు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం మీకు అన్ని విధాలా మంచి సమయం. ఇంతకుముందు అశ్రద్ధగా వదలిన వ్యవహారాలను చాలా చురుకుగా పూర్తి చేయ గలుగుతారు. మీ వృత్తికి, మీ కీర్తికి అడ్డు వస్తున్న పెద్దమనుష్యులు క్రమంగా తొలగిపోతారు. బంధువులవల్ల పెద్దగా మేలు కలుగుతుందని అనుకోవద్దు. మీరు చేయు ఖర్చులకు తగినట్లు కార్యక్రమాలలో అభివృద్ధి కనుపిస్తుంది. అత్యాశను రేకెత్తించే వార్తలు తెలుస్తవి. కాని ప్రయోజనం కలుగదు. జాయింటు వ్యాపారాలలో భిన్న భావాలకు అవకాశం కల్పించవద్దు. ప్రయాణాలు నెరవేరుతవి. పుణ్యకార్యాలలో ముందు ఆసక్తికాని, చివరకు సంతృప్తికానీ తోచవు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

సాధారణంగా ఉండవలసింత చురుకుగా ఉండలేకపోతారు. మామూలుగా కార్యక్రమాలు సాగుతూ ఉంటవి. ధనాదాయాలు పెరిగే అవకాశాలున్నవి. బంధు మిత్రులవల్ల మీ ఆలోచనలకు తగినంత బలం లభిస్తుంది. వారం మధ్యలో వ్యాయం నిమిత్తం విశేషంగా శ్రమ చేస్తారు. క్రొత్త మిత్రులు లభిస్తారు. పిల్లల వలన సుఖ సంతోషాలు లభిస్తవి. అవసరంకొద్దీ మిమ్ములను చుట్టుకొనేవారు అధికమవుతారు. వృత్తిలో రెండు అడుగులు ముందు వేసినా తిరిగి ఒక అడుగు వెనుకకు వేయవలసి వస్తూ ఉంటుంది. పోటీ అధికం. పెద్ద మొత్తాలుగా ధనాదాయం వస్తుంది. ఆరోగ్యం జాగ్రత్త.

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

గౌరవప్రదమైన సమయం. చేతినిండా పని ఉంటుంది. మీ నేర్పువల్ల మీకే కాకుండా ఇతరులకు కూడా లాభం కలుగుతుంది. ఒకటి రెండు సమయాలలో ఆదుర్దా, భయము తోచగల సమయం అధికారుల ప్రాపకం సంపాదించటంలో శ్రమ పడతారు. సంఘ కార్యాలలో నిదానం ఎక్కువ. అయిన వారిలోనే మిమ్ములను హేళనగా మాట్లాడువారుంటారు. దైవానుగ్రహంవల్ల పట్టుదలతో అన్ని సమస్యలను నిగ్రహించుకొన గలుగుతారు. మీ ప్రయత్నాలలో ఆరంభ సూచనలు నిరుత్సాహంగా ఉన్నా, చివరకు ఫలితం బాగుంటుంది. వారాంతంలో శుభవార్తలు తెలుస్తవి. 25, 26 తేదీలలో విరోధాలు, కార్యసిద్ధి.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

ప్రస్తుతం లాభము, జయము కూడా. పొంద గలుగుతారు. ఆకస్మాత్తుగా ఏర్పడే ఒక చిక్కునుంచి జాగ్రత్తగా బయటపడ గలుగుతారు. వృత్తిలో అభివృద్ధి నిమిత్తం ఆరాటపడటమేకాని, నిజంగా సాహసించేలేక నిదానిస్తారు. కుటుంబంలో సుఖం లభిస్తుంది. పైన పెట్టుకున్న పరుల బాధ్యతలను పూర్తి చేస్తారు. న్యాయము, యథార్థము చెప్పటంవల్ల బాధలు కలిగే సమయం. ఇతరులవద్ద నుంచి రావలసిన ధనం వస్తుంది. శుభ కార్యాలు నెరవేరుతవి. అన్ని విధాలా అర్హత కలిగిన వారితో స్నేహం సంబంధాలు ఏర్పడుతవి. ఉత్సాహవంతమైన సమయం. ఏది జరిగినా మంచికే దారి తీస్తుంది.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అనుకొన్నది అనుకొన్నట్లు నెరవేరే సమయం. అధికారులను సంతృప్తి పరచ గలుగుతారు. శ్రమ పడవలసిన సమయం. బంధువులవద్దనుంచి సంతోష వార్తలు తెలుస్తవి. పోటీవారి పొరపాట్లను సర్దుబాటు చేస్తారు. ఆదాయం మామూలుగా ఉంటుంది. కోర్టు కచేరీలలో మీ మాట సాగుతుంది. భారీ కార్యక్రమాలు, విలువగల వస్తువులు కొనటం ఈ సమయంలో మిమ్ములను చికాకు పెడుతవి. వారం రెండవ భాగంలో ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి. నౌకరులతో తగాదాలు రాగల సమయం. దైవ కార్యాలలో పాల్గొంటారు. సంఘ కార్యక్రమాలలో నిరుత్సాహంతోస్తుంది. ప్రస్తుతం [illegible] అధికం.

కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

మీ కష్టసుఖాలను గురించి ఆలోచించటంలో ఆందోళన పడతారు. సమయానికి ఎవరో ఒకరు ఆదుకొంటారు. మిత్రులకు ముందుగా మాట చెప్పి బాధ పడతారు. అజీర్ణ దోషంవల్ల బాధ కలుగుతుంది. లాటరీ, చిట్టా వ్యాపారంవంటి పనులలో దిగవద్దు. మీకు సంబంధం లేకపోయినా ఇతరుల బాధలలో పాలుపంచుకొనవలసి ఉంటుంది. వృత్తికి సంబంధించిన పనులలో విశ్రాంతి దొరకదు. అనుకూలం కలుగుతుందనుకొన్న వ్యవహారాలలో ఒక విధంగా మేలు కలుగుతుంది. ఋణభారం పెరగకుండా చూచుకొనండి. వారాంతంలో శుభవార్తలు తెలుస్తవి. 27,28 తేదీలలో కలహాలు, స్వల్పలాభము.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారం మీ ప్రసంగాలలో నిబ్బరం కలిగి ఉండటం అవసరం. ఎవ్వరితోను స్వతంత్రం కల్పించుకొన తగిన సమయంకాదు. ధనాదాయం బాగుంటుంది. ఉష్ణాధిక్యంవల్ల సుఖం లోపిస్తుంది. గొప్పవారి స్నేహం లభిస్తుంది. వ్యవహార రంగంలో పట్టుదల చూపటం మంచిదికాదు. వృత్తిలో మంచి తనం, ఫలితం కూడా తృప్తికరంగా లభిస్తవి వ్యవహార పరిష్కారం వంటి బాధ్యతలవల్ల చికాకు కలుగుతుంది. విరోధాలు రాతగిన కాలం. ప్రయాణాలు అనుకూలిస్తవి. శుభ, సంతోష వార్తలు తెలుస్తవి. మీరు విదిలించుకొన్నా వదలని మనుష్యులుంటారు. జాగ్రత్తగా ఉండండి.

* * *

వృశ్చికం :

(విశాఖ 4—వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆరంభించిన పని వెంటనే పూర్తికాదు. కాని, ఆశ వదలదు. పేరు ప్రతిష్ఠలకు కొదవ ఉండదు. మనశ్శాంతి తక్కువ. కుటుంబ వ్యయం అధికం. సిరాస్తుల మీద ధన వ్యయం చేస్తారు. వృత్తిలో కార్యభారం పెరుగుతుంది. ఎదటివారి సలహా లేనిదే చురుకుగా ఏ పనీ చేయలేకపోతారు. వ్యవహార రంగంలో శ్రమ పెరుగుతుంది. ఒక్కొక్క సమయంలో సాహసం చేద్దామనుకొంటారుకాని, సమయం కాదు. దూర ప్రయాణం చేయవలసివస్తుంది. ఏ సందర్భంలోను పట్టుదలగా మాట్లాడవద్దు. అందువల్ల కార్యభంగం కాగల అవకాశాలున్నవి. [illegible]

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

శ్రేయమైన సమయం. గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఎదురు చూస్తున్న ఫలితం చేతికి వస్తుంది. పదిమందిలోను మంచితనం పెరుగుతుంది. ఆరంభించిన పనిని దీక్షతో నెరవేర్చ గలుగుతారు. ఆరోగ్యం బాగుంటుంది. వస్త్రాలు మొదలయినవి కొంటారు. కుటుంబంలో అనారోగ్యాది కారణాల వల్ల కొరత కనుపిస్తుంది. యంత్రాలు, కత్తులు మొదలయినవి ఉపయోగించటంలో మెలకువతో ప్రవర్తించటం అవసరం. బలవంతులతో విరోధాలు రాగల అవకాశాలున్నవి. జాగ్రత్తగా ఉండండి ధన విషయంలో ఇబ్బంది ఉండదు. 29, 30 తేదీలలో ధన లాభం, దైవకార్యాలు.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

మానసికంగా ఉత్సాహం తక్కువ. సమయానికి ఆలోచన తోచదు. వ్యవహారాలు ఎదురు తిరుగుతాయేమోనని భయం తోస్తుంది. ఆర్థికంగా ఎప్పటికప్పుడు శ్రమగానే ఉంటుంది. అయితే మొత్తం మీద అన్నీ సాఫీగానే సాగిపోతవి. మీ ఆరోగ్యం మాత్రం సరిగా ఉండదు. రక్తదోషం వల్లను, అవయువముల సంధులలోను బాధ పడతారు. ముందే జాగ్రత్తగా ఉండటం అవసరం. వృత్తిలో మీరు స్వంత ధారాళంగా ఎదుటివారు నడచుకొనరు. త్రిప్పట పెరగవచ్చు. మీ ఆహారాది సౌకర్యముల విషయంలో మీరే శ్రద్ధ వహించవలసి ఉంటుంది.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

అన్ని హంగులు ఉంటవి. అదృష్టం కలిసి రానున్నట్లే కనిపిస్తుంది. పదిమందిలో హోదా పెరుగుతుంది మీ వృత్తి ఉద్యోగాలలో తోటి వారి ఆదరాభిమానాలు లభిస్తవి. సాధ్యమైనంత వరకు గుట్టు,బెట్టు వీటిని కాపాడుకొనటం అవసరం. మాటలలో తొందర పడవద్దు. లాభకరమైన వార్తలు తెలుస్తవి. కోర్టు, కచేరీలలో నిదానంగా అనుకూలత ఉంటుంది. కుటుంబంలో అనారోగ్యాలు, అధికంగా ఖర్చు కనుపిస్తవి. వారం రెండవ భాగంలో అకస్మాత్తుగా ధనం వస్తుంది. ప్రయాణ సూచన లున్నవి. గౌరవప్రదమైన బాధ్యతలు అధికం.


* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.)

తెల్లనివన్నీ పాలే ననుకొంటే కష్టం. సమయం కనిపెట్టి తప్పుకొనటం అవసరం. మీ సొమ్ము తిని మీకే ఇబ్బంది కలిగించేవా రుంటారు. ప్రస్తుతం ఎక్కువ భాగం స్వయం కృషిమీద నిలబడ గలుగుతారు. ఇతరులకు సహాయం చేయటంవంటి బాధ్యతలవల్ల శ్రమ కలుగుతుంది. ఆర్థికంగా ఇబ్బంది ఉండదు. శుభకార్యాలు, పుణ్యకార్యాలు సుఖంగా జరుగుతవి. విలువగల వస్తువులు కొంటారు. వృత్తిలో భాగస్థులతో చిన్న చిన్న భేదాలు వస్తవి. భారీ కార్యక్రమాలను ప్రస్తుతం నిలుపు కొనవలసి వస్తుంది. ఆడంబరం తగ్గించుకొనటం అవసరం. ప్రయాణ సూచనలున్నవి. ★

చదువుల్రావు - బి. వి. సత్యమూర్తి





కొలంబా

రచన: ప్రాస్పర్ మెరిమె

జరిగిన కథ

కర్నల్ థామస్‌నెవిల్, కుమార్తె లిడియా కార్సికాకి వెడుతూ లెఫ్‌టినెంటు ఆర్సో దెల్లా రెబ్బియాని కలుస్తారు. ఆర్సో తండ్రి హత్య చెయ్యబడ్డాడని మిస్ లిడియా తెలుసుకుంటుంది. ఆర్సో చెల్లెలు కొలంబా తమ తండ్రిని బారిచిని అనే వ్యక్తి చంపించాడనీ, అందువల్ల పగ తీర్చుకోవాలనీ ప్రేరేపిస్తుంది. ఆర్సోకి పగ అంటే ఇష్టంలేదు కాని గ్రామాధికారి రాయబారాలు కూడా బారిచిని నిర్దోషి అని రుజువు చెయ్యలేకపోతాయి. రాయబార ప్రయత్నాలు విఫలం అవుతాయి. కర్నల్‌గారు, మిస్ లిడియా మరొక ఊరినుంచి ఆర్సో స్వగ్రామం పియత్ర నెరాకి రాబోతారు.

17

మర్నాడు పోరాటం ఏదీ లేకుండానే గడిచింది. చెరి ఒకరూ అవతలవారు దాడితీస్తే రక్షించుకోవచ్చుననే అనుకున్నారు ఆర్సో ఇల్లువదిలి పోలేదు. బారిచిని ఇంటి తలుపు అసలు తెరవనేలేదు. పియత్ర నెరాలో రక్షణకోసం ఉంచిన అయిదుగురు పోలీసులూ గస్తీ కాస్తూనే ఉన్నారు. వారికి తోడుగా కొందరు మిలిటరీ వారు కూడా ఉన్నారు. వారిలో ఒకడు ధీమాగా చేతిమీద అధికార సూచకమయిన పట్టా ధరించాడు కాని రెండు ఇళ్ల కిటికీల వద్దా మంచున్న వారిని చూడకపోయినట్లయితే అక్కడ 'యుద్ధ పరిస్థితులు' ఉన్నాయని ఎవరూ అనుకోరు. రచ్చ మధ్యగా ఉన్న పెద్దచెట్టుకింద ఒక మనిషి మంచుని ఉన్నాడు. కాని ఆడవారు మాత్రం ఎక్కడా కనిపించలేదు.

రాత్రి భోజనం దగ్గర కొలంబా సంతోషంగా వచ్చి తన అన్నగారికి ఒక ఉత్తరం ఇచ్చింది. అది మిస్ నెవిల్ వద్దనుంచి.

'ప్రియమయిన కొలంబాగారూ, మీ అన్నగారు రాసిన ఉత్తరాన్నిబట్టి మీ విరోధాలు ముగిశాయనుకుంటున్నాను. నా అభినందనలు స్వీకరించండి. మీ అన్నగారు వేట, యుద్ధాలు గురించి మాట్లాడేందుకు లేనప్పటినుంచీ మా నాన్నగారికి అజాచ్చియో దుర్భరంగా ఉంటోంది. ఇవాళ బయలుదేరి మీ వాళ్ల ఇంటికి వెడుతున్నాము. ఒక ఉత్తరం కూడా ఉంది. ఎల్లుండి, పదకుండు గంటలకివచ్చి మీ బ్రుచ్చియో (కార్సికన్ వంటకం) రుచి చూపించమని అడుగుతాను. కొండల్లో చేసే పద్ధతి బస్తీలలో చేసేదానికన్నా శ్రేష్ఠమయినదని షీ రన్నారు.

ఇక వుంటానండీ కొలంబాగారూ— మీ స్నేహితురాలు,

లిడియానెవిల్.'

"ఏమిటే, నా కెంత ఉత్తరం అందలేదా ఆవిడకి!" అని కేక వేశాడు ఆర్సో.

"ఉత్తరం అజాచ్చియో చేరేప్పటికి మిస్ లిడియా దారిలో ఉండి ఉండాలికదా! రావద్దని చెప్పానా?"

"మన చుట్టూ ముట్టడి వేసినట్లు ఉంది పరిస్థితి అని చెప్పాను. ఈ పరిస్థితిలో మనం అతిథులని ఎక్కడ రమ్మంటాము?"

"అబ్బ! ఈ ఇంగ్లీషువాళ్లు వింత మనుష్యులు ఆమె గదిలో పడుకున్న రాత్రి చెప్పింది, ఒక పగ సాధింపునయినా చూడకుండా కార్సికా వదిలి పోదలచలేదని. కావాలిస్తే మన దాడి చూసేట్లు చెయ్యొచ్చుకదా, ఆర్సో!"

"కొలంబా, నిన్ను అమ్మాయిగా పుట్టించటంలో ప్రకృతి పొరబాటు చేసింది, తెలుసా?" అన్నాడు ఆర్సో. "నువ్వు మంచి సేనాధికారివయ్యేదానివి."

"ఏమో! అయుండవచ్చు. అయినా నేను వెళ్లి బ్రుచ్చియో చేసుకోవాలి....."

"అనవసరం. ఇక్కడికి రావద్దని కబురు పంపిస్తాను."

"నిజంగానా? ఈ గాలివానలో మనిషిని పంపిస్తావా? అసలు బందిపోట్లు ఏమయిపోతున్నారో అని నాకు దిగులుగా ఉంది!.......వాళ్లకి మంచి కంబళ్లు ఉన్నాయనుకో.......ఇప్పు డేమి చెయ్యాలో తెలుసా, ఆర్సో? ఈ తుపాను తగ్గిపోయిందనుకో, బయలుదేరి వెళ్లి నీ స్నేహితులు దారిలో కనిపిస్తారేమో చూడు. మిస్ లిడియా ఆలస్యంగా లేస్తుంది కాబట్టి ఇదేమీ కష్టమయిన పనికాదు. అంతా విడమరిచి చెప్పి, అయిన ఇక్కడికే వస్తానంటే తీసుకురా!"

ఆర్సోకి ఈ సూచన నచ్చింది. వెంటనే అంగీకరించాడు.

"బారిచిని ఇంటిమీద దాడి తీద్దామని నేనంటే తమాషాగా మాట్లాడు తున్నాననుకుంటున్నావా ఆర్సో?" అంది కొలంబా. "మన బలా బలాలు చూసుకుంటే వాళ్లకి రెండు రెట్లమంది ఉన్నామని నీకు తెలుసుగా? గ్రామాధికారి మేయర్‌ని తీసేసినప్పటినుంచీ ఇక్కడి వారంతా మనవైపునే ఉన్నారు. వాళ్లని ముక్కలు ముక్కలుగా చేసెయ్యొచ్చు. మొదటి దెబ్బ మనమే తీస్తే మంచిది. ఫవుంటెన్ దగ్గరికి వెళ్లి వాళ్ల ఆడవాళ్లని వెక్కిరించనా? బయటికి వస్తారుకదా! బహుశ..... అవును అంత పిరికిపందలు వాళ్లు! వస్తే కాల్చేస్తారేమో: నన్ను మోసం చేస్తారు. పోనీ, వాళ్లే మనల్ని దాడి చేస్తారేమో! మరీ మంచిది. ఓడిపోయిన వారి పని కష్టమే! ఆ గొడవలో ఎవరు ఎవరిని కొట్టారో ఏమి గుర్తుంటుంది? నీ చెల్లెల్ని నమ్ము ఆర్సో. ఈ నల్లగుడ్డలమీద మరకలు కాగితం మీద పడ్డట్టే! ఇంకా అనవసరంగా మాటలెందుకు? ఫలితం ఏమీ ఉండదు. మిట్ట మధ్యాహ్నం కూడా చుక్కల్ని చూపిస్తాడు ఆ ముసలి నక్క. అప్పుడే గనక గ్రామాధికారి విప్పొంటిల్లో మందు లేకపోతే!"

ఆమె అతి నిదానంగా మాట్లాడింది. బ్రుచ్చియో తయారు చెయ్యబోతున్నానని చెప్పినంత తేలికగా చెప్పింది.

ఆర్సో దిగ్భ్రమ చెందాడు. భయంతో కూడిన సంభ్రమంతో చూశాడు చెల్లెలి వంక.

"నా చిట్టి కొలంబా" అన్నాడు బల్ల దగ్గిర కూర్చున్న వాడెల్లా లేచి నుంచుంటూ. "నువ్వు రాక్షసివే! కాని ఏమి నిదానం! బారిచినీ అంతు కనుక్కోవటానికి ఎన్నో మార్గాలున్నాయి. 'వేడి ఒ పాకిగుండు కాకపోతే చల్లని ఉక్కు!' (కార్సికన్ సామెతకి అనువాదం—అ.) చూశావా, కార్సికన్ అలవాట్లు పూర్తిగా మర్చిపోలేదు."

"ఎంత త్వరగా అయితే అంతమంచిది" అంది కొలంబా నిట్టూర్పుస్తూ. "రేపు ఏ గుర్రం ఎక్కుతావు అర్స్ ఆంటన్?"

"నల్లది. ఎందుకు?"

"దానికి ఇంత ధాన్యం వేద్దామని."

ఆర్సో తన గదికి వెళ్ళిపోయాడు. కొలంబా, సవెరియాని, తక్కిన ఊరివ్వారినీ పడుకోమని చెప్పి బ్రుచ్చియో తయారు చెయ్యటానికని వంట గదిలోకి వెళ్ళింది. అప్పుడప్పుడు తన అన్న నిద్ర పోయ్యాడా లేదా అన్నట్లు చెవి వగ్గి వినేది. నిద్ర పట్టిదని నిర్ధారణ చేసుకున్న తర్వాత, ఒక పెద్ద కత్తి తీసి, పదునుగా ఉందో లేదో చూసి, తన చిన్న పాదాలకి పెద్ద బూట్లు వేసుకుని వీలయినంత నిశ్శబ్దంగా తోటలోకి నడిచి వెళ్ళింది.

అది పెద్ద తోట. చుట్టూ ప్రాకారం ఉంది. బయట స్థలంలో కంచెవలే పొదలు వేశారు. దీని మధ్యగా గుర్రాలని ఉంచారు. కార్సికన్ గుర్రాలని శాలలలోఉంచే అలవాటులేదు. వాటిని సాధారణంగా కట్టిపెట్టరు. ఒకచోట వదిలివేసి, తిండికి, చలికి, వానకి, వాటి అవస్థలు అవే పడనీ అని వూరుకుంటారు. కొలంబా జాగ్రత్తగా తోట తలుపు తెరిచి గుర్రాల వద్దకి వెళ్ళింది. ఒక్కొక్క దానికీ రొట్టె, ఉప్పు పెడుతూ నల్ల గుర్రం సమీపించగానే కత్తితో దాని చెవికోసి వేసింది. అశ్వం భయంకరమయిన అరుపుతో అమాంతంగా ఎగిరి గంతు వేసింది. తక్కిన గుర్రాలు కూడా భయపడి గొడవ పెట్టాయి. కొలంబా తిరిగి తోటలోకి వెళ్ళిపోయింది. ఆర్సో తన గది కిటికీ తెరిచి, "ఎవరక్కడ?" అని కేకవేశాడు. తుపాకి తీసుకుని అందులో మందుగుండు కూరాడు. కొలంబా ఒక పెద్ద చెట్టు నీడలో దాక్కుంది. తన అన్నగారి గదిలో రెపరెపలాడే వెలుగును బట్టి దీపం అంటిస్తున్నాడని గ్రహించింది. వేగంగా నీడల వెంబడే నడుచుకుంటూ వెళ్ళి వంటగది ప్రవేశించింది. కొన్ని క్షణాల తర్వాత ఆర్సో అక్కడికి వచ్చాడు.

"ఏమిటది?" అని అడిగాడు.

"ఎవరో తోట తలుపు తెరిచారనుకుంటా ఆర్సో!"

"వీల్లేదు. కుక్క మొరగలేదే! వెళ్లి చూద్దాం!"

ఆర్సో తోటంతా వెతికి, తలుపు మూసే ఉందని నిర్ధారణ చేసుకుని, కారణం లేకుండానే ఇంత కంగారు పడ్డా నేమిటా అనుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు.

"నువ్వింత జాగ్రత్తగా ఉన్నావంటే నాకు సంతోషంగా ఉంది అన్నయ్యా" అంది కొలంబా. "నీ స్థానంలో ఎవరయినా అలాగే ఉండాలి."

"అంతా నీ మూలంగానే" అని జవాబు చెప్పాడు ఆర్సో. పడుకోనటానికి వెళ్ళిపోయాడు.

ఆర్సో పొద్దునేలేచి సిద్ధం అయ్యాడు. అతని వేషంలో, ఇష్టంగా ఉన్న అమ్మాయికి నచ్చటమే కాకుండా పగ సాధించటానికి ఉద్యుక్తు డవుతున్న కార్సికన్ పడవలసిన లక్షణాలు కూడా కనిపించాయి.

కొలంబాతో అవసరంగా కాఫీ తాగుతూ ఉండగా ఒక మనిషి అతని గుర్రాన్ని తీసుకువచ్చాడు. గాయంతో బాధ పడుతున్న ఆ అశ్వం చాలా హడావుడి చేసింది. అందరూ ఈ గాయం ఏమిటా అని భయంగా చూశారు. ఆ మనిషి గుర్రాన్ని అదుపులో ఉంచటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాడు.

"ఆగు!" అని అరిచాడు ఆర్సో.

"హా! ఆర్స్ ఆంటన్ హా!" అని ఆ మనిషి కూడా అరిచాడు. ఏవేవో తిట్లు తిట్టాడు.

"ఏమి టిదంతా?" అని కొలంబా అడిగింది.

అందరూ గుర్రం దగ్గరిగవచ్చి కోసిన చెవిని చూసి కోపంతో ఆశ్చర్యంతో నిండిపోయారు. శత్రువుల గుర్రం చెవిని కోస్తే చంపుతానని భయ పెట్టినట్లే, కార్సికాలో. "ఒక తుపాకి ప్రేలుడే దీనికి ప్రతీకారం!" యూరోప్‌లో సంవత్సరాలుగా ఉండిపోయిన ఆర్సోకి సయితం ఇది తీరని అవమానంగా తోచింది. తన శత్రువు ఎవరయినా అప్పుడు కనిపిస్తే వెంటనే, అక్కడే ప్రతీకారంకోసం ప్రయత్నించేవాడు.

"నీచులు, దొంగలు!" అని కేక వేశాడు. "నోరు లేని జంతువుమీదనా వారి పగ? నన్ను ఎదిరించే ధైర్యం లేదు!"

"ఇంకా ఏమిటి, చూస్తూ వూరుకుంటారు?" అని అరిచింది కొలంబా ఉద్వేగంగా. "మనల్ని ఎలా కవ్విస్తున్నారో చూడండి! మన గుర్రాల చెవులు కోస్తే జవాబు చెప్పకుండా వూరుకుంటామా? మీరు మగవారేనా?"

"పగ తీర్చుకోవాలి" అని అరిచారు. వూరివారందరూ "గుర్రాన్ని వూళ్లో వూరేగించి వారి ఇంటిమీద దాడి చెయ్యాలి!"

"వాళ్ల ఇంటి పక్కనే ఒక సావిడి ఉంది. దాన్ని తగలబెడితే సరి!" అన్నాడు ముసలివాడు, పోలో గ్రిఫో. అక్కడ వారంతా తలొక సూచనా చేశారు. ఈ గందర గోళంలో కొలంబా ఒక ప్రకటన చేసింది. అక్కడ పోగయిన ప్రతి మనిషికీ ఒక గ్లాసు ధనియాల సారాయి ఇస్తానని చెప్పింది.

అదృష్టవశాత్తు అనవచ్చు లేదా దురదృష్టవశాత్తు అన వచ్చు ఆమె ఎందుకని గుర్రం చెవి కోసిందో ఆ పనిమీద దృష్టి పోయింది అక్కడి వారందరికీ! అందరూ సారాయి 'పార్టీ' హడావుడిలో మునిగిపోయారు. ఆర్సోకి సంబంధించినంతవరకూ, గుర్రానికి గాయం చేసిన వారు తమ శత్రువులేనని దృఢంగా నమ్మాడు. వారిలోనూ అర్లాందుచ్చియోమీద అతనికి ప్రత్యేకమయిన అనుమానం. కాని, తన చేతి దెబ్బ తిన్న ఈ యువకుడు తన అవమానానికి ఈ విధంగా ప్రతీకారం చేస్తాడా అన్న అనుమానం కూడా కలిగింది ఆర్సోకి. ఏమయినా, ఈ రకమయిన నీచ కృత్యం తమ ప్రతిపక్షంవారికే తగునవి మరొక వైపున అనిపించింది.

అటువంటి వారితో సమానంగా పోట్లాడటం పరువుకి తక్కువ అని గ్రామాధికారి చెప్పిన మాటలు నిజం అనిపించాయి.

"ఇక్కడ నా మాట చెల్లాలిసిందే! దాడి గురించి అన్న మాటలు చాలు! ఎవరయినా మళ్లీ చంపడం గురించి ఏదయినా అన్నారా, నా దెబ్బకి తట్టుకోవలసి వస్తుంది. ఏదీ నా బూడిద రంగు గుర్రానికి జీను వెయ్యండి!"

38 వ పేజీ చూడండి



ప్రమోషన్ ఇంకా రాలేదనుకో — కానీ, నిన్నటినించి నాకు ఆఫీసులో విడిగా ఒక 'వేస్ట్‌పేపర్ బేస్కెట్' ఇచ్చారు తెలుసా?—



అసిస్టెంటు ఇంజనీరు తెచ్చి ఇచ్చిన 'సర్వే' పటాలను పరిశీలిస్తున్నాను. గది బయట ఉండే కావలా బంట్రోతు వచ్చి "మిమ్మల్నెరిగి నాయనెవరో మిమ్మల్ని చూడాలంటున్నారు" అని చెప్పాడు.

ఆశ్చర్యపోయాను.

ఆ గ్రామం దగ్గర వ్యవసాయం నిమిత్తం 'చిన్న తరగతి నీటివసరు' నొక దానిని కల్పించి అభివృద్ధి పరచడానికి సమగ్రమైన పథకాన్ని రూపొందించవలసినదిగా ప్రభుత్వం నన్ను నియమించింది.

ఆ గ్రామాన్నానుకొని ఒక యేరు పోతోంది. మామూలు రోజుల్లో ఎండిన ఇసుకతప్ప నీటి బొట్టైనా ఉండదు ఆ యేటిలో. కాని వర్షఋతువు ప్రారంభం కాగానే ఆ గ్రామానికి చేరువలోని కొండల్లో కురిసిన నీరంతా వెల్లువయ్యే ప్రవహిస్తుంది ఆ యేటిగుండా. వర్షాకాలం ప్రారంభమైతే ఏ క్షణాల్లో ఆ యేటికి వరదలు వస్తాయో చెప్పడం అతికష్టం. మెరుపులా ఆకస్మికంగా దూసుకు వచ్చి ఆకస్మికంగా పోతాంటాయి. ఆ కారణాన తరచు ప్రాణనష్టం కూడ ఆ గ్రామానికి కలుగుతూంటుంది. ఆ యేటికి అడ్డంగా ఒక ఆనకట్టను కట్టి కేవలం వర్షాకాలాల్లో మాత్రమే ప్రవహించేనీటిని వృథాగా పోనీయకుండా నిలువచేసి, అవసరమైనపుడు వ్యవసాయానికి ఉపయోగించుకోవడం ఈ పథకం యొక్క ఉద్దేశం. దీనివలన ఆ గ్రామానికి వరద బాధ కూడ నివారణమవుతుంది.

ఆ ప్రాంతం యొక్క నైసర్గిక స్వరూపాన్ని క్షుణ్ణంగా పరిశీలించడానికి అప్పటికి కొన్ని నెలలు ముందుగానే ఆ గ్రామంలో ఒక ఇంజనీరింగు శాఖ తెరువబడింది. ఆ శాఖ బృందం ఆ ప్రాంతాన్నంతా 'సర్వే'చేసి నిమ్నోన్నత రేఖా పటాలున

వక్రగతులు

(కాంటూరు పటాలు) తయారుచేసి సిద్ధపర చింది. ఆనకట్ట కట్టడానికి ఏ ప్రదేశం అను వుగా ఉంటుందో, ఎంత ఎత్తువరకు ఆనకట్ట నిర్మింపవలసి ఉందో, దానివలన ఎంత వైశాల్యం స్థలం మునిగిపోతుందో వగైరా స్వయంగా చూసి నిర్ణయించడానికి ఆ ముందురోజునే నేనా గ్రామా నికి చేరుకున్నాను. అంతవరకు ఆ గ్రామం ముఖాన్ని నేనెప్పుడూ చూడలేదు. ఆ గ్రామానికి రావడం అదే ప్రథమం. జ్ఞాపక మున్నంత వరకు నాకు తెలిసిన వ్యక్తులెవరూ ఆ గ్రామంలో లేదు. అందువలననే నన్నెరిగిన వ్యక్తి ఎవరో నన్ను చూడ గోరుతున్నాడనగానే చాల ఆశ్చర్యానికి లోన య్యాను. ప్రవేశపెట్టమని చెప్పాను బంట్రోతుతో.

మరుక్షణాన గుమ్మం వద్దనుండే నన్నొక సారు యోగాదిగా పరికించి ఆ వ్యక్తి నా దగ్గ రకు నడచి వచ్చాడు. ఆజాను బాహుడై ఆరడు గుల పొడవుగల ఎత్తైన పల్చటి విగ్రహం. సూర్య కాంతికి మాడిన పచ్చటి దేహవర్ణం. ముప్ఫై పైబడిన వయసును సూచిస్తూ ముదిరిన మొహం. కాలరులేని మెడతో ఖద్దరు లాల్చీ, ఖద్దరు పంచె. భుజంపై ఖద్దరు కండువా పాదాలకు ఆకు చెప్పులు. సంస్కారాన్ని సూచించే ముఖ కవళికలు. — అయితే ఆ ప్రాంతం నుండి ఎన్నికైన శాసన సభ్యుడైనా అయి ఉండాలి లేక పోతే గాంధీతత్వం వంటబట్టిన బడిపంతులైనా అయి ఉండాలనుకున్నాను. ఎదుటనున్న కుర్చీపై కూర్చుండమని చేతితోనే సైగచేసి.

"ఎవరు మీరు ? ఏం పనిమీద వచ్చారు ?" అని ప్రశ్నించాను.

"నేను రాంబాబును." అంత కంటె ఎక్కువ చెప్పలేదావ్యక్తి.

నవ్వు వచ్చింది. వందలాది రాముడులు, రాంబాబులు, రామారావులు ఉంటారు తెలుగు వాళ్ళల్లో. ఆ సమాధానంతో అతనెవరో ఎలా గ్రహించాలో అర్థం కాలేదు.

"రాంబాబు అంటే ? కాస్త వివరంగా చెప్పండి" మరల ప్రశ్నించాను.

"అవును నీకు మేమంతా ఎలా జ్ఞాకపముం టాం ? భవిష్యత్తులోకి నీవు వేసిన ప్రతి అడుగు క్రిందా రాచబాట ఏర్పడింది. నీవు ముట్టిన ప్రతి విషయంలోను మూడు పూవులకు ఆరు కాయలై లభించింది. ఇప్పుడు నీకు మేమెట్లా కనిపిస్తాం ?"

చాల దురుసుగా వచ్చాయి మాటలు. అప్రతి భుణ్ణయాను. అతి సౌమ్యంగా కనిపించే ఆ వ్యక్తి నుండి ఆ మాటలు రావడం చాల అసహజంగా తోచినది. దోషం నాలోనే ఉన్నదేమోనని తల పైకెత్తి పైకప్పు వంక చూస్తూ నా యెరికలో నున్న అటువంటి వ్యక్తి ఎవరైనా లీలమాత్రంగా నైనా గోచరిస్తాడేమోనని ఆలోచింప సాగాను. మరొకసారి అతనివైపు చూడాలని తల దించేకి సరికి అతని చూపులు నాతో కలిశాయి. అతను కూడ ఆ అవకాశంకోసమే చూస్తున్నట్టుగా అన్నాడు.

"క్షమించాలి. నా ఆవేశానికి నేను చాల సిగ్గు పడుతున్నాను. నిజానికి నేను మీకు తెలియవలసిన అవసరంగాని మీకు జ్ఞాపకముండవలసిన అవ సరంగాని ఏమీ లేదు. మీరూ నేనూ సుమారు పదిహేను సంవత్సరాల క్రితం ఇంటర్మీడియేట్ కలసి చదివాం. కలసి చదివిన రెండు సంవత్సరాల రాలలోను బహుశా మనం ఒక్కసారి కూడ మాట్లాడుకొని ఉండం. అయినా అప్పటి నా జీవితం అప్పుడు కాలేజీలో చదివిన ప్రతి ఒక్కరిని ఆకర్షింపకుండా ఉండి ఉండదని నా విశ్వాసం. జ్ఞాపకం తెచ్చుకోడానికి ప్రయత్నిం చండి."


జ్ఞాపకాల తెరలగుండా ఎక్కడో దూరాన, అలలలో చెదిరే ప్రతిబింబం వలె ఒక అస్పష్ట మైన రూపం ప్రత్యక్ష మయింది. మొదట అప్పటి స్థానిక దినపత్రికలోకి ఎక్కిన ఒకవార్త తళుక్కుమంది. ఒక అందమైన అబ్బాయి మొహం, మిగతా వివరాలు క్రమంగా జ్ఞప్తికి వచ్చాయి.

అప్పుడు అందరూ అతనిని 'రామ్స్' అని పిలచేవారనుకుంటాను. వయసుకి మించి ఎదిగిన శరీ రం కావడంవలన అప్పటికే అందరిలోకి పొడ వుగా కనిపించేవాడు. నవయవ్వనంలోకి అడుగు పెడుతున్న వయసు. కోలమొహం. మొహం లోని సునుపుదనం ఇంకా పోలేదు. సూమాగు మీసాలు, వంకుల జుత్తు. ఎల్లప్పుడు ఇస్త్రీ మడతలు నలగని బట్టలతో 'ఇన్‌షర్ట్'చేసి తిరిగే వాడు. తరచుగా క్లాసులు ఎగ్గొట్టేవాడని జ్ఞాప కం. సుమారు డెబ్భై మంది ఉండే క్లాసులో ఎవరు ఎప్పుడు వస్తారో ఎవరు ఎప్పుడు రారో గుర్తుండడం కష్టం. ఇంటర్మీడియేట్ మొదట్లో రాంబాబు ఎవరో ఎవరికీ తెలియదు. కొన్ని మాసాలు గడచిన పిదప అతని ఉనికి.... కాలేజీలో ఏ దిశన ఉన్నా స్పష్టంగా తెలిసేది. ముఖ్యంగా ఏనాడైనా క్లాసులో నిశ్శబ్దంగా పాఠాలు జరిగా యంటే ఆ రోజు రామ్స్ క్లాసులో లేడన్నమాట.

మధ్య మూడడుగుల దారితో క్లాసుకిరు ప్రక్కలా బెంచీలుండేవి. ముందువరుసలో ఒక ప్రక్క సుమారు పదిమంది విద్యార్థినులు కూర్చుండేవారు. విద్యార్థినులకు వెనుకనున్న బెంచీని పూర్తిగా ఖాళీగా వదిలేసి మిగతా బెంచీలపై మాత్రమే విద్యార్థులు కూర్చోవాలి. దానికి కారణం నిజమెంతో తెలియదుగాని, ఆ కాలేజీలో ప్రవేశించగానే ప్రతి విద్యార్థికి సీనియర్ విద్యార్థులు కథలాగ చెబుతారు : అనగనగ ఒక నాడు, విద్యార్థులు విద్యార్థినుల వెనుక కూర్చునే రోజుల్లో, ఒకానొక విద్యార్థిని క్లాసు ముగిసిన పిదప బయటకు వచ్చి, తన నిడుపాటి వాలుజడను ముచ్చటగా సవరించుకొనుటకై వామహస్తమును వెనుకకు పోనీయగా సగమైయున్న మొండి జడ యొకటి తగిలె.

క్లాసుకు హాజరైనపుడల్లా రాంబాబు తప్పని సరిగా విద్యార్థినుల వెనుక బెంచీలో (ఒక బెంచీని ఖాళీగా వదిలేసి !) స్థానం ఆక్రమించుకొని తన చేష్టలతో రోజంతా క్లాసుకు బోలెడంత వినోదాన్ని కల్పించి పెట్టేవాడు. క్లాసులోని ప్రతి విద్యార్థినీ, వారి ప్రతి ప్రవర్తన అతని విమర్శలకు గురి అయ్యేది. క్లాసురూమ్‌లో లెక్చరరు ఉంటేతప్ప లోనికి ప్రవేశించే ఆచారం

52 వ పేజీ చూడండి



కొత్తొక వింత...!

రచన: మందరపు లలిత

కొత్త వింత, పాత రోత' అని ఆంధ్రులు అంటే 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అని ఆంగ్లేయులు అన్నారు. అటు అనుభవ శాలురైన మన పెద్దల మాటాతీసి పారెయ్యలేం. ఇటు మనకంటే ఎన్నో రెట్లు పురోగమించిన ఆంగ్లేయుల మాటా కొట్టి పారెయ్యలేం. పరస్పర విరుద్ధంగా కన్పిస్తున్నా రెండిటికి రెండూ కాచి వడబోసిన సత్యాలే. చిత్రంగా లేదూ?

'పెద్దల మాట చద్దిమూట' ఈ సామెత వింటే మీకు రోతగాలేదూ? ఏఇడ్డెన్ల ప్లేటో అంటే నోరూరుతుంది కాని బి. సి. కాలంనాటి చద్ది పేరెత్తితే చిరాకు వెయ్యదూ? అందుకే మరి పెద్దలు 'కొత్త వింత, పాత రోత' అంటూ సెల విచ్చారు.

నిలకడలేనిదేది అని అడిగితే మీ రిచ్చే జవాబు 'లక్ష్మి' అని. కాని నేను ఫాషన్ల పేరు చెప్తాను. అవి ఎప్పుడొచ్చాయో, ఎప్పుడు పోయాయో తెలియనంత తొందరగా మారిపోతూ ఉంటాయి. నేటి ఫాషన్ రేపటికి పాతై పోతుంది. ఆ కారణం చేతనే స్త్రీలు, పురుషులు ముఖ్యంగా వయస్సులో ఉన్నవారు, నిత్యం కొత్త ఫాషన్లను వేటాడుతూ ఉంటారు.

పెట్టెనిండా ఎన్ని చీరలున్నా, కొట్లో ఉన్న కొత్త చీరమీదే మనస్సుగా ఉంటుంది. పాత నగలు ఎన్ని ఉన్నా కొత్త నగలమీద చెప్పలేని మోజు. కొత్తవి చేయించుకోలేకపోతే పాతవైనా చెరిపించి చేయించుకుంటేనేకాని సరదా తీరదు. శ్రీ కామరాజు పుణ్యమా అని మంత్రులు మారి సువర్ణ నియంత్రణలో కొత్త మార్పు వచ్చింది. పాతవైనా చెరిపించి చేయించుకోవటానికి వీల్లేక పోయిందే అని దిగులు పడ్డ వాళ్ళంతా ఇప్పు డింత పాత వాటితో పాత కారట్లలోనే కొత్త నగలు చేయించుకో వచ్చును.

అసలీ ఫాషన్ల విషయంలో పాత ఏదో కొత్త ఏదో తెలియక తికమకగా ఉంటుంది. ఈమధ్య కొంత కాలం వరకు పెట్లో మూలిగిన జడ గంటలకు మళ్ళా దశ పెత్తుకున్నది. ఎవరి జడలో చూసినా జడ గంటలే! ఇంతకాలం లోలక్కులను మలుకు చేసిన వారంతా ఇప్పుడు చూడాలి భుజాలు తాకేట్లు తగిలించుకుంటున్నారు! అవి యథా ప్రకారం చెవులను అంటి పెట్టుకుని టెక్కుగా వూగుతున్నాయి. ఈ చక్రభ్రమణం చూస్తూ ఉంటే పాత కాలంనాటి అందెలు, కడియాలు, పట్టీలు, తదితర అలంకారాలన్నీ మళ్ళీ త్వరలో స్త్రీల కటాక్షానికి నోచుకోగలవనిపిస్తున్నది.

పాతకాలంనాడు లక్ష్మీ సరస్వతి బొమ్మలతో నోపికగా అల్లుకున్న గుమ్మం తెరలు టేబుల్ క్లాత్‌లు, లేసు దుప్పట్లు, లేసు తలగడ గలేబులు వగైరా ఇప్పుడు ఎంత రోతగా కన్పిస్తాయి? ఆ రోజుల్లో అవే ఎంతో వింతగా, అపురూపంగా కన్పించేవి! లేసు దుప్పట్లు కప్పుకుని, లేసు తలగడ గలేబుల మీద తలపెట్టుకుని పడుకుంటే భీష్మాచార్యుడు అంప శయ్యమీద పడుకున్నట్టు ఉంటే ఉండొచ్చు కాని సరదా మట్టుకు తీరేది.

అలాగే, గాజు గొట్టాలు, పాదరసం బుడ్లు దారాల్లోనికి ఎక్కించి తయారు చేసిన తోరణాలు విరిగిన గాజు ముక్కలను వేడికి వంచి తయారు చేసిన గాజు తోరణాలు, ముచ్చిరేకుల హారాలు..... ఇవన్నీ ఇప్పుడు ఎవరింట్లోనైనా కనబడితే ఎంత నవ్వొస్తుంది? అంతే మరి! కొత్త నీరు రావటంతో పాత నీరు కొట్టుకు పోతుంది.

ఇది నైలాన్ యుగం. నైలాన్ చీరలు, నైలాన్ గాజులు, నైలాన్ వైర్లు, నైలాన్ రిబ్బన్లు నైలాన్ రబ్బర్లు! కొత్తగా వచ్చిన ఈ నైలాన్ విలువ ఏమని చెప్పటం? నైలాన్ చీరకట్టని స్త్రీ కనబడదు. నైలాన్ వైర్లతో అల్లుకున్న పర్సులు, బుట్టలు కనబడని ఇల్లంటూ లేదు. 'కొత్త'లో ఎంత ఆకర్షణ!

కొత్తగా పెళ్ళయిన రోజుల్లో దాంపత్య జీవితం స్వర్గసీమను తలపుకు తెస్తుంది. పాతబడినకొద్దీ ఉభయుల మధ్య సిగ్గు, ప్రేమ పటాపంచలై ప్రణయాన్ని ప్రళయం, సరసాన్ని విరసం ఆక్రమించుకుంటాయి. కొత్తలో భార్యను చూసి మురిసి పోయిన భర్త కొన్నాళ్ళు పోయాక చీటికీ, మాటికీ చిరాకు పడతాడు. తొలి రోజుల్లో సిగ్గుతో నోరెత్తని భార్య నోటి ధాటికి భర్త తాళలేడు. అన్యోన్య దంపతులు లేరనికాదు. కాని వారికైనా పెళ్ళయిన కొత్తలోని మాధుర్యం పాతబడ్డాక వస్తుందా?

నిజానికి జీవితంలోని ఆనందమంతా పెళ్ళయిన కొత్తలో మాత్రమే. కొత్త కోడల్ని, కొత్తల్లుడిని ఎంత అపురూపంగా చూస్తారు! తర్వాత రాచి రంపాన పెట్టినా అత్తగారు కొత్తలో కోడలు కందిపోకుండా చూస్తుంది. కొత్తల్లుడి సంగతి చెప్పనే అక్కర్లేదు! అత్త మామలకు సాక్షాత్తు ఇలవేల్పు! (వరాలు కోరుకోవటానికి కాదు, కానుకలు చెల్లించుకోవడానికి మట్టుకే!)

తొలి కాన్పునాడు మాతృత్వం ఫలించినందుకు జన్మ తరించినందుకు మహదానందం పొందిన స్త్రీకి ఆ మాతృత్వం తరగనిదిగా కన్పించినప్పుడు విసుగ్గా ఉండదూ? తొలి సంతానాన్ని ఆహ్వానించినంత సంతోషంగా తర్వాతి సంతానాన్ని ఆహ్వానించ గలదా?

పిల్లలు కొత్తగా నడక నేర్చుకుంటున్నప్పుడు, వచ్చీ రాని మాటలు మాట్లాడుతున్నప్పుడు ఎంత ముద్దొస్తూ ఉంటారు? సర్కస్‌లో తీగెమీద నడుస్తున్నట్టు నడుస్తూ, పడుతూ లేస్తూ తప్పటడుగులు వేస్తున్నప్పుడు మాటలు స్పష్టంగా పలకలేక నత్తిగా మాట్లాడుతున్నప్పుడు అంత ముచ్చటగా కన్పించటానికి కారణమేమిటి? అదే 'కొత్త'లోని మహిమ.

జంధ్యాల పౌర్ణమినాడు మగవాళ్ళు పాత జంధ్యం తీసేసి కొత్త జంధ్యం వేసుకుంటారు. ఆడవాళ్ళు పెరిగిపోతేనే తప్ప పసుపుతాడు మాట పట్టించుకోరు. అది ఎంత నల్లగా ఉన్నా ఉండనివ్వండి (వేసుకునే వాళ్ళ మాటే లెండి!) ఏడాది కో మాటు మార్చుకునే రూలు ఆడవాళ్ళ కెందుకు లేదో?

మందులు, ముఖ్యంగా ఇంజక్షన్ మందులు పాత పడితే పనికిరావు. నిర్ణీత కాలంలో వాటిని వాడకపోతే తీసుకెళ్ళి అవతల పారేయవలసిందే. కక్కుర్తి పడి వాడితే వంటికి హాని చేస్తాయి. ప్రాణాపాయాన్ని కూడా తీసుకుని రావచ్చును.

నిల్వ వస్తువులు తింటే జబ్బు చేస్తుంది. కొట్టు చికుడు గుడ్డలు కొంటే అట్టే రోజులు మన్నవు. సెకండ్‌హేండ్ వాచీలు, కార్లు, రేడియోలు తదితర వస్తువులు కొనేవాళ్ళు తక్కువ ధరలో వస్తున్నాయనే సరదా పడతారు. కాని అవి ఎంత వరకు పని చేస్తాయని ఆలోచించరు. వాటికి చీటికీ, మాటికీ రిపేర్లు చేయిస్తూనే ఉండాలి. కాస్త కాస్తగా చిట్ట చివరకు అసలు ఖరీదుకు రెట్టింపవుతుంది. కొత్త వస్తువులు కొనుక్కునే స్తోమత లేకపోతే డబ్బు ఆదా చేసి కొత్త వాటిని కొనగలిగిననాడే కొనుక్కోవాలి. అంతేగాని పాతవి కొన్నందువల్ల ప్రయోజనం ఏం ఉంటుంది? కొత్త కొత్తే, పాత పాతే.

కొత్త బిచ్చగాడు ఆకలి ఎరుగడు. కొత్తలో ఉన్న మోజే అది. కొత్తదనం వూపిరి సల్పని సంతోష పారవశ్యాన్ని కల్గిస్తుంది. 'కొత్త సీసాలో పాత సారా' అని ఇంగ్లీష్‌లో ఒక సామెత. కొత్త సీసాలో పోస్తే పాత సారాకు సైతం గ్లామర్ వస్తుంది! పాత సినిమా వేసినా కొత్త కాపీ అంటే కొంత ఎట్రాక్షన్!

ఏటేటా కొత్త క్లాసుల్లోకి వెళ్తున్నప్పుడు విద్యార్థులు, విద్యార్థినులు ఎంత సంబర పడతారు. పరీక్షలు వ్రాసొచ్చి పాత క్లాసులోనే దిగబడి పోతామేమో అని ఫలితాలు తెలిసేంతవరకు దిగులుగా, భయంగా కాలం గడుపుతారు. పాసై కొత్త క్లాసులో చేరినప్పుడు ఎంత హుషారు! కొత్త పుస్తకాలతో ఎంత సందడి! డబ్బు విషయాలు అటుంచి పరీక్ష ఫెయిలయితే అవమానంగా ఉంటుంది. అదీగాక పాత పుస్తకాలు మళ్ళా ఒక ఏడాదంతా చదవాలంటే చచ్చేంత విసుగ్గా ఉంటుంది. పాత క్లాసులో ఉన్నా కొత్త పుస్తకాలు కొనుక్కుంటే కొంత నయం! కాని అలా ఎవరు కొనిస్తారు?

మరి కొత్త ముందు పాత కొరగానిదేనా? 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అన్నారుకదా దాని మాటేమిటి దీని ప్రకారం చూస్తే పాత ముందు కొత్త తీసి కట్టే!

కొత్త చెప్పులు కరుస్తాయి. పాత బడేంత వరకు ఇబ్బంది తప్పదు. కొత్త చోటికి వెళ్తే నిద్ర పట్టని వాళ్ళు అనేకులు. కొత్త వూళ్ళో నీళ్ళు పడనివారు కొందరు.

కొత్త బియ్యంతో అన్నం వండుకుంటే ఎంత జాగ్రత్తగా వండినా చిమిడి పోక తప్పదు. పాత చింత కాయ పచ్చడి పథ్యానికి మంచిది. కొత్తది తిన్నా మంటే పళ్ళు నొప్పులు చేస్తుంది. అలాగే పాత చింతపండును కూడా పథ్యానికి వాడతారు. బాలెంత లకు, జబ్బునుండి తేరుకున్న వారికి 'పాత' వరకు ఎంత మేలు చేస్తుంది!

చినిగిపోయిన పాత చీరలకు విలువేంలేదని ఆడవాళ్లెవరూ అనలేరు. ఒక్క పాత చీరలు మాత్రమేకాదు పాత బట్టలన్నీ కూడా స్టీలు గిన్నెలు, ఇత్తడి గిన్నెలు కొనుక్కోవటానికి పని కొస్తాయి. పాత బట్టలకు, గిన్నెలకు మధ్య ఈ మారకం చాలా జోరుగా సాగుతూ ఉంటుంది.

ఏదైనా వస్తువును ఏడేళ్ళపాటు దాచి ఉంచితే దాని ఉపయోగం తెలిసి వస్తుందట. ఉపయోగం ఉన్నా లేకపోయినా దానికో ప్రత్యేకత ఏర్పడు తుంది. చాలా రోజులనుంచి ఇంట్లో ఉన్న వస్తువు అని చెప్పుకోవటానికి గొప్పగా ఉంటుంది.

పురాతన వస్తు శాఖవారి పరిశోధనలన్నీ పాత వస్తువుల కోసమేకదా? భూమి అడుగున చిన్న తాటాకు ముక్క దొరికినా, విరిగి, వికారంగా ఉన్న విగ్రహం దొరికినా ఎంతో అపురూపంగా దాచి ఉంచుతారు. 'ఫలానా శతాబ్దం నాటివట!' అంటూ అందరూ వాటిని ముక్కుమీద వ్రేలేసుకుని చూస్తారు. కొత్త తాటాకు ముక్కలు, కొత్త విగ్రహాలు కావల్సినన్ని! కాని అవి ఎవరి క్కావాలి? పాత వాటికంటే అందంగా, శుభ్రంగా ఉంటే ఉండ వచ్చుగాక.

ఈమధ్య బాబిలోనియాలో కొన్ని పురాతన వస్తువులు బైట పడ్డాయట. ఆరు శతాబ్దాల క్రితంనాటి గణిత పరిజ్ఞానాన్ని సూచించే విశేషాలు దొరికాయట. ఒక ఫలకాన్ని చూస్తే అదొక లెక్కల పేపరుకు జవాబులు వ్రాస్తున్నట్టుగా కనబడిందట. పాపం! ఏ విద్యార్థి భయంగా వణుకుతూ వ్రాసిందో అది! ఇప్పుడు దాన్ని ఎంత అపురూపంగా చూస్తున్నారు! ఆనాడు దానికి ముప్పై అయిదు మార్కులన్నా వచ్చాయో లేదో కాని ఈనాడు దానికి చెప్పలేనంత విలువ!

శిథిలాలు బైట పడినా, ఎన్నో వేల సంవత్సరాల క్రితంనాటి శాసనాలు దొరికినా, వాటిని చదవ గల్గినా అద్భుతమైన కార్యాన్ని సాధించి నట్టు సంతోష పడతారు.

ఈజిప్టులోని పిరమిడ్స్‌కు ఎంత ప్రఖ్యాతి! అవి చక్రవర్తుల సమాధులైతే, తాజమహల్ రాణి సమాధి! పిరమిడ్స్‌ను ఎంత కుతూహలంగా చూస్తారో తాజమహల్‌ను కూడా అంత కుతూహలంగా చూస్తారు అవి పాతకాలంనాటి వారి స్మృతి చిహ్నాలు.

ఈ దృష్టితో ఆలోచించి చూస్తే మనం పారేసుకునే ప్రతి చెత్త కాగితం నాకు ఎంతో అమూల్యమైనదిగా కన్పిస్తుంది. ఎందుకంటారా ఇప్పుడు మనం బుట్టలో నలిపి పారేసిన కాగితాన్నే మనకు మరో అయిదారు శతాబ్దాల ముందువారు కళ్ళ కద్దుకుని భద్రంగా దాచుకుంటారు. మ్యూజియంలో పెట్టుకుంటారు. (సాఫీ కాగితం కన్నా నలిగిన కాగిత మంటేనే వారికి ఎక్కువ మోజుగా ఉంటుంది!) అందుకే ముందు శతాబ్దాల వారిని గురించి ఆలోచించినప్పుడల్లా నాకే చెత్త కాగితాన్ని భద్రంగా దాచి ఉంచాలనిపిస్తుంది.

ఈ విషయం మనసులో ఉంచుకునే నా ఒక రోజు నా ఫ్రెండొకామె 'తప్పుల తడిక'ంటూ ఒక కాగితాన్ని చేత్తో కసిదీరా నలిపి బుట్టలో పడవేయబోతుంటే వారించాను. మనకు తప్పుల తడికలా కనిపించినా ముందు కాలం వాటి వారికదే అపురూపమైన గొప్ప వస్తువుకదా! ఆ విషయాన్ని ఆవిడకు అర్ధ గంటసేపు బోధపరిచి, ఆ కాగితాన్ని భద్రంగా దాచిపెట్టమని సలహా యిస్తే విన కుండా పారేయటమే గాకుండా "ఇక్కడెలా దాయటం? ఆరడగులలోతున నేల త్రవ్వి అక్కడ పాతి పెట్టాలి కాని!" అంది. ఆ అడుగున పిరమిడ్ మాదిరిగా (చందాలు వసూలు చేసి) ఒక గది కట్టించి అందులో ఒకటికాదు లక్ష కాగితాలు పడేసి, పైన మళ్ళా యధా ప్రకారం మన్ను కప్పేస్తే సరిపోతుందని, అంతవరకు పారేసినా ఫర్వాలేదని నన్ను వూరడించింది.

పోతే కొత్త, పాతల కలయిక ఎలా ఉంటుంది? బాబ్డ్ హెయిర్, లిప్‌స్టిక్, తదితర హంగులన్నీ ఉన్న భామకు (మాట వరుసకు) ముడి, పిలక ఉన్న వాడు సంధ్యావందనం ఆచరించే వాడు భర్తగా ఉంటే ఆ జంట ఎలా ఉంటుంది? ఫారిన్ రిటర్న్డ్ భర్తకు పతివ్రతల కథలు, నోముల పుస్తకాలు ముందేసుకుని కూర్చునే భార్య ఉంటే ఫారిన్ వదిలి పెట్టి [illegible] కోదూ? కొత్త, పాతల 'మేలు' కలయిక అన్నారూ క్షేమంగ్గా ఉంది.

పాతది ఎంత విలువైనదైనా నా మట్టుకు నాకు కొత్త అంటేనే మోజు. పండుగ పాతదే అయినా కొత్త బట్టలకోసం ఏవీటికా ఏడు కొత్తగా ఎదురు చూడాల్సిందే!

'కొత్త లోకాల్ని చూడట'మనేది ఇంతవరకు మనం ఆనంద పారవశ్యాన్ని తెలియజేసే పదజాలంగా వాడుకుంటున్నాం. కాని వ్యోమయాత్రికులు సాధిస్తున్న విజయాలను చూస్తూ ఉంటే నాకు మరి కొంత కాలానికి నభో మండలం మానవులు నివసించే మరొక లోకంగా మారుతుందని తోస్తున్నది. అప్పు డింక 'మరణించాడు' అని మాటిగా చెప్పు కోవటానికి బదులు డొంక తిరుగుడుగా 'ఇహలోకాన్ని విడిచి పెట్టాడు' 'పరలోక గతుడయ్యాడు' అని కవిత్వం చెప్పుకుంటే అది కరెక్టుకాదు. నిజంగా అటువంటి లోకం ఏర్పడినప్పుడు ఇహలోకంనుంచి కొంతమందిని అక్కడికి పంపిస్తే అటు కొత్తదనాన్ని చవి చూడటమూ అవుతుంది. ఇటు జనాభా సమస్యకు సాయం చేయటమూ అవుతుంది. (ఈ భరోసామీద కుటుంబ నియంత్రణకు స్వస్తి చెప్పమని కాదండోయ్!) ★

వేదకాలంలో కూడా ఎంబ్రాయిడర్ చేసిన దుస్తులు వేసుకునేవారుట! నృత్యంచేసే ఆడవారు ధరించే ఈ దుస్తుల పేరు 'పేశస్'ట. మగవారు చెవులకి తగిలించుకునే వాటిని కర్ణస్థిమాలనేవారుట.

జడలలో ఫాషన్‌లు ఉండేవి. రెండు, నాలుగు పేటలని అల్లుకునేవారు. వశిష్ఠులు జడని కుడివైపునే వేసుకునేవారుట.

రంగు రంగుల బట్టలు పైతరగతివారు వేసుకునేవారు. బుద్ధుని కాలంలో విధవలు తెల్లని వస్త్రాలు ధరించేవారుట.

నడుంచుట్టూ బిగించే 'బెల్టు' ఎన్నో రకాల ఆకారాలలో చేసేవారుట. చిత్ర చిత్రంగా నగిషీ పెట్టేవారు! గోచీపోసి చీర కట్టటం అప్పుడూ ఉండేది కాని మనదేశం వాయువ్య భాగాలలో అధికంగా ఉండేది ఈ అలవాటు.

ఇంచు మించు ఈ కాలంలోనే స్త్రీలు దేహం పై భాగం వస్త్రం ఏదీ లేకుండా అలాగే వదిలివేసేవారని కొందరి అభిప్రాయం. శిల్పాలు ఈ అభిప్రాయాన్ని బలపరుస్తాయి. ముఖానికి 'పర్దా' సాధారణంగా వాడేవారుకాదుట.

క్రీస్తుశకం ప్రారంభానికి ఇటూ, అటూ కాలంలో గ్రీకులు, సిక్తియన్‌లు భారత దేశానికి వచ్చిపోవటంతో 'బ్లవుజులు', 'జాకెట్లు' 'ఫ్రాక్‌లు' కొంచెం ప్రచారంలోకి వచ్చినా మొత్తంమీద స్థిరపడిపోలేదు.

మెగస్తనీస్ అన్నాడుట: "నిరాడంబరంగా ఉన్నప్పటికీ, ఇండియన్లకు ఆభరణాలంటే ఇష్టం. వారి వస్త్రాలు కూడా బంగారం పని చేసిన, విలువకల రత్నాలు పొదిగినవి. వారు అతి సున్నితమైన మస్లింతో చేసిన పువ్వుల పువ్వుల దుస్తులు వేసుకుంటారు."

దంతంతో చేసిన కుండలాలు ధనవంతులు మాత్రమే ధరించేవారుట.

మగవారు ధరించకుండా ఆడవారు మాత్రం వాడే ఆభరణాలు వడ్డాణాలు, అందెలు. ఎటువంటి చెప్పులు బాగా వాడుకలో ఉండేవి? తెల్ల రంగువి, బాగా నగిషీలు చెక్కినవి బాగా ఉపయోగించేవారుకాని తక్కిన రంగులు కూడా వాడేవారు. దళసరి మడమలువేసే అలవాటు ఉండేది. (మనిషి కొంచెం పొడుగ్గా కనిపించటానికి!) ఉన్ని బూట్లు సైతం ఉపయోగించేవారు

తలకి రాసుకునేందుకు మైనంతో చేసిన 'పొమేడ్'లు ఉండేవి. ముఖానికి ఎన్నో లేపనాలు ఉండేవి

గడ్డాలకి నాలుగు మొనలు చేసేవారుట! ఎర్ర, ఆకుపచ్చ, నీలం, వూదారంగు గడ్డాలు అప్పుడొక ఫాషన్. గోళ్లకి 'పాలిష్' వాడేవారు.

గుప్త సామ్రాజ్య కాలంలో 'స్నానానికి నురుగువచ్చే 'సోప్' ఉపయోగించేవారుట. ఇది దేనితో చేసేవారో మాత్రం తెలీదు.

కాశ్మీర్‌లో ఒక సేనాధిపతి పొట్టి కోటు వేసుకుని వచ్చాడని రాజుగారు చాలా కోపం తెచ్చుకున్నట్లు కల్హణుడు రాశాడు......



జరిగిన కథ

సురేఖను భాస్కరానికీ భాస్కరాన్ని సురేఖకు పరిచయం చేస్తుంది, పద్మావతి. భాస్కరం సవతి తల్లి జానికమ్మగారు అతన్ని కన్నబిడ్డ కంటె ఎక్కువగా ప్రేమిస్తుంది భాస్కరానికీ, కూతురు వసంతకూ ఒకేసారి వివాహం చేయాలని ఆమె ఆరాట పడుతుంది. తత్ఫలితంగా భాస్కరాన్ని పెళ్ళిచూపులకు బలవంతంగా ఒప్పించి తీసుకెళ్తుంది. పెళ్లికూతురు సురేఖ అని తెలియగానే భాస్కరం మనస్సులో కల్లోలం చెలరేగుతుంది. సురేఖ దొడ్డమ్మ అయిన ధనమ్మకు మాత్రం భాస్కరంలో అన్నీ మంచి గుణాలే కన్పించి ఎలాగైనా భాస్కరాన్ని తన అల్లుడుగా చేసుకోవాలని పట్టుదల పెరుగుతుంది భాస్కరం పద్మావతిని ప్రేమించడం నిజమా, కాదా అనే సందేహం కూడా సురేఖకి కలుగుతుంది. ధనమ్మకు దూరపు బంధువు ముకుందరావును వసంతకు ఇచ్చేటట్లు కూడా అప్పుడే ఏర్పాటు జరుగుతుంది తను సురేఖను వద్దంటే ధనమ్మ తన కూతురుకే ముకుందరావును ఇచ్చి చేస్తానంటోంది. చెల్లెలి సంబంధం తన మూలంగా చెడిపోతుందని భాస్కరం; ముకుందరావుని వివాహం చేసుకుందామని కల్లో గూడా అనుకోని సురేఖా' తను భాస్కరాన్ని వద్దంటే ధనమ్మ తనను ముకుందరావు కిచ్చి చేస్తుందేమో అన్న భయంతో సురేఖా ఎటూ మాట్లాడలేకపోతారు. చివరకి భాస్కరం తన పెళ్లి ఏడాది వాయిదా వేస్తాడు. ఇంతలో యూనివర్సిటీ తెరుస్తారు సురేఖ, పద్మ యిద్దరూ ఎం. ఏ లో చేరతారు. భాస్కరం కూడా ఫైనలియర్ పూర్తి చేయటానికి వస్తాడు. సురేఖ అంతా చెప్పిఉంటుందని భాస్కరం అనుకొని పద్మతో ఏమీ చెప్పలేకపోతాడు ఎగ్జిబిషన్‌లో కూడా పద్మావతిని కల్సుకొని ఎలాగైనా జరిగింది చెప్పాలని చాలా ప్రయత్నించాడు. భాస్కరం కాని చెప్పలేక పోయాడు వసంత పెళ్లి జరుగుతోంది. అక్కడ సురేఖను ధనమ్మగార జానికమ్మగారి కోడలు అని చెప్తుంది పద్మావతి హతాశయై వెళ్ళిపోతుంది. మనస్సులోని చికాకు వలన సురేఖకు సుస్తీ చేస్తుంది. పద్మావతికి ఆమె వరస అన్న రాజా వేరే సంబంధాలు చూస్తుంటాడు.

45

భాస్కరం చెల్లెలికేసి చూసినప్పుడల్లా ఆ పిల్లలో ఒక కొత్తదనం కనిపిస్తున్నది. జానికమ్మగారికి 'నోములూ—వ్రతాలు', పంచాంగం, మంచీ చెడ్డా సంప్రదాయం, 'సారె—చీర' ఇలా అంతా వసంత ఆలోచనగా అయిపోయింది. సురేఖ దగ్గరకు వెళ్ళిన భాస్కరాన్ని ధనమ్మగారు చాలా ఆదరం చేసింది.

"సురేఖను నీ సాయాన పంపడంగన్నా నేకోర గలిగేది ఏమున్నది బాబూ!" అన్న దామె.

అంతలో సురేఖ వచ్చింది. 'గుడ్‌మార్నింగ్' అన్నాడు భాస్కరం ఆమెను సూటిగా చూడకుండానే.

"నాకు ఇంకా చాలా నీర్సంగా ఉంది దొడ్డమ్మా!' అంది సురేఖ భాస్కరానికి ప్రత్యభివందనం చెయ్యకుండానే.

"మరోవారం రోజులు రెస్టు తీసుకొంటాను. భాస్కరంగారికి పాఠాలు పోతాయి. ఆయనకి ఈ ఏడాది పరీక్షలున్నాయి!" అంటూ సురేఖ భాస్కరాన్ని చూసింది. ఆ చూపులో 'నేను నీతో రాను' అన్న సూచన స్పష్టంగా ఉంది.

ధనమ్మగారికి ఈ మాటలు నచ్చలేదుగాని చిక్కి నీర్సంగా ఉన్న సురేఖ కేసి చూసి—"సరే! మీరాలోచించుకోండి! మీ ఇష్టమే నా ఇష్టం. వెళ్ళి కాఫీ తెమ్మంటాను అయ్యగారికి" అంటూ ఆమె లోపలికి వెళ్ళింది.

"మీరు చాలా చిక్కిపోయారు" - భాస్కరం అన్నాడు.

"మరేం ఫర్వాలేదు లెండి!" సురేఖ తనను అసహ్యించుకుంటున్నదా? అన్న బాధ కలిగింది భాస్కరానికి

"నేను కూడా ఈ వారం రోజులూ ఉండి పోనా?"—

"దయచేసి ఆ పని చేయకండి. నేను నూతులో పడిపోవల్సి వస్తుంది" సురేఖ నొచ్చుకుంది.

భాస్కరం నోరు పెగల్లేదు

"వెళ్లండి పాఠాలు చదువుకోండి— చాతనైతే ఈ వారం రోజుల్లోను మీ పద్మావతిని మీరు దక్కించుకోండి—నన్ను విసిగించకండి!"—సురేఖలేచి అక్కణ్నించి వెళ్ళిపోయింది.

మూర్తి దగ్గర్నించి ఆ ముందురోజు సాయంకాలం ఒక ఉత్తరం వచ్చింది "నీ మౌనం ఎంతమందిని క్షోభ పెడుతుందో తెలుసా?" అని రాశాడు వాడు—

భాస్కరం మగవాడు గనక కన్నీళ్ళు కనుకొలకులలోనే ఆగిపోయాయి!

ధనమ్మగారితో "శలవు" అన్నాడు లేచి.

"కాఫీ తాగండే వెళ్ళకు బాబూ!" అవిడదే తన హెూదా ముఖ్యం.

కాఫీ నిలబడే తాగుతున్నాడు భాస్కరం.

"చేదుగా ఉందా?" ధనమ్మగా రడిగింది.

"లేదండి! సురేఖతో చెప్పేశాను. మళ్లీ రేపు వస్తాను"—ధనమ్మగారి జవాబు వినకుండా వెళ్లిపోయాడు భాస్కరం.

సురేఖ, పద్మావతి, ఇద్దరి దృష్టిలోనూ నీచుణ్ణి అయ్యాను—ఒక 'పిన్ని' దగ్గర నాలుగు సంగతులు చెప్పి 'ద్రోహి' అనిపించుకుంటాను—ఆ తర్వాత?......

భాస్కరం తను పద్మావతిని ప్రేమించడం తప్పు అని పదే పదే అనుకున్నాడు. అసలు ప్రేమించగలవాడు ప్రేమను విభాయించలేకపోడం బలహీనతా, పిరికితనమా?.....

సురేఖ తనతో రానంది.

నిజమే. తనతో వచ్చి అపవాదు మోయడం కన్నా, పద్మావతిచేత అనరాని మాటలు అనిపించుకోడంకన్నా, సురేఖకు 'జ్వరం' ఎక్కువైనా మంచిదే!

"సురేఖ కెలా ఉంది ఒంట్లో?" జానికమ్మగారు "భాసడి" దగ్గరగా వచ్చింది

"మరోవారం రోజులు రానంది ఇంకా నీర్సం పోలేదు."—ముక్తసరిగా అన్నాడు.

"నీ పెళ్ళి అవ్వాలి అప్పుడూ నాకు చింతలేని మాట—"ఆమె నిట్టూర్చింది: "పోనీ నువ్వు సురేఖ శలవు చీటీ పట్టుకెళ్ళ" అన్నది. కొడుకును పాఠాలు, బడీ మానిపించడం ఇష్టంలేక

"ఊఁ" భాస్కరం పెట్టె తాళం వేశాడు.

"నిజంగా ముకుందమూ, వసంతా కూడా ఈడూ జోడూగా ఉన్నారు - - అలాగే నువ్వూ సురేఖా. . "

"పిన్నీ!. ." పిచ్చివాడిలా కేక వేశాడు భాస్కరం. ఆమె చకితయై అంతలో తేరుకుని "భాసా! భాసా!" అనది గాభరా పడుతూ. కూలబడ్డాడు అక్కడే భాస్కరం.

"నేను సురేఖను పెళ్ళాడలేను పిన్నీ!" అన్నాడు.

"మాట ఇచ్చాను భాసా!" ఆమె భాస్కరం

మొహంలోకి దీనంగా చూస్తూనే కన్నీళ్ళు నింపు కుంది "ఇప్పుడు వాళ్ళు మనల్ని నీచంగా చూడరూ?" అన్నది ప్రొథేయ పూర్వకంగా.

"నేను నీ సవతి కొడుకుని కదా! అలాగే చెప్పు— 'వాడు నన్ను దగా చేశాడు—నన్ను నమ్మించి, తర్వాత నా మాట కాదన్నాడు' అని వాళ్ళకి చెప్పు—నిజంగా నిన్నెవ్వరూ ఏమీ అనలేరు పిన్నీ! ఆ దేవుడు కూడా నిన్నేమీ అనలేడు పిన్నీ!" భాస్కరం ఆవేశంగా అని అటు మొహం తిప్పు కుని అక్కణ్ణుంచి లేచిపోబోయాడు

జానికమ్మ శరీరమంతా దహించుకుపోతున్న ట్లుంది

భాస్కరాన్ని పిచ్చిగా చూసింది వెళ్తున్న వాణ్ణి అలాగే రెండు క్షణాలు చూసి "ఆగు" అని భయంకరమైన కేక వేసింది

అప్పటికే భాస్కరానికి ఉద్రేకం చల్లార్చు కుని నిగ్రహం తెచ్చుకోవాలనే తెలివి వచ్చింది ఆమె కేకతో స్తంభించినట్లు నిలబడిపోయాడు పులి పిల్ల మళ్లీ మేక పిల్లగా ఐపోయాడు

జానికమ్మకు దుఃఖం వెక్కుళ్ళగా వస్తున్నది.

రాక్షసుడా! ....ఇంత కటిక వాడివని తెలిస్తే అనాడే నిన్ను ముక్కలు ముక్కలు . . .."

ఆమె అంతలో మాటలు మింగి "నిన్ను కాదు, కాదు కాదు నిన్ను ఎందుకు? నన్నే ముక్కలు ముక్కలు చేసుకోవాలి నేను నీ నోట ఏమాట రాకూడదని ఇంత కుమిలిపోయానో ఆ మాటే నువ్వు అన్నావు? " ఆమెకు దుఃఖమూ, ఆవేశమూ, ఉక్రోషమూ పెనవేస్తున్నందున భాస్కరం భయపడ్డాడు వచ్చి "పిన్నీ పిన్నీ!" అని పట్టుకోబోయాడు

ఆమెకు భాస్కరం చెయ్యి తగలగానే కోపం విపరీతమైపోయింది

"ఛీ! నన్ను తాకేవో ఛంపేస్తాను... ఛో అవతలికి" అన్నది

భాస్కరం స్పృహతప్పిన ఆమెను మంచం మీదకు తీసుకువెళ్ళే ధైర్యం లేక వణికే చేతులతో వణికే గుండెలతో అక్కడే ఉంచి తలగడ తెచ్చి తలక్రింద పెట్టాడు వసంతను అత్తవారింటికి వాళ్ళు ఉదయమే తీసుకువెళ్లారు. పిల్లలులేరు. సుబ్బారావుగారు లేరు భాస్కరానికి డాక్టర్‌ని పిలవ డానికి జానికమ్మగారి నొక్కర్నీ వదిలి వెళ్ళడానికి ధైర్యంలేదు

48వ పేజీ చూడండి





పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

— చల్లనైనది • సువాసనగలది • నవోత్సాహము కలిగించేది

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ కుటుంబములోని వారందరూ అన్ని కాలములలోను వాడదగిన ఉత్తమమైన టాల్కం పౌడరు. ఎండలు మండుతున్నప్పుడు మృదువైన, ఉపశమనము కలిగించే పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ రోజంతా మిమ్మల్ని సౌఖ్యముగా ఉంచుతుంది. ఉక్కగా ఉన్న వాతావరణములో చెమటను పీల్చే మరియు తేలికైన సువాసనగల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ రోజంతా మిమ్మల్ని సువాసన వెదజల్లుతూ, హాయిగా ఉండేలా ఉంచుతుంది!

నేడే ఒక పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ డబ్బాను కొనండి —ఇప్పుడు ఇది 3 సైజులలో లభిస్తోంది!

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపితము)

JWT-P 1288

నేటి పత్రికా సాహిత్యంలో

స్త్రీ వాక్కు

మన దేశంలో, మన ప్రాంతంలో చదివే అల వాటు బాగా అధికం అవుతోంది. ముద్రణ పద్ధతులు అభివృద్ధి, సాంఘికంగా, ఆర్థికంగా ఏర్పడిన పరిణామాలు దీనికి చాలా తోడ్పడ్డాయి. సుమారు ఒకటిన్నర, రెండు దశాబ్దాల క్రితం పాశ్చాత్య దేశాలలో ఉన్న పరిస్థితి నేడు ఇక్కడ చూడవచ్చునేమో అనిపిస్తుంది—స్త్రీలకు తీరిక సమయం ఎక్కువ అవటంచేత వారిలో పఠనా వ్యాసంగం రోజు రోజుకీ ఎక్కువ అవుతోంది నేడు పుస్తకాల అమ్మకాలే దీనికి నిదర్శనం. ఈ ధోరణి క్రమంగా హెచ్చు అవుతుందనటంలో సందేహంలేదు.

సాహిత్యం కొంతవరకు జీవితానికి ప్రతిబింబం అంటారు. ఎంతో ఉద్బోధకన్నా ఒక కథ ఎక్కువ పని చేస్తుందనటంలో అతిశయోక్తి లేదు. అందు కనే కొన్ని లక్షల మంది (ఇది పెద్ద అతిశయోక్తి కాదనుకుంటాను) చదువుతున్న నేటి పత్రికా సాహిత్యం పరిశీలించ తగినదే

పాశ్చాత్య నాగరికత ప్రభావంవల్ల మనదేశంలో బయలు దేరిన ఉద్యమాలలో స్త్రీ స్వాతంత్ర్యోద్యమం ఒకటి ఈ ఉద్యమంలో ఎందరో సంఘ సంస్కర్తలు, రాజకీయవేత్తలు, మేధావులు, రచయితలు పాల్గొన్నారు ఇంకా పాల్గొంటున్నారనే చెప్పవచ్చు కూడా. ఈ ఉద్యమానికి ప్రతికూలంగా ఉన్నవారూ, అనుకూలంగా ఉన్నవారూ స్త్రైతం కసీనం దాని ప్రస్తావనవల్ల నయినా ఈ ఉద్యమానికి బలం చేకూరుస్తున్నారని అంగీకరించాలి ఉదాసీనంగా ఉన్నవారి సంగతి మనకి అనవసరం! 'కన్యాశుల్కం', 'చెలియలికట్ట' మొదలయిన రచనలలో సమకాలీన సమాజంలో స్త్రీ స్థానానికి సంబంధించిన 'చర్చ' చాలా ఉంది తరువాతి రోజుల్లో బెంగాలీ రచయిత 'శరత్' కథలు, నవలలు తెలుగువారి అభిమానాన్ని బాగా చూరగొన్నాయి. 'శరత్' బెంగాలీలో పెద్ద రచయితగా పేరు పొందిన మాట నిజమే. ఆయనకి స్త్రీల పట్ల విశేషమయిన సానుభూతి ఉన్న మాటా నిజమే. కాని, తెలుగు కథల రచనలకి సంబంధించినంతవరకూ 'శరత్' ప్రభావం అవాంఛనీయమయినదిగానే ఉండినదని చెప్పాలి. ఈ దుష్ప్రభావం సంగతి అలా ఉండనియ్యండి. ఈనాడు మన సమాజంలో స్త్రీల పరిస్థితి ఎలా ఉంది?

ఇంత అభివృద్ధి జరిగినప్పటికీ ఇంకా హీనంగానే ఉందని ఒప్పుకుని తీరాలి. విద్య విషయంలోకాని, వర కట్నాల విషయంలోకాని, ఆర్థిక స్వాతంత్ర్యం విషయంలోకాని వనితాలోకం చాలా కష్టాలకి గురి అవుతూనే ఉంది. కాదని అనేకులు తప్ప వేరెవరూ అనలేరు.

ఈ పరిస్థితులని నేటి రచయితలు తమ కథలలో ప్రతిబింబింప చేస్తున్నారా అనేది ప్రశ్న. ఈ ప్రశ్నకి సమాధానం ఇవ్వటం తేలికకాదు.

ఉత్తరాల శీర్షికకి రాసే వారప్పట్టు, కథ వాస్తవానికి దగ్గరగా ఉంటే పాఠకులలో సంచలనం కలిగించవచ్చు. లేదా వ్యంగ భావాలవల్ల తమ సందేశం తెలుపవచ్చు.

ప్రస్తుతం ప్రచురితం అవుతున్న కథలలో చాలావరకూ ఈ రెండు గుణాలూ లోపిస్తున్నాయని నా అభిప్రాయం!

కథలలో కల్పన అసలే నిజ జీవితానికి సంబంధం లేకుండా పోతోంది. పగటి కలల్లాగ తయారవుతున్నాయి కథలు.

వాస్తవం అన్నాను, వాస్తవాన్ని మరీ అతిశయోక్తితో చిత్రీకరిస్తే వాస్తవం కాస్తా అబద్ధం అయి పూరుకుంటుంది నేడు మన భాషలో వ్రాస్తున్న కథలలో ఎక్కువభాగం నిజాన్ని అసహ్యంగా మార్చి సానుభూతికి సిద్ధంగా ఉన్న చదువరలలో ఒక రకమయిన 'తిరోగమన భావం' ఏర్పరచేవిగా ఉంటున్నాయి. వాటిలో వచ్చే స్త్రీ పాత్రల కష్టాలని నక్కు బాయి కష్టాలు గా మార్చి, అపనమ్మకం, విసుగు పుట్టిస్తూ ఉంటాయి. ఈ పాత్రలు నిత్య జీవితంలో మనం కలుసుకుని ఇష్ట (లేక అయిష్ట) పడగలిగిన వ్యక్తులు కాక కేవలం భావనాశక్తి కట్లు తెంచుకున్న రచయిత(త్రి) అహంభావానికి ఛాయలుగా ఉంటారు.

వాస్తవికంగా లేని ఇటువంటి కథలలో నాయిక లేక ముఖ్య పాత్ర వహించే వ్యక్తి— కొంచెం అమానుష్యంగా ఉండటం పాఠకులు గమనించవచ్చు. ఈ ఒక్క పాత్రకే మాత్రమే నిజాయితీ, మనో దార్ఢ్యం (అతి వినయం!) మొదలయిన గుణాలు ఉంటాయి. పాత్రతో సంబంధం ఉన్న తక్కిన వారంతా బలహీనంగా, నీచ స్వభావాలు కలవారుగా ఉంటారు. ముఖ్య పాత్ర వహించే వ్యక్తి అనవసరంగా, అహ్వానం లేకుండా వారి జీవితాలలో కలగ చేసుకుంటూ ఉంటుంది. చివరికి అందరూ ఆమె ముందు పూర్తిగా అభిమానం చంపుకుని తలవంచే వరకూ రచయిత(త్రి)కి తృప్తి కలగదు. (భర్త విషయంలో ఇది మరీ నిజం)

ఇక్కడ ఒకటి మాత్రం ఒప్పుకోవాలి. అసలు కథలు అల్లే శక్తి, పాఠకులలో చదవాలని ఆసక్తి కలిగించే శక్తి ఉండటం వల్లనే కొంతెం గాఢంగా అనుశీలించాలనే అభిలాష కూడా ఉంటుంది! అంతే గాని, వ్రాసే వారంతరూ అసలే చదువ తగని వారని కాదు!

అసహజంగా ఉండే మరోక రకం రచనలు కూడా ఉన్నాయి. ఇవి మరీ సినిమా కలల వంటివి వీటి సంగతి మనకి అనవసరం. అయినా సినిమా ప్రసక్తి వచ్చింది కాబట్టి కథల పైన చలన చిత్రాల ప్రభావం ఎటువంటిదో ఆలోచిస్తే విచిత్రంగానే ఉంటుంది. చాలాగయిదు తెలుగు సినిమాలు చూసి, పత్రికలలో కొన్ని కథలు చదివితే, పోలికలు వెంటనే తెలిసిపోతాయి! నవ్వు పుట్టించే సంభాషణలు, భార్యలు, భర్తల కాళ్ళమీద పడటం (అతి జుగుప్సాకరమయిన ఘట్టాలు. ప్రభుత్వంవారు వీటిని నిషేధించాలి) తలుపు లోకోడలు ఛాయను మించిన అవతల వారి మాటలు దొంగతనంగా— అనాలోచితంగా అని అంటారు— వినటం, చిన్నప్పుడు తప్పిపోయిన బావ, లేక మరది కలుసుకోవటం వగైరా .... తెరమీద మనకి చూపించే ఈ అమానుష కథా నాయికలు పుస్తకాలు కూడా ప్రవేశిస్తున్నారు కాని వీరి ఆకర్షణ ఏమిటో చెప్పటం కష్టం. నిజ జీవితంలో కొంచెం కష్టపడేవారు వీరిని చూసి తామూ చాలా పరోక్ష బాధలకి లోనవుతున్నారని సంతృప్తి చెందవచ్చు. ఎంత కాదన్నా సంఘంలో ఆడవారి స్థానం హీనమయినదే కదా అని మగవారు (వారికి తెలియకుండానే!) సంతోషించవచ్చు. ఏది ఎలా ఉన్నా ఇది చాలా హానికరమయిన ధోరణి.

ఇంతదాకా నేను వ్రాసినదాన్నిబట్టి మంచి కథలే పడటం లేదనికాని, స్త్రీ పాత్రలన్నీ అసహజంగా చిత్రీకరిస్తున్నారనికాని అర్థంకాదు. ప్రచురణ అయ్యే వాటిలో ఎక్కువభాగం ఈ వాలకాలు కలవిగా ఉన్నాయని నా అభిప్రాయం.

పతితగా కథ స్త్రీ వ్రాసినదా, పురుషుడు వ్రాసినదా అని రచయిత(త్రి) పేరు చూడకుండా చెప్పటం కష్టం. కాని మొత్తానికి అని పించేది: పాఠకులలో సానుభూతి కలిగించే పాత్రని సృష్టించేవారు మగ రచయితలలోనే అధికంగా ఉన్నారని.

వ్యంగ్య రచన చాలా తక్కువగానే ఉంటోంది. హాస్యం ద్వారా 'కథనరస పోషణ' చెయ్యగలిగిన రచయితలు మనలో లేరనిపిస్తుంది. నాకు తెలిసినంతవరకూ 'కన్యాశుల్కం' తర్వాత తెలుగులో హాస్యం ద్వారా న్యాయా న్యాయ విచక్షణను పెంపొందించే రచన రాలేదు.

ఈ వ్యాసం ముగించేముందు నేను చెప్పుకో వలసినది: (1) మొత్తంమీద నేను పత్రికలలో పడే కథలలో కనిపించే ధోరణి గురించి మాత్రమే స్థూలంగా చెప్పాను. (2) కొందరు రచయిత(త్రు)లు శ్రేష్ఠమయిన కథలు, నవలలు వ్రాస్తూనే ఉన్నారు (3) పరిపక్వం చెందని మనస్తత్వాలుకల రచయిత(త్రు)ల అహంభావాల విజృంభణవల్లనే అవాంఛనీయమయిన ధోరణులు కనిపిస్తున్నాయి కాబట్టి, సమాజంలో నిజమయిన సంస్కరణ జరిగినప్పుడే ఇది సాహిత్యంలో ప్రతిబింబించగలదు.

రామవరపు సత్యవతి ★

రైలు దిగుతూనే ప్లాటుఫారమంతా గాలించి చూశాడు శంకరం. సూటుకేసు నేలమీదుంచి జేబురుమాలతో ముఖం తుడుచుకున్నాడు. మళ్లా ఓ మాటు ప్లాటుఫారం చివరివరకు చూపు నిలిపాడు. తనకు కావలసినవాడు ఇంకా రానేలేదు.

తనొస్తున్న విషయం తెలిసి వాడు సరాసరి సామర్లకోట స్టేషన్‌కే వస్తాడని అనుకున్నాడు. సామర్లకోటలో డూప్లికేట్ కదిలేంతవరకూ అతని గురించి ఎదురు చూశాడు. అప్పటిగ్గాడా రాకపోడంతో ఏకాఏకిని కాకినాడ స్టేషన్‌లోనే రిసీవు చేసుకుంటాడేమోనని తలిచాడు. అలాంటిది ఇక్కడ గూడా ఏగనామం పెట్టేసట్టుంటే, అతనికి కాస్త దిగులనిపించింది.

ఇంతకుమునుపు శంకరం కాకినాడ రాలేదు. కాకినాడ గురించి అతనికి బొత్తిగా తెలీదు. ఇప్పుడు రంగారావ్ ఇల్లుకోసం వెదకాలి కాబోలు. జేబులో ఉన్న రంగారావ్ అడ్రస్ తీశాడు. చదువుకున్నాడు. అయితే—అంతమాత్రాన అతని ఇల్లు కనుక్కోడం సులభమైన పనా?

శంకరానికి చిరాకు కలిగింది. ఏడవాలని గూడా అనిపించింది. తనకి దగ్గర్లో ఉన్న బల్లమీద కూర్చుండిపోయాడు.

ఇలాటి సమయాల్లోనే 'సిగరెట్టు' మంచి పని చేస్తుంది. అది చక్కటి మందు. సిగరెట్టు ముట్టించి పొగ వదిలాడు.

కాకినాడ టవున్ స్టేషన్లో ఆగిన రైలు, పోర్టు స్టేషన్‌కి కదిలింది. ప్లాటుఫారంమీద నున్న జనం ఒక్కరొక్కరే బయటికి వెళ్ళిపోతున్నారు. కాసేపటికి ప్లాటుఫారమంతా ఖాళీ అయింది. తనొక్కడే బిక్కు బిక్కుమంటూ దిగులుగా కూర్చుండిపోయాడు.

అసలు రంగారావ్ ఉద్దేశ్య మేమిటి? ఈ కొత్త వూళ్లో 'నీ ఇబ్బందేదో నువ్వు పడవోయ్ భగవాన్లు', అనడం ఏమైనా ధర్మమా? రమ్మని ఆహ్వానం పంపి, తీరా వచ్చిన తర్వాత తన ఖర్మకి తన వొదిలేయడం భావ్యమా?

రంగారావ్ తనెదుటలేడుగానీ, ఉంటే మీద పడి కొట్టేయాలన్నంత కోపం వచ్చింది శంకరానికి.

మరో అయిదు నిమిషాలు ఎదురు చూశాడు. అప్పటి గ్గాడా రంగారావ్ రాలేదు. నిరాశ చెందాడు. టిక్కట్టు కలెక్టరుకి టిక్కెట్టిచ్చి స్టేషన్ బయట పడ్డాడు.

'హల్లో' ఒకానొక పాలి కేకతోపాటు, తన ముందు ఒక యువకుడూ, ఒక యువతీ వచ్చి నిలబడ్డారు—అప్పుడే స్వర్గంనుంచి తనని కాపాడ గలిగిగామా భూమ్మీదికి దిగిన దేవతా మూర్తుల్లా.

వాళ్లిద్దర్నీ చూసిన తర్వాత శంకరం ఆనందించాడు. ఆ క్షణంలో ఏం మాటాడాలో గూడా తోచిందికాదు.

"హారీరా బ్రదర్" అన్నాడు రంగారావ్,





మొదటి బహుమతి పొందిన నవల
ఆదివిష్ణు

మనిషి - మిథ్య

"ఏడిశావ్‌లే పెద్ద" ఏమనాలో తెలీకా, రంగారావ్ పక్కన నుంచున్న యువతి, ఏమంటే ఏమనుకుంటుందోనన్న భయంచేత ఈ ఒక్క ముక్కతో తన కసినంతా తీర్చుకున్నాడు శంకరం.

"ఏం చేస్తాను బ్రదర్! రైనొచ్చే టైమయింది. త్వరగా తెములు మరి అని ప్రాధేయపడినా వినిపించుకుందా మా రాణిగారు. సింగారమంతా పూర్తయ్యేసరికి ఈవేళయింది. ఇంకా నయం ఏ అపూర్వశక్తి దయతలచి ఇంత పని చేయించిందోగాని లేకపోతే, ఒక్క చీర సింగారించుకోవటానికే ఒక పూట తీసుకునేది. ఆడాళ్లంతే! మనం వాళ్లని దెప్ప రాదు మరి"

శంకరం ఏమీ మాటాడలేదు.

"నిన్ను చూట్టంతో, తప్పనిసరిగా పాటించవలసిన కొన్ని నిబంధనలని మరిచిపోయాను. మొదటిది—కొత్తవారిని పరిచయం చేయుట. ఈవిడ నా అర్ధాంగి శ్రీమతి సుజాత. సింపుల్‌గా సుజి. వీడు శంకర్రావ్ అనబడే శంకరం" అని పరిచయం చేశాడు రంగారావ్.

సుజాత అందంగా నమస్కారం చేసింది. శంకరం ప్రతి నమస్కారం చేశాడు.

"రైళ్లు ఇంత టంఛన్‌గా వస్తాయని తెలుస్తే గంట ముందే వచ్చి ఇక్కడ మీ కోసం ఎదురు చూసే వాళ్లం"— సుజాత అన్నది.

"కరెక్ట్"—అన్నాడు రంగారావ్.

"నా అదృష్టంకొద్దీ ఇప్పటికైనా వచ్చారు. అది చాలు. లేకపోతే ఈ తెలీని వూళ్లో పిచ్చికుక్కలా రోడ్లంట తిరిగే అవస్థ తప్పని సరై ఉండేది. రక్షించారు"

"కరెక్ట్" మళ్లీ అన్నాడు రంగారావ్.

"నాట్ కరెక్ట్" మాట నంది పుచ్చుకున్నది సుజాత.

వాళ్లిదరి వరసా గుడ్లప్పగించి చూస్తూ నిలబడ్డాడు శంకరం.

"గాంధీనగరం రిక్షా చేయించుకుని, గాంధీ బొమ్మ దగ్గర దిగి, చుట్టూ చూస్తే చాలు ఆ పక్కనేఉన్న మా ఇంటి ప్రహారీగోడమీద మావారి నేమ్ ప్లేట్ కొట్టొచ్చినట్టు కనుపిస్తుంది. కాబట్టి మా ఇల్లు అంటు తెలుసుకోడానికి ఒక క్షణం చాలు. ఏమంటారు?" అన్నది సుజాత.

"కరెక్ట్" అన్నాడు శంకరం.

ముగ్గురూ నవ్వేశారు.

"చూశావా సుజీ! శంకరం చాలా కలుపుగోలు మనిషి"

"తెలుస్తూనే ఉంది. పోతే—తర్వాత కార్యక్రమం ఆలోచించండి మరి" అన్నది సుజాత.

"దాన్నే ఇంగ్లీషులో నెక్స్ట ప్రోగ్రామ్ ఆవ్ ది అయిటమంటారు" అన్నాడు రంగారావ్.

"మీకూ మీ ఇంగ్లీషుకీ ఒక నమస్కారంగాని, ముందు ఇంటికి రిక్షాలు మాటాడిరండి" అన్నది సుజాత.

రిక్షాలు మాటాడుకున్నారు.

ఇంటి కొచ్చేసరికి ఎనిమి దయ్యింది. సుజాత చెప్పినట్టు ఈ ఇంటిని కనుక్కోవడం అనుకున్నంత ప్రళయమేమీకాదు. ఎవర్నీ వాకబు చెయ్యకుండానే తిన్నగా వచ్చేయువచ్చు. డాబా—ముందు కొన్ని భాగం

మంగుళూరు పెంకుతో వేసారు. చుట్టూ ముచ్చటైన కాంపౌండు.

"మా ఆవిడకి క్రోటన్సంటె చాలా ఇష్టం. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కాంపౌండు నిండా క్రోటన్సు నాటించింది. చూడరాదూ—దీనివల్ల మా ఇంటికి ఎంత ఆకర్షణ వచ్చిందో" రంగారావ్ అన్నాడు.

అవునన్నట్టు తలూపాడు శంకరం.

"పాపం.....రాత్రంతా ప్రయాణం చేశావ్. రైల్లో ఏం నిద్ర పట్టిందో ఏమో? సుజీ...... వెంటనే మా వాడి స్నానానికి అన్నీ అమర్చిపెట్టేయాలి మరి. క్విక్."

"అలాగే" ఇంటి తాళం తీసి లేడిలా పరుగెత్తింది సుజాత.

ఆ దంపతుల్ని చూస్తుంటే అమితానందంగా ఉన్నది. శంకరానికి. రంగారావ్‌తోపాటు ఇంట్లోకి అడుగుపెట్టాడు. ఆ ఇల్లు ఒక పెద్ద సంసారానికి సరిపోయేలా ఉంది. ఇంట్లో అవసరమైన ప్రతి వస్తువూ అద్దంలా అమర్చిపెట్టారు.

"నిన్ను తలుచుకున్నప్పుడల్లా ఒకే ఆశ్చర్యంగా ఉంటుంది శంకరం. ఏమని అడుగుతావేమో..... కాలేజీ దాటిన తర్వాత నువ్వు బ్రహ్మాండంగా మారిపోయావు."

నవ్వి వూరుకున్నాడు శంకరం. మిత్రులిద్దరూ సోఫాల్లో కూర్చున్నారు.

"బుద్ధావతారంలా, ముందు బెంచీల్లో కూర్చుని శ్రద్ధగా పాఠాలు వినేవాడివి. ఒకడి జోలికి పోయేవాడివికావు" ఇందాకటి పరామర్శ ఇంకా సాగిస్తూనే ఉన్నాడు రంగారావ్.

"అయితే ఇంతకీ ఏమంటావ్?" అన్నాడు శంకరం.

"ఇప్పుడు కథలు రాస్తూ మంచి కథకుడవనే పేరు సంపాయించావ్. ఊరూరా నీ పేరు అట్టుడికినట్టు—"

"ప్లీజ్" అన్నాడు శంకరం.

"సాక్ష్యం కావాలిస్తే మా ఆఫీసులో నీ వివరాలు అడగనివారు మచ్చుకి ఒక్కడు లేడు. 'ఆయనెలా ఉంటారూ, ఎంత వయస్సూ, ఎప్పుడైనా వస్తే ఒకసారి చూపించరూ' అని నన్ను లక్ష ప్రశ్నలు వేస్తారు. ఆఫ్‌కోర్స్—దీని ద్వారామనం గూడా పదిమంది నోళ్లల్లో పడుతున్న మాట వాస్తవ మనుకో."

ఇది వినగానే శంకరానికి సిగ్గులాటిది కలిగి, చాలా ఇబ్బంది పెడుతున్నది. రంగారావ్ మొహం చూడటానికే భయంగా ఉందేమిటి?

"అంతెందుకు? నీ కథలంటే సుజీకి విపరీతమైన ఇష్టం. నా విషయం అడుగుతే—చెప్పద్దూ మనకీ కథలూ గిథలూ నచ్చవ్. అలాంటిది నీ కథ పడినప్పుడల్లా పాపం—ప్రాధేయపడి నా చేత చదివిస్తుంది సుజీ. మరొక సంగతిరా శంకరం, ఈ రోజుల్లో మగవాళ్లకంటే ఆడవాళ్ళే పత్రికలు ఎక్కువగా చదువుతున్నారు"

"ఆకలిగా ఉంది. తినడానికేదైనా ఉంటే చూద్దూ" అన్నాడు శంకరం, టాపిక్ మార్చేయాలన్న సత్యాకల్పంకొద్దీ.

"ఛవ్......వెధవాకలీ నువ్వూను. అబ్బాయ్! ఆకలి విషయంలో నువ్వు మునుపటి శంకరానివే సుమా! ముందు స్నానం చెయ్యాలి. ఆ తర్వాత ఆకలి బాబోయ్ అనాలి. ఒక్క క్షణం.....ఇప్పుడే వస్తానండు" అంటూ అతని వెంట గదిలోకి వెళ్లాడు.

శంకరం గాలి పీల్చుకున్నాడు.

తన మాదిరి చాలా మంది గ్రాడ్యుయేట్లున్నారు, యువకులూ ఉన్నారు, తనలో ఉన్న చాలా గుణాలు చాలా మందిలోనూ ఉన్నాయి. అయితే—ఈ కథలు రాయడమనే క్వాలిఫికేషన్ తనలాటి చాలా మందికి లేదు.

ఈ ప్రత్యేకతపట్ల ఇంత గౌరవం ఇంత ఆదరణా! శంకరం కొద్దిగా సంతోషించాడు.

"స్నానానికి నీళ్లు సిద్ధంగా ఉన్నాయి. నిదే ఆలస్యం" అన్నాడు రంగారావ్ టవలూ సబ్బూ తీసుకుని దొడ్లోకి వెడుతూ.

స్నానం ముగించి వచ్చిన తర్వాత వేడి వేడి ఉప్మా తన ముందు పెట్టింది సుజాత.

"జీడి పప్పు జోరుగా వేసి చేసిన ఉప్మా అంటే మీకు చాలా ఇష్టమని మా వారు చెప్పారు. పచ్చి మిరపకాయలు—"

"జాస్తిగా తగిలించాలని గూడా చెప్పి ఉంటాడమకోండి. ఇప్పటిదా మా స్నేహం—ఎనిమిదేళ్ల నుంచీ అంటి పెట్టుకుని తిరిగాం."

"ఆకలిగా ఉందని చెప్పి మాటల్లోకి దిగా వేమిటోయ్. ముందు ఆ పని కానివ్వు. చల్లారిపోతుందవతల" అన్నాడు రంగారావ్.

మిత్రులిద్దరూ టిఫిన్ పూర్తి చేశారు. కాఫీ తెచ్చేందుకు వంట గదిలోకి వెళ్లింది సుజాత.

"టిఫిన్ బ్రహ్మాండంగా ఉంది"

"మా ఆవిడ తరఫున, నీ అభినందవని సగర్వంగా స్వీకరిస్తున్నా"

"నువ్వు చాలా అదృష్టవంతుడివిరా రంగా. ఆవిడ చేతిలో అమృతముంది"

"అవునట. అలా అని ఆవిడ అంటుంది. పైగా నన్ను గూడా అనమని బలవంతం చేస్తుంది"

"పాపం. అలాగాండీ" అంటూ సుజాత వొచ్చింది.

సుజాతని చూడగానే మాట మార్చాడు రంగారావ్.

"ఏ మాట కా మాటే—నువ్వన్నట్టు సుజీ చేతిలో అమృతముంది. అందుకే, నేనింత ఆరోగ్యంగా పుష్టిగా ఉన్నాను."

"వట్టి గాలిపటపు మాటలు" ఇద్దరికీ కాఫీ ఇస్తూ మొహం చిట్లించుకుంటో అన్నది సుజాత.

"ఒక విషయం చెప్తా వినబ్బాయ్! ఆడవాళ్లని సాక్షాత్తు వాళ్లముందు భస్తే మెచ్చుకోరాదు. మెచ్చుకున్నామో, మన ఖర్మ కాలిందన్నమాటే. ఆ......"

"అందుకని ఎప్పటి కయ్యేది అన్నట్టు మాటలు మార్చి బుద్ధిమంతులనిపించుకోవడం మగవాడికి మంచిదంటారు" అన్నది రోషంగా.

"అది కళ. ఒక ఆర్టు అంటాను. నిజానికి మాట మార్చడం చాత కాకపోతే, అయ్య బాబో—నిలువునా ముంచెయ్యరూ మీ ఆడవాళ్లు. నువ్వు చెప్పరా అబ్బీ! నిజమా కాదా!" అన్నాడు రంగారావ్.

"నీ అంత పరిశీలనా శక్తి నా కింకా అలవాటు పడలేదు" అన్నాడు శంకరం.

"మరన్ని కథ లెలా రాశావోయ్?"

"అవన్నీ కథలోయ్!"

"మహబాగా అంటించారు" అన్నది సుజాత.



"మూడు నయాపైసలు పందెం... ఆ వెళ్ళేది అమ్మాయి అంటా!"

"కాదు......అబ్బాయి......"

మనిషి - మిథ్య

"నో......నాకు బొత్తిగా అందలేదు. కాబట్టి తగ్గిపోడం మంచిది" అంటూ గడగడా కాఫీ తాగేశాడు రంగారావ్. కాళీ కప్పుల్ని తీసుకు వెళ్ళింది సుజాత. వచ్చే నవ్వుని ఆపుకుంటూ.

మిత్రులిద్దరూ సిగరెట్లు ముట్టించారు.

"రేపో ఎల్లుండో నీ సంగతి మా ఆఫీసుకి గుర్తు చేస్తాను" అన్నాడు రంగారావ్.

"వాయిదా వేస్తున్నా వేమిటి?"

"అది పద్ధతి. వారం రోజుల క్రితం నీ సంగతి చెప్పాను. పిలిపించమన్నాడు. రేపొస్తున్నాడని నిన్న చెప్పాను. ఆల్ రైట్ రమ్మను— తప్పకుండా సాయం చేస్తా నన్నాడు. ఇప్పుడేమో వచ్చాడని చెప్తాను. ఏమైనా నీకు ఉద్యోగం వేయించే బాధ్యత వాది. సరేనా?"

"ఆ ఆశతోనే ఇంత దూరం వచ్చాను."

రంగారావ్ అతని భుజాన్ని తట్టాడు.

"నువ్వేమీ వర్రీ అవ్వద్దు. అంతా నాకు వదిలి పెట్టు. చక్రం తిప్పే వంతు నాది"

"చాలా థాంక్స్"

"ఊ......మరి. నేను ఆఫీసు కెళ్ళాలి. మధ్యాహ్నం భోజనానికి వస్తానో రానో చెప్పలేను. సాయంత్రం మనమంతా కలిసి సినిమాకెడదాం. బై ది బై— నిన్ను చూడాలని మా వాళ్ళు చాలా మంది తొందరపడుతున్నారు. వాళ్ళందర్నీ థియేటర్‌కి తిన్నగా వచ్చేయమని చెప్తాను"

"వద్దు. నీ పుణ్యమా ఇది. హఠాత్తుగా నన్ను ఇరకాటంలో తోసేయకు. వాళ్ళందరితో ఎలా మాట్లాడాలో నాకు సరిగ్గా తెలీదు. కాబట్టి మరోనా డెప్పుడైనా పరిచయం చేద్దువుగాని"

"ఎందు కింత సిగ్గు?"

"నాలుగు రోజులు గడవనివ్వు"

"వెధవ మోడస్టీ నువ్వూను. సరే..... ఇక రెస్టు తీసుకో. సుజీ" సుజాతను పిలిచాడు రంగారావ్. ఆమె వచ్చిన తర్వాత అన్నాడు.

"మా వాడు ఒళ్ళు మరిచి నిద్ర పోవడంలో అఖండుడు. మధ్యాహ్నం భోజనానికి మాత్రం లేపు."

"మీరు రారా ఏమిటి?"

"చెప్పలేను. వీడి కడుపు మాత్రం మాడ్చకు. మరి వస్తా. వస్తారా శంకరం" అంటూ అతను సైకిలు కిందికి దించుకుని వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిన తర్వాత సుజాత అన్నది.

"బండెడు చాకిరీ ఈయనగా రొక్కరే చూచుకోవాలిట. వాళ్ళాఫీసరుకి యీాయనంటే మంచి గురీ నమ్మకమూను. ఏది జరిగినా, యీాయన చేతి మీదుగానే జరగాలిట."

"అదృష్టవంతుడు."

"ఏమదృష్టమో లెండి. వేళకి ఇంటిపట్టున ఉండరుగదా. సరే......మీరింక నిద్రపొండి."

సుజాత శంకరానికి గది చూపించింది. అతను గదిలోకి వెళ్ళిపోయాడు. సుజాత వీధి తలుపు వేసి వచ్చింది. వంట ప్రయత్నంలో మునిగిపోయింది.

దాదాపు వంటి గంటకి సుజాత శంకరాన్ని లేపటానికి అతని గదిలోకి వెళ్ళింది. అతను ఒళ్ళు మరిచి నిద్ర పోతున్నాడు. హోల్డాలు మీద నుండి నేలమీదకి జరిగి, కేవలం వట్టి నేలమీదే పడుకున్నాడు. సుజాత నవ్వుకుంది. పాపం— నిద్ర కెంత మొహం వాచి ఉన్నాడో ఏమో!

"శంకరంగారూ!"

శంకరానికి ఆవిడ పిలుపు వినిపించలేదు. మరో సారి పిలిచింది. అప్పటికీ అతనికి మెలుకువ రాలేదు. సుజాత తలుపుని రెండు మూడు మాట్లు తట్టి గట్టిగా పిలిచింది.

శంకరం ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు. తను హోల్డాలు వదిలి కింద పడుకోడం చూచి సిగ్గుపడ్డాడు. గబగబా లేచి నిలబడి టవల్తో మొహం తుడుచుకున్నాడు.

"దొడ్లో నీళ్ళున్నాయి. మొహం కడుక్కోండి. భోజనం వడ్డిస్తాను" అన్నది సుజాత.

"రంగారావ్ రాలేదాండీ?"

"ఇంక రానట్టే."

శంకరం దొడ్లోకి వెళ్ళేడు. కాళ్ళూ, చేతులూ కడుక్కున్నాడు. సుజాత వడ్డించింది. మొహమాటం లేకుండా భోజనం చెయ్యమని చెప్పింది.

తన పట్ల ఆమె చూపుతున్న ఆత్మీయతకు కరిగిపోయాడు శంకరం. రంగారావ్‌కి తనమీద అభిమాన ముందంటే దానికి ఎనిమిదేళ్ల తమ స్నేహం కారణం. సుజాత నిదే మొదటిసారిగా చూశాడు కానీ — ఈ ఆదరణని గమనిస్తూంటే సుజాత కొత్త మనిషిలా లేదు.

'రంగారావ్ అదృష్టవంతుడు' అని మళ్లీ అను కున్నాడు శంకరం.

భోజనం ముగిసిన తర్వాత వక్కపొడి డబ్బీ చేతి కిస్తూ అన్నది.

"వంటలు సరిగ్గా కుదిరాయో లేదో"

"చాలా బాగా చేశారు"

"మీరు మొహ మాటస్తులు"

"నిజం. మీరు చాలా చక్కగా వంట చెయ్య గలరు. చదువుకున్న ఆడవాళ్లకి వంట పని చాత కాదనే వదంతి మిమ్మల్ని చూస్తుంటే నిజం కాదని పిస్తుంది."

"థాంక్స్. అభ్యంతరం లేకపోతే, ఒక్క అయిదు నిమిషాలుపాటు హాల్లో కూర్చోండి. ఈలోగా నేనూ భోంచేసి వస్తాను. కాసేపు పిచ్చాపాటీ మాట్లాడుకోవచ్చు. ఏమంటారు."

"అలాగే"

శంకరం హాల్లో ఉన్న పేము కుర్చీలో కూర్చుని రంగారావ్ దంపతుల గురించి ఆలోచిస్తున్నాడు. పోయిన జన్మలో కొంత పుణ్యం చేసుకుంటేనే తప్ప, రంగారావ్‌లాటి స్నేహితుడు తనకీ, సుజాత లాటి అర్ధాంగి రంగారావ్‌కీ లభించదు.

శంకరానికి అన్నా, చెల్లెలూ గుర్తు కొచ్చేరు. తను క్షేమంగా చేరాడో లేదోనని వాళ్ళు ఆందోళన పడుతుంటారు. శంకరం తన గదిలోకివచ్చి సూటుకేసులోంచి కార్డు తీశాడు. తను క్షేమంగా చేరినట్లు తండ్రికి ఉత్తరం రాశాడు.

సుజాత వచ్చింది.

"ఎవరికీ ఉత్తరం రాశారు?" అన్నది తన ముందున్న కుర్చీలో కూర్చుంటూ.

"నాన్నకి."

"ఏమని"

"క్షేమంగా చేరాను—అమూల్యమైన ఆతిథ్యం లభించిందీ అని"

రెండు క్షణాలు గడిచిన తర్వాత సుజాత అడిగింది.

"ఈమధ్యే కొత్త రచన లేమైనా చేశారా?"

"లేదండి. ఉద్యోగాన్వేషణలో తప్పనిసరిగా కథలు రాయడం మానుకోవలసి వచ్చింది."

"కథలు రాయడం ఒక గిఫ్ట్ అంటారు మావారు. కాదూ—కృషి చేస్తే మనమూ రాయ కలుగుతా మంటాను నేను."

"నిజమండీ! ఆసక్తీ, సంకల్పమూ రెండూ ఉండి కాస్త వూహించి కథలల్లగల నేర్పుంటే చాలు. మంచి కథలు రాయడం పెద్ద బ్రహ్మ విద్యేమీ కాదు."

"అంటే మీ ఉద్దేశ్యం — రాసే కథలన్నీ వూహించి—"

"అనికాదు. వాస్తవాలని యథాతథంగా కథలో ఇరికించామనుకోండి. దాన్లో పట్టు ఉండక పోవచ్చును. అలాంటప్పుడు రంగులు దిద్దవలసిన అవసరం తప్పనిసరై నెత్తిమీద కూర్చుంటుంది."

"మీ కథలు గురించి మీ అభిప్రాయం ఏమిటి?

"బలే ప్రశ్న. పరీక్ష కెళ్ళిన విద్యార్థికి, వాడి పేపరు వాడి కిచ్చి మార్కు లేసుకోమంటే—వాడెలాగూ తక్కువ మార్కులు వేసుకోడుగదూ. అయినా ఇప్పు డీ విషయా లెందుకు లెండి. కాకినాడ కబుర్లేమైనా చెబుదురూ!"

"కాకినాడ అను పట్టణము కడు అందమైనది. సముద్రమునకు అతి సమీపమున కలదు. ఆరోగ్యమునకూ, ఆనందమునకూ ఇక్కడ కొదువలేదు. అటు వ్యాపార వ్యవహారములనేమి ఇటు సదుపాయ సౌకర్యములకేమి పేరొందిన పట్టణము కాకినాడ. చాలాండి" అని కిలకిలా నవ్వేసింది సుజాత.

శంకరమూ నవ్వేడు.

"మా వాడిలా హాస్య ప్రియులే మీరు."

"ఒకే పడవలో ప్రయాణం చేస్తున్నాం గదండీ మరి. ఇంక కబుర్లు చాలు. మళ్ళీ మూడు గంటలకి మిమ్మల్ని టీ కోసం పిలుస్తాను" అని ఆమె వెళ్ళిపోయింది.

షర్టు వేసుకుని అలా రోడ్డుమీదకి వెళ్ళేడు శంకరం. దగ్గర్లోవున్న పోస్టు బాక్సులో ఉత్తరం వేసి, బడ్డీకొట్లో సిగరెట్లు కొనుక్కుని ఇంటికివచ్చేడు.

మూడున్నర ప్రాంతాల్లో సుజాత కాఫీ తయారు చేసి తీసుకొచ్చింది. కాఫీ తాగుతూ ఆమె తన గురించి చెప్పుకుంది.

"కొవ్వూర్లో అమ్మా నాన్న ఉన్నారు. ఆ వూర్లోనే సొంత భూమీ సొంత ఇల్లూ ఉన్నాయి. ఇద్దరన్నయ్యలు. ఒకడు డాక్టరు. రెండోవాడు ప్లీడరు. ఇద్దరూ కొవ్వూర్లోనే ఉన్నారు. వదినలు గూడా చాలా మంచివారు. వాళ్ళవల్ల మా ఇంట్లో కలతలంటూ రావేరావు. మాలో బాగా కలిసిపోయారు. వదిన లిద్దర్నీ అమ్మా నాన్న ప్రాణ ప్రదంగా చూసుకుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే మా ఇల్లు స్వర్గం" అన్నది సుజాత నవ్వుతూ.

"మీరు చెప్తున్నది వింటూంటే నాకూ అలాగే అనిపిస్తుంది" అన్నాడు శంకరం.

"నా విషయం ఆలోచిస్తే—చిన్నప్పట్నుంచీ అల్లారుముద్దుగా పెరిగాను. మా ఇంట్లో ఆడపిల్లనంటూ నే నొక్కర్తెనే అవడం మూలంగా వాళ్ళు అలా పెంచారు. ఇంత వయస్సు వచ్చినా నేను వాళ్ళందరి ముందూ ఇంకా పసిపిల్లనే! నా మాట నెవరూ కాదనరు. నేను వాళ్ళ మాట కెదురు చెప్పినా ఇదేమిటని మందలించరు. ఏ మాటంటే నే నెక్కడ బాధ పడిపోతానో అని వాళ్ళ భయం" కాసేపు మవునంగా ఉండి మళ్ళీ అన్నది "నా అదృష్టంకొద్దీ— పెళ్ళయినా సుఖాన్నే అనుభవిస్తున్నాను. వారు చాలా మంచివారు" టేపాయ్‌మీద నున్న గుడ్డని సవరిస్తో అన్నది.

చివరికి శంకరం అన్నాడు.

"మీలాటివారు చాలా కొద్దిమంది ఉంటారు."

సుజాత అతని మాట విని చిన్నగా నవ్వింది. తర్వాత తన కాలేజీ చదువు గురించీ, క్లాసు విద్యార్థుల గురించీ, వాళ్ళ అల్లరుల గురించీ చెప్పింది తనతోపాటు చదువుకుని, ఇప్పుడు పైకొచ్చిన కొందరి వ్యక్తుల అదృష్టం గురించీ చెప్పింది.

దాదాపు అయిదు గంటలకి రంగారావ్ వచ్చాడు శంకరం పక్కన కూర్చుంటూ—

"సారీరా బ్రదర్—మధ్యాహ్నం ఇంటికొచ్చి నీతో పాటు భోంచేయడానికి నోచుకోలేక పోయాను"

"సుజాతగారి ఆతిధ్యం నువ్వు దగ్గర లేవనే వెలితిని పూర్తి చేసింది."

రంగారావ్ సుజాత వైపు నవ్వుతూ చూశాడు.

"నాకు తెలుసు. సుజీతో మాటాడుతూ కూర్చుంటే గంటలు నిమిషాల్లా దొర్లుకు పోతాయ్.

రెండు బొద్దింకలు కలుసుకున్నాయి. "మా ఇంట్లో వాళ్ళు తమ వంటగదిని బాగా చేయించారు. శుభ్రమయిన వాష్ బేసిన్, నేలంతా మొసాయిక్, గోడలన్నీ కొత్తరంగు, తూము మీద కొత్త జల్లెడ..." అని చెప్పుకుపోయింది మొదటి బొ.

రెండవ బొద్దింక అరిచింది: "ఇంకాపు! భోజనంచేస్తున్న ప్పుడీ వెధవ కబుర్లు చెబితే ఎలా?"

ఎ. కె. (గుంటూరు)

నువ్వేమీ కథకుడివి, సుజీకి కథలంటె ఇష్టం ఇద్దరూ 'ఒకే' విషయంపైన మాట్లాడుకోడానికి ఉంటు లోక కల్పయ్యాయి కాబట్టే విసుగనిపించదు. పైగా—ఒక రహస్యమోయ్ శంకరం" రహస్యం చెప్పబోతున్నట్టే అన్నాడు.

"సుజీ ఈ మధ్య......"

"చాల్లే వూరుకోండి" అన్నది సుజాత.

"పర్వాలేదు లేస్తూ. నువ్వొక మహా రచయిత్రివని మా వాడికి చెప్పడం లేదులే. అసలు సంగతేమిటంటే...."

"మీరు నమ్మకండి శంకరంగారూ......ఆయన చెప్పేవన్నీ అబద్ధాలు" అనేసి రంగారావ్‌కి కాఫీ తెచ్చేందుకు లోపలి కెళ్ళింది.

రంగారావ్ నవ్వేస్తూ అన్నాడు.

"మా సుజీ ఒక చిన్న కథ రాసి, ఒక పెద్ద పత్రికకి పంపిందిరా. పంపిన తర్వాత పోస్టుకోసం రోజూ ఎదురు చూసేది. వారం వారం పత్రిక వచ్చే వేళకి వీధి గుమ్మం దగ్గర నిలబడి పత్రికలమ్మే కుర్రాడికోసం వెయ్యి కళ్ళు పెట్టుకు ఎదురు చూసేది. నాలుగు వారాలు గడిచాయి. ఈవిడగారు ఏ స్థితి కొచ్చారంటే రాత్రి పూట కథ కోసం కలవరింతలు గూడా ప్రారంభించారు పాపం. నరేనయ్యా—ఆ రోజేదో రానే వచ్చింది. వన్ ఫైన్ మార్నింగ్, ఆ కథ కాస్తా తిరి గొచ్చేసింది. ఆ దెబ్బతో సుజీ అభిమానం, ఉత్సాహం చప్పున దిగజారిపోయాయి. రెండు రోజులు భోజనం మానుకుంది. నేను ఓదార్పుగా మళ్ళా భోం చేసింది. 'జన్మలో కథ రాయను' అని ఇప్పుడు భీష్మించుకు కూర్చుంది. ఆ పత్రిక వాళ్ళెవరోగాని సుజీని చాలా నిరుత్సాహ పరిచారోయ్! ఏ మాట కా మాటె సుజీ రాసిన కథ బాగానే ఉంది మరి. ఆవిడంటుంది 'ఇప్పుడు వేసే చాలా కథల కంటే నేను మంచి కథలే రాయగలను. కానీ—వాళ్ళు చదవకుండా తిప్పి పంపేస్తే ఆ తప్పు నాదా?' అని. అన్నట్టు నాకు తెలీ కడుగుతా, పత్రికల వాళ్ళు కొత్త వాళ్ళెవరైనా కథ రాసి పంపితే దాన్ని చదవకుండానే తిప్పి పంపేస్తారా శంకరం?" అని అడిగాడు రంగారావ్.

"అలాంటి దేమీ జరగదు. కథలు ప్రచురించడంలో పాతా కొత్తా అనే భేదం ఉండదనే నా ఉద్దేశం. ఆ మాట కొస్తే ఇప్పుడు, పాత వాళ్ళమని చెప్పుకుంటున్న వాళ్ళ కథలు ఒకప్పుడు కొత్త వాళ్ళ కథలేగా మరి. నలుగుర్ని చంపితేనేగాని డాక్టరు కానట్టు, నాలుగు కథలు తిరిగొస్తేనే కాని కథకుడిగా రాణించడు" అన్నాడు శంకరం నవ్వుతో.

"వచ్చిన వాడి వెలాగో వచ్చావు. సుజీని ఎంత రేజు చేసి ఆ నాలుగు కథలూ రాసేట్టు చూడు" అన్నాడు రంగారావ్.

సుజాతరాగానే, ఆవిడచేతిలోని కాఫీనితీసుకుంటూ—

"ఈ విషయమంతా మా వాడితో చెప్పాను. వాడు పేరొందిన డాక్టరుకీ ప్రఖ్యాత కథకుడికీ పోలిక చేసి, కాబట్టే కథలు తిరిగొచ్చినంతమాత్రాన నే నిహ కథలు రాయనని భీష్మిస్తే సాధించేదేమీ లేకపోగా, కొంతవరకు నిన్ను నువ్వే చంపుకున్నట్టవుతుందని వాడి ఉద్దేశ్యం. నిరుత్సాహ పడకుండా ఇంకా మంచి కథలు రాయాలి సుజీ"

కథలమీద చర్చ ముగియగానే రంగారావ్ అన్నాడు.

"మరో మూడు రోజులపాటు నీ ఉద్యోగ వ్యవహారం వాయిదా పడిందోయ్ స్వామీ!"

శంకరం అర్థం కానట్టు చూసేడు.

"రేపు ఆఫీసరు క్యాంప్‌కి వెడుతున్నారు. ఆయనతోపాటు నేనూ వెళ్ళాలి. టూర్ మూడు రోజులు. ఈ టూర్లోనే నీ విషయం ఆయనకి మనవిచేసి వప్పిస్తాను. టూర్‌నుంచి రాగానే పోస్టింగ్ ఆర్డర్లు వేయిస్తాను.

ఈ మూడు రోజులూ నిరభ్యంతరంగా మా ఇంట్లోనే ఉండు."

శంకరం ఏమీ మాట్లాడలేదు.

ఆ తర్వాత ముగ్గురూ కలిసి సినిమాకి వెళ్ళారు. ఇద్దరి మిత్రుల మధ్యా సుజాత కూర్చుంది. శంకరానికి ఇలా కూర్చోడం నచ్చలేదు. సినిమా నడుస్తున్నంత సేపూ ఆ దంపతులు నవ్వుకుంటూ ఎన్నో విషయాలు మాటాడేస్తున్నారు. ఇది మరీ నచ్చలేదు శంకరానికి.

మరో పావు గంటకి సినిమా అయిపోతుందనగా సుజాత చెయ్యి శంకరానికి తగిలింది. తన చెయ్యి లాక్కుని ఓరగంటితో ఆమె వైపు చూశాడు సుజాత తన పక్కకి ఒరిగినట్టు గమనించాడు.

ఆ పావుగంటా అతనికి ముళ్ళమీద కూర్చున్నట్టుంది. (ఇంకా వుంది)

"ఇదేమిటి ఆర్పో" అంది కొలంబా. "ఈ అవమానానికి మనం పడిఉండవలసిందేనా? ఒక బారిచినీ వచ్చి మన గుర్రానికి గాయం చెయ్యటం నాన్నగారు బ్రతికి ఉండగా జరగలేదు!"

"దాని ఫలితం వాళ్లనుభవిస్తారని నేను హామీ ఇస్తున్నాను. కాని జంతువులని హింస పెట్టే వాళ్లని పోలీసులకి అప్పచెబితే చాలు. ప్రతికారం జరుగుతుందని ఇంతకుముందే చెప్పాను.....అదీ

కొలంబా

23 వ పేజీ తరువాయి

కాక.....నేను ఎవరి కొడుకునో నువ్వు జ్ఞాపకం చెయ్యడం అనవసరం......"

"ఓర్పు!" అంది కొలంబా నిట్టూర్పుతో.

"గుర్తుంచుకో చెల్లాయి!" అని చెప్పుకుని పోయాడు ఆర్సో. "నేను తిరిగి వచ్చేప్పటికి ఎవ రయినా బారిచినీమీద చేయి చేసుకున్నారా, వారిని క్షమించను!"

"నేను తిరిగి వచ్చేప్పుడు కర్నల్ గారూ, ఆయన కూతురితో వస్తానేమో" అన్నాడు. మళ్లీ నెమ్మదిగా "వారి గదులు శుభ్రం చేయించు. భోజనానికి కావలసిన ఏర్పాట్లు చెయ్యి. ఏ ఇబ్బందీ లేకుండా చూడు. ధైర్యంగా ఉండటం మంచిదేకాని కొలంబా, ఒక అమ్మాయి ఇలా ఇంటి వ్యవహారా

మీద అధికారం చలాయించటం బాగుండదు. ఏదీ నాకు వీడ్కోలు ఇవ్వు చూద్దాం! అదిగో జీను వేసిన గుఱ్ఱం వచ్చేసింది!''

''ఆర్సో'' అంది కొలంబా. ''ఒంటరిగా వెళ్లటానికి వీల్లేదు.''

''నాకు తోడు అనవసరం'' అన్నాడు ఆర్సో. ''చెవి కోయనివ్వనులే!''

''ఓహో! కాని నిన్ను మాత్రం ఒంటరిగా వెళ్ళనివ్వను! ఓయ్, పోలో గ్రిఫో! జియాన్ ఫ్రాంసె! మెమ్మో! మీ తుపాకులు తీసుకోండి! మా అన్నయ్యతో వెళ్లాలి!''

కొంచెం సేపు వేడిగా వాదించి, ఆర్సో తోడు తీసుకుపోవటానికి అంగీకరించాడు. మంచి గుఱ్ఱాలు కొన్ని తీసుకుని, ఇంతకుముందు హెచ్చరించినట్లు తిరిగి హెచ్చరించాడు. వెళ్ళేప్పుడు బారిచినీ ఇంటి పక్కగా కాకుండా మరొక దారి వెంబడే వెళ్లాడు.

పియత్రనెరా పొలిమేరకి వచ్చారు. అందరూ వేగంగానే ముందుకి సాగిపోతున్నారు. దారిలో ఒక చిన్న వాగు తగిలింది. ఈ వాగు ఒక ఊబిప్రాంతంలో మాయమవుతోంది. బురదలో హాయిగా దొర్లుతున్న కొన్ని పందులు కనిపించాయి. పోలో గ్రిఫో వెంటనే తుపాకి తీసి, వాటితో కెల్లా పెద్ద దానిని కాల్చాడు. తక్కినవి భయపడి శీఘ్రంగా మాయం అయిపోయాయి. రెండో వ్యక్తి తుపాకులు పేల్చే అవకాశం లేకపోయింది.

''బుద్ధిలేదు!'' అని అరిచాడు ఆర్సో. ''ఊర పందుల్ని చూసి అడవి పందులనుకున్నారా?''

''కాదు ఆర్సో ఆంటన్ '' అని సమాధానం ఇచ్చాడు పోలో గ్రిఫో. ''ఈ మంద మన ఎడ్వకేట్ బారిచినీది. మన గుఱ్ఱాన్ని గాయం చేసినందుకు ఎదురు దెబ్బ!''

''ఛీ! వట్టి వెధవలు!'' అని అరిచాడు ఆర్సో కోపం పట్టలేక. ''మన శత్రువులకన్నా మనమేమి నయం? నన్ను వదిలెయ్యండి మీరంతా! పొండి! మీ తోడు నా కనవసరం! మీరు పందులమీద ప్రతాప చూపించటానికి తప్ప ఎందుకూ పనికిరారు! నా వెంటే వచ్చారంటే తల పగలకొట్టకపోతే దేవుడి మీద ఒట్టు!''

వాళ్లిద్దరూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ఆర్సో వేగంగా గుఱ్ఱాన్ని దవుడు తీయించి అదృశ్యుడయ్యాడు.

''ఆహా ఏమి మనిషి! ఇలా చేసేవాళ్లనే మర్యాద చెయ్యాలి మనం! ఈయన తండ్రి కర్నల్ గారు బారిచినీ నిన్ను కొట్టినప్పుడు పరామర్శించారని ఇంత గౌరవం......తుపాకితో కాల్చకూడదా...... ఏమి సుపుత్రుడు......ఎంత చేసిన తర్వాత...... తల పగలకొడుతా నంటాడు......విన్నావుగా...... ఇదేమన్నా మట్టికుండా.......చూశావా మెమ్మో యూరప్‌లో నేర్చే గుణాలు!''

''అవును! నువ్వే ఈ పందిని చంపావని తెలిస్తే వాళ్ళు దావా వేస్తారు. ఆర్సో ఆంటన్ మన ఖర్చులు భరించడు......పోనిలే ఎవరూ మనల్ని చూడలేదు....''

కొంతసేపు ఆలోచించి ఇద్దరూ పందిని ఊబిలో పడేసిపోవటం ఉత్తమం అని నిశ్చయించుకున్నారు. బారిచినీ, దెల్లా రెబ్బియా వంశాల మధ్య పగవల్ల ప్రాణం కోల్పోయిన ఈ నిర్దోషి కళేబరంలో కొన్ని ముక్కలు కోసుకుని, తర్వాత బురదలో పాతిపెట్టి ఇద్దరూ తమ దారిమీద వెళ్ళిపోయారు. **(ఇంకా ఉంది)**

రామ చరిత మానస





2

పార్వతీ జననము

"సతీ మరత హరి సన బరుమాంగా
జనమ జనమ శివ పద అనురాగా,
తేహికారన హిమ గిరి గృహ జాయీ
జనమీ పార్వతీ తను పాయీ."

"జన్మజన్మకు నేను సదాశివుని పాదదాసినిగా యుండునట్లు వరము ప్రసాదింపు"మని సతి మరణ కాలమున హరిని ప్రార్థించి యుండెను. అందుచే ఆమె హిమవంతుని ఇంట పార్వతిగా పుట్టెను. పార్వతి ప్రభవించిన నాటనుండి గిరిరాజు సర్వసంపదలతో విరాజిల్లెను. నిర్మల నదీ జలములతో, ఫలపుష్ప సంభరితమైన వృక్ష రాజములతో వజ్రవైడూర్యాది మణులతో, ఖగ మృగాది వివిధ జంతు సముదాయములతో హిమ వంతుని గృహము నిత్యకల్యాణము పచ్చతోరణమునై భాసిల్లెను.

ఒకనాడు నారదమహర్షి హిమవంతుని జూడ వచ్చెను. నగరాజు దేవర్షిని అర్ఘ్య పాద్యాదులతో పూజించి సత్కరించెను. పిమ్మట తన కుమార్తెను నారదునకు చూపి — "ఓ బ్రహ్మమానస పుత్రా! త్రికాలజ్ఞులు జ్ఞానసంపన్నులగు మీచే నా కుమార్తె యొక్క శుభాశుభ గుణములు వినగోరుచున్నా" నని వేడుకొనెను.

అందుకు నారదు డొకించుక గూఢ ముగ మంద హాసముచేసి, పర్వత తనయను పరీక్షగా పరికించి ఇట్లు ప్రవచించెను—

"పర్వతేశ్వరా! నీ ముద్దుబిడ్డ సుకుమారి సుశీల సౌభాగ్యవతి, సర్వలక్షితయైన సౌందర్య వతి. ఈమె— ఉమా — అంబికా— భవానీ నామములచే లోకప్రసిద్ధి నొంది తల్లిదండ్రు లకు కీర్తి ప్రతిష్ఠలు చేకూర్చును. గిరిరాజా! కాని నీ పుత్రిక యందు ఒకటి రెండు దోషములు గూడ కన్పట్టుచున్నవి. ఆ దోషఫలితముం జేసి ఈమెకు జోగి, జటాధారి, దిగంబరుడు, జననీ జనకులు లేనివాడు, కామరహితుడైన ఉదాసీనుడు ఈమెకు భర్త కాగలడు."

నారదుని వచనములు విని మైనా హిమవం తులు దుఃఖాక్రాంతులైరి. వారి ముఖములు తేజో విహీనమై వెల వెల బోయెను. కాని పార్వతి మాత్రము భవుడు తనకు భర్త కాగలడని వూహించి ఉల్లాసితయై చెలులతో క్రీడించుచుండెను. దుఃఖ పరితప్తులైన మైనా — హిమవంతులు దిగులుగొని ఇందుకేదైనా ఉపాయమున్న సెల వియ్యవలసినదిగా నారదుని అర్థించిరి.

నారదుడొకించుక యాలోచించి ఇట్లు సమాధాన మిచ్చెను— "ఓ నగపతీ! బ్రహ్మ వ్రాత అనుభవించక తీరదు. అయిననూ మీరు దిగులుగొన పనిలేదు. నాకొక ఉపాయము స్ఫురించు చున్నది. దైవానుగ్రహ ముండినయెడల ఈకార్యము నెరవేరగలదు. అది యేమనిన! పార్వతి బిడ్డకు లభించగల పతికి ఏయే గుణములుండునని వచించితినో అవి అన్నియు శివునికి వర్తించునని నా అనుమానము. మహాత్ముల నాశ్రయించిన దుర్గుణములు సుగుణములుగా మారుచుండుట మనమెరిగినదే కదా! కాబట్టి నీ కన్యను మంగళ మయుడగు శివునికిచ్చి వివాహము చేసిన శుభ ప్రదముగ నుండును. కాని ఆ ప్రమదాధిపతి ఇందుకియ్యకొనవలెకదా! భవుని గురించి పార్వతి తపస్సు చేసిన అతడు తప్పక ప్రసన్నుడు కాగలడు. ఇదొక్కటే మార్గమని" మహర్షి సూచించెను.

తదుపరి నారదుడు శీఘ్రమే కల్యాణప్రాప్తి రస్తు యని హిమ తనయను దీవించి, నగపతి యొద్ద సెలవు తీసికొని బ్రహ్మలోకమునకు పోయెను.

అనంతరము జరిగిన కథను యాజ్ఞవల్క్య మహర్షి భరద్వాజుని కిట్లు చెప్పదొడంగెను.

పార్వతి తపస్సు

ఒకనాడు పార్వతి తల్లి మైనా ఏకాంత మందున్న భర్తను సమీపించి—

"నాథా! నారదుని భవిష్యద్వాణి విన్నప్పటి నుండీ నా మనస్సెందులకో భీతిగొని యున్నది. ఎట్లయిననూ చక్కని కులగోత్రముల గల వరుని జూచి వానికి నా కూతునిచ్చి వివాహము చేయు టకు ప్రయత్నింపుము. నా ముద్దుపట్టి పార్వతి నాకు ప్రాణప్రదమైనది. అట్లు చేయని ఎడల జగము నిన్ను జడుడని నిందించగలదు." అని ప్రాధేయ పడి కోరెను.

సతీమణి హృదయ వ్యథను గుర్తించి హిమ వంతుడు ఆమెకిట్లు బోధించెను—

"ఓ మైనా! చంద్రునిలో అగ్ని పుట్టి చ్చును గాని నారదుని వచనములు అసత్యములు కానేరవు. నీవు దిగులొందకుము. పార్వతిని పుట్టించిన దేవుడే ఆమెను తప్పక రక్షించును. కైలాస వాసుడన్ని విధముల కళంక రహితుడు. భక్త వశంకరుడగు శంకరుడు తపస్సు వలన పార్వతికి లభ్యము కాగలడు. కనుక నా మాట ఆల కించి నీవు ఎట్లయిననూ పార్వతిని త్రిపురారిని గురించి తపస్సు చేయుటకై ఒప్పించుము. అంతమున సర్వము శుభమగును."

భర్త ఆజ్ఞానుసారము మైనా దేవి మనస్సు దృఢ పరచుకొని కూతురి యొద్దకు వచ్చెను. కుమార్తె ముఖము చూడగనే మైనాకు దుఃఖము కట్టలు త్రెంచుకొనెను. నారదుని భవిష్య ద్వాణి, పార్వతి భావి జీవితమును తలపోసుకొని ఆ తల్లి భోరున యేడ్చెను.

పార్వతి జ్ఞాన సంపన్నురాలు. ఆమె తల్లికి కలిగిన అకారణ భయమును పోగొట్టదలంచి, ఆమె ఒడిలో కూర్చొని మృదు మధురోక్తుల ఇట్లు భాషించెను.

"జననీ! రాత్రి నేనొక స్వప్నము కంటిని. గౌరాంగుడగు బ్రాహ్మణ శ్రేష్ఠుడొకడు నాకు స్వప్నములో సాక్షాత్కరించి—

'ఓ గిరిజా! నారదుని వచనముల సత్యములు కావు. దేవర్షి సూచించిన ప్రకారము నీవు ముక్కంటిని గూర్చి తపమాచరించిన తప్పక అతడు ప్రసన్నుడు కాగలడు. తపోబలముచే సాధింపరానిదిలేదు. ఇది మీ జననీ జనకులకు సమ్మతమైనదే.' అని ఆ విప్రోత్తముడు నన్నాదే శించెను."

ఈ వృత్తాంతము ఆలకించి తల్లి మైనా సంతోషముతో తన్మయురాలయ్యెను. ఆమె తక్ష

నామె వరుగెత్తుకొని వెళ్ళి పతికి పార్వతి అభీష్టము నెరిగించెను. తదుపరి గిరిజయు జననీ జనకుల అనుమతి, ఆశీర్వాదములు తీసుకొని పరమేశుని గూర్చి తపస్సు చేయుటకై బయలు దేరెను.

పార్వతి ఘోరమైన తపస్సు చేసెను. శరీర క్లేశములను లెక్కచేయక హృదయము ఈశ్వరాయత్తము చేసి ధ్యాన నిమగ్నయై నిష్ఠబూనెను. ఆమె ఒక వేయిసంవత్సరములు కందమూలములు మాత్రమే భుజించెను. తదుపరి నూరు సంవత్సరములు శాకములనే ఆహారముగ స్వీకరించెను. పిమ్మట మరికొంత కాలము గాలి నీరుతోనే గడపెను. అనంతరము కొంతకాలము నిర్జలోపవాసముతో నుండెను. ఎండి నేలబడిన బిల్వ పత్రములనే తిని మూడువేల సంవత్సరము లుండెను. తదుపరి ఆ శుష్క పత్రములను కూడ విసర్జించెను. అందుచే ఆ నాటి నుండి ఆమెకు 'అపర్ణ' యనుపేరు గలిగెను. ఇట్లు పెక్కేండ్లు ధ్యానోపవాసములచే శుష్కించి నిష్ఠాగరిష్ఠయై యున్న గిరి కుమారిని సంబోధించి ఆకాశము నుండి బ్రహ్మవాణి ఇట్లు పలికెను—

"ఓ పర్వతపుత్రీ! కఠోరమగు నీ దీక్ష అనన్య సామాన్యమైనది. నీవు కోరిన ప్రకారము శంకరుడు నీకు భర్తకాగలడు. కాబట్టి నీవు దీక్ష విరమింపుము. మీ తండ్రి నిన్ను పిలువ వచ్చును. అపుడు నీవు యెట్టి ఆటంకము చేయక గృహమునకు మరలిపొమ్ము, ఎపుడు మీ వద్దకు సప్త ఋషులు వచ్చెదరో అపుడు నా మాటలు సత్యములని నమ్ముము."

అశరీరవాణి పలుకులు విని సంతోషముతో పార్వతి శరీరం పులకరించెను. అంతట ఉమ ప్రసన్న చిత్తమయ్యెను.

"ఓ భరద్వాజా! ఇంతవరకు నీకు ఉమా కథ చెప్పి వినిపించితిని. ఇక వృషకేతుని వృత్తాంతము చెప్పుచున్నాను ఆలకించవలసినది" అని యాజ్ఞవల్క్యుడు భరద్వాజుని కిట్లు చెప్ప నారంభించెను.

* * *

"జబ్‌తే సతీ జాయి తనుత్యాగా
తబ్‌తే శివమను భయవు బిరాగా"

సతీదేవి దేహత్యాగము చేసిన నాటి నుండి విశ్వేశ్వరుని మనస్సు విరక్తి జెందెను. చిదానంద స్వరూపుడగు శివుడు కామరహితుడైనప్పటికీ, భక్తవశంకరుడయినందున భక్తురాలు సతీదేవి విరహ దుఃఖము వలన అతడు కూడ వియోగ దుఃఖమునకు గురియయ్యెను.

కైలాస మందున్న యెడల మాటిమాటికి సతీ స్మరణచే మనసు కలత పడుచుండునని తలంచి గంగాధరుడు అచ్చోట వదలి నిరంతరము రాముని ధ్యానించుచూ భూసంచారము చేయసాగెను. ఇట్లు భర్గుడు దీక్ష విరాగియై దిగంబరుడై రాముని దివ్యనామము జపించుచూ కాననాంతముల ద్రిమ్మరుచూ పెక్కేండ్లు గడపెను.

దశరథరాముడు అనంత దయాసముద్రుడు, భక్తవత్సలుడు. అతడు అలికనేత్రునికి తనపై గల అనన్య భక్తిని జూచి ముగ్ధుడై పోయెను. దేశ ద్రిమ్మరియై తిరుగాడుచున్న గంగాధరునికి ఒకనాడు ప్రత్యక్షమై ఇట్లు పలికెను—

"కాలకంఠా! నీ వ్రత నిశ్చలత అమోఘమైనది. నీవలె కఠోర వ్రతము బూని ప్రతిజ్ఞను పాటించినవారు లేరు. శివా! నీవు పతివియోగమునకై చింతించ పనిలేదు. ప్రస్తుతమామె హిమవంతుని ఇంట పార్వతిగా పుట్టి యున్నది. గంగాధరా! నాపై నీకు ప్రేమ యున్నచో నా మనవి మన్నించి శీఘ్రమే నీవు గిరిజను పెండ్లియాడుము." అని బోధించి అవధేశుడు అంతర్ధానమై పోయెను.

పరమశివుడు రామచంద్రుని హితవాక్కులు కాదనలేక పోయెను. రామునియెడ అతనికున్న భక్తి అనుపమానమైనది. ముక్కంటి రాము నాజ్ఞ శిరసావహించి పాలించుటకు నిశ్చయించెను.

సప్తఋషులు పార్వతిని పరీక్షించుట

అంతట తన వద్దకు వచ్చిన సప్త ఋషుల నవలోకించి వారితో విశ్వనాథు డిట్లనెను—

"ఓ మునివర్యులారా! మీరు గిరికన్య యొద్దకు పోయి ఆమెకు నాయందు గల ప్రేమను పరీక్షింపుడు. ఆపైన హిమవంతుని దర్శించి అతనిని పార్వతిని ఇంటికి తీసుకొని పోవునట్లు చేయుడు." శివునాజ్ఞ శిరసావహించి మునులు పార్వతి తపస్సు చేయుచున్న చోటుకి వచ్చిరి.

గిరికుమారి ఘోరతపస్సు చూచి తాపసులు నివ్వెర పడిపోయిరి. తదుపరి వారు ఆమెను సమీపించి ఉమా! ఇంత ఉగ్రతపస్సు చేయుటకు కారణ మేమని ప్రశ్నించిరి. అందుకామె '—మునులారా! నారదమహర్షి మాట ననుసరించి భవుని భర్తగా బడయుటకు ప్రయత్నించుచున్నా'నని సమాధాన మిచ్చెను. అందుమీదట ఆమెను పరీక్షించుటకై ఋషులిట్లు పలికిరి —

"ఓ గిరిజా! వాస్తవముగ నీవు గిరిగర్భమున జనించినదానవు. లేకుండిన నారదుని మాటలు నమ్మి అమాయకు లెక్కడైనా ఉందురా! ఆ కపటముని మాటలు సత్యమని నమ్మినందున ఎవరికొంప నిలబడగలిగెను! ఎవరు బాగుపడిరి? దక్షుని కుమారులకు, చిత్రకేతుని వంశమునకు, హిరణ్య కశ్యపుని పుత్రాదులకు నారదుని ఉపదేశము పాటించినందున ఎట్టి ఇక్కట్లు సంభవించెనో తెలియదా!

అయ్యో పిచ్చితల్లీ ఆ జడదారి మాటలు విని ఎంత పెడదారి బట్టితివ[illegible]! శివునికి కుల గోత్రములు లేవు, ఇల్లువాకిలిలేదు. వాడొక కాపాలికుడు, దిగంబరుడు, బైరాగి. అపైశాచతుని పెండ్లాడి యేమి సుఖము నభవించుదామనుకుంటివి! ఒకప్పుడు సతికి బొట్టుకట్టి పిమ్మట ఆమెను వదలిపెట్టిన బికారినా, నీవు వివాహమాడదలంచినది! శైలజా! మూర్ఖించక మా మాటలు నమ్మి, ఆ వల్లకాటి వాసిపై నున్న వ్యామోహము వదలిపెట్టుము. ఇదిగో, సకల గుణములకు రాశి వైకుంఠవాసి యగు శ్రీపతిని చేపట్టి సుఖింపుము. నీకు శుభమగును." అని ప్రసంగించిరి.

సప్తర్షుల సదుపదేశము చక్కగ ఆలకించిన అంబిక చిన్నగ చిరునవ్వు నవ్వి వినయ విధేయయై వారికిట్లు విన్నవించుకొనెను—

"అయ్యలారా! నిజముగా మీరన్నట్లు నేను పర్వతమునకు పుట్టిన దానను. ప్రాణము పోయినను పట్టువిడవని స్వభావము నాది. మీరు వైకుంఠుని గూర్చి ప్రసంగించితిరి. అతడెంతటి





రామచరితమానస్

వాడైననేమి, అతనితో నాకేమి ప్రక్తి ! ఋషులారా ! నేను నా సర్వస్వము త్రిశూలికై సమర్పించుటకు సిద్ధపడితిని, ఇది నా కృతనిశ్చయము ఈ సందర్భములో మీరు నా యెదుట పశుపతి గుణావగుణములను గురించి ప్రసంగించుట అప్రస్తుతము. జన్మజన్మలకూ ఆ జటాధారియే నాకు భర్తగా నుండవలెను. లేదా కన్యకగానైనా ఉండిపోగలను. మీ సానుభూతికొక నమస్కారము. ఇక మీరు మీ గృహములకు దయ చేయుడు.''

ఋషులు పార్వతి నిశ్చల భక్తిని మెచ్చుకొని ఆమె చిత్తశుద్ధిని వేనోళ్ల కీర్తించిరి. పిమ్మట వారు జగదంబికకు జయము పలికి హిమవంతుని వద్దకు పోయిరి. పార్వతిని ఇంటికి తోడ్కొని రావలసినదిగా నగరాజు కుపదేశించి సప్తర్షులు అక్కడనుండి శివసన్నిధానమునకు చేరుకొనిరి. పార్వతి గుణగణములను ఆమెకు తనయందుగల ప్రేమానురాగమును సప్తర్షులవలన సవిస్తరముగ తెలుసుకొని శంకరుడు సంతుష్టాంతరంగుడయ్యెను.

కాముని దహనము

తారకాసురుడను రాక్షసుడు మహా బల పరాక్రమవంతుడు, వరబలోద్ధతుడు. వానికి జరా మరణములు లేవు. వాడు దురహంకార ప్రేరితుడైనా కలోకముపై దాడిచేసి దేవతలను ఓడించి వారి సర్వసంపదలను హరించెను. దుర్దాంత వరప్రసాదుడై విజృంభించిన తారకుని ధాటికి నిర్జరులు నిస్సహాయులై బ్రహ్మను సమీపించి తమ దైన్యస్థితిని మొరపెట్టుకొనిరి.

నాకలోకవాసులకు కలిగిన ఇక్కట్టులకు వనజభవుండు ఒకించుక విచారించి పిమ్మట వారి కిట్లుపదేశించెను—

‘‘ఓ స్వర్లోక వాసులారా ! దుష్పాంతుడుగు తారకుడు వరప్రసాది. శివుని వీర్యమునకు జనించిన వీరుడొక్కడే వాని నిర్జింప గల సమర్థుడు. తనువు చాలించిన దాక్షాయణి ప్రస్తుతము హిమవంతునికి కన్యగా అవతరించియున్నది. శూలధరుని వీర్యము భరించగల శక్తి ఒక్క పార్వతికే గలదు. ఆమె ఇప్పుడు శంకరుని పతిగా బడయుగోరి తపస్సు చేయుచున్నది. కానీ అక్కడ శివుడు విరాగియై సమాధిలో నున్నాడు. కనుక మీరు కాముని బంపి కాలకంఠునిలో కామము ఉద్దీపింప జేయుడు. ఆ సమయమునకు నేను వచ్చి కైలాసవాసుని వివాహమునకు సుముఖుని జేసెద'' అని చెప్పి దేవతలను పంపెను.

దేవతల ప్రార్థన మన్నించి — మదనుడు శివునిని మోహవశునిగా జేయుటకు తన పరివారముతో బయలుదేరెను. విషధరునితో వైరము శుభప్రదము కాదని తెలిసియూ కాముడు దేవతల కార్యార్థమై ఇక్కార్యమునకు ఇయ్యకొనెను.

చెరకు విలుకాడు తన నెచ్చెలియగు మాధవుని ముందు నిడుకొని, పుష్పబాణములు చేత ధరించి, శుకపిక శారికాది సైన్యము కలకలారవము చేయుచూ వెంట నడువ, కమ్మ తెమ్మెరలు ఇరు పార్శ్వంబుల అల్లనల్లన వీచుచుండ, నిష్ఠా గరిష్ఠుండై సమాధిలో యున్న శ్రీ కంఠుని సమీపించి మారుడు మదోన్మత్తుడై ధనుష్టంకారముచేసెను.


కందర్పుని సఖుడు మాధవుడు పరమేశ్వరడున్న పరిసర ప్రాంతమంతటా వసంతము వ్యాపింప జేసెను. గంధవాహుడు ముల్లోకములను శీతల సుగంధ మంద పవనములచే ముంచెత్తివేసెను. చెట్లు చిగిరించెను. పొదలు పుష్పించెను. కోయిలలు కూతలిడెను. చిలుకలు తేనెపోలుకు నట్లు పలికెను, నెమళ్లు నాట్యమాడెను, తుమ్మెదలు ఝుంకృతి చేసెను. వసంతుని వైభవ ప్రాభవముచే లోకమునకే మైకము క్రమ్మినట్లయ్యెను. నదీ సముద్రములు, లతా వృక్షములు, శుక శారికలు, చక్రీచక్ర వాకములు, పరస్పర పరిష్వంగ సుఖాభిలాషచే పరవళ్లు ద్రొక్కెను.

అచ్చట కాముడు శివుని సమీపించి తన సమస్త సమ్మోహన శక్తులను విశ్వమున ప్రకటింప జేసెను. ఇంకేమున్నది ! పంచబాణుని ప్రాభవమునకు ప్రపంచమే పరవశమై పోయెను. దేవదానవులు, నరకేచరులు, సిద్ధులు, యోగులు, బ్రహ్మచారులు మున్నగు స్త్రీ పురుష ప్రపంచమంతయూ తృటి కాలములో మారుని ధాటికి తాళలేక రాగానురాగ భావముతో మత్తెక్కి సొమ్మసిల్లినట్లుండెను. చరాచర ప్రాణికోటి వ్రత నియమ మాన మర్యాదలు విస్మరించి స్త్రీ పురుష సంయోగ సుఖమునకై తహతహలాడెను. ఇట్లు రెండు ఘడియల కాలము విశ్వమంతయు కందర్పుని దర్పమునకు వెర్రెత్తి విహరించెను.

తేజో విలసితుడైన మారుని ధాటికి లోకములు కంపించిననూ గరళకంఠుడు మాత్రము కించిత్తయిననూ చలించక గాఢ సమాధిలో లీనుడై యుండెను. ముక్కంటి తన ప్రభావమును ధిక్కరించి నిక్కుకొని యుండుట జూచి మన్మథుడు మరింత ఉద్రిక్తుడాయెను. తటాలున దాపున నున్న ఒక తియ్యమామిడి చెట్టునెక్కి, ప్రత్యాలీఢుడై నిల్చి, చెరకు వింట అయిదు పుష్ప బాణములు సంధించి, నారి ఆకర్ణాంతముగాలాగి రతిపతి ఉమాపతికి గురిచూచి కొట్టెను. ఆ బాణాహతికి ఇంచుక హృదయము చలించినవాడై రుద్రుడు నిద్రనుండి మేల్కొనిన వాడై సమాధి నుండి లేచి, హమ్మని హుంకరించి మూడవకన్ను దెరచి అగ్నిదృష్టుల కాముని చుర చుర చూచెను. ఒక రెప్పపాటులో ముక్కంటి మంటలకు మరుడు భగ్గున మండి మామిడి చెట్టుతో కూడ భస్మమై పోయెను.

అనంగుడు హతుడైనందుకు కొందరు దుఃఖించిరి, కొందరు సుఖించిరి. భర్త దుర్మరణ వార్తవిని రతీదేవి పశుపతిని సమీపించి పలు విధముల రోదించి పతిభిక్ష పెట్టుమని ప్రార్థించెను. రుద్రుడు రతీదేవిని జూచి దయా సముద్రుడై ఆమెకిట్లనెను—

‘‘రతీ ! ఇక మీదట నీ భర్త అనంగుడను పేరుతో లోకమంతయూ వ్యాపించి యుండును. భగవంతుడు భూభార నివారణార్థము యదువంశములో కృష్ణుడై అవతరించినపుడు ఆతని



కుమారుడు ప్రద్యుమ్నుడు నీకు భర్తకాగలడు." అని చెప్పి ఆమెను ఓదార్చి పంపెను.

ఈ సంఘటన జరిగిన వెంటనే విష్ణువు పద్మభవుండు మున్నగు త్రిశత్కోటి దేవతలు శివ సన్నిధానమునకు వచ్చిరి. పరమేష్ఠి పరమేశుని పలువిధములస్తుతించి తుదకిట్లు చేతులు జోడించి చెప్పెను—

"ఓ మదనాంతకా! సమస్త దేవతలకు తమ వివాహము కనులతో చూడవలెనని కోరిక కలిగి యున్నది. అనంగుని అనుగ్రహించి అతని భార్యను అనుగ్రహించిన దయాస్వరూపులు మీరు. హిమవంతుని తనయ అనేక వత్సరములు తమకై తప మాచరించెను. ఆమెను అర్ధాంగినిగా స్వీకరించి లోక కల్యాణ మొనగూర్చవలసినదని మా ప్రార్థన."

అందుకు శ్రీకంఠుడు సంతసించి 'తథాస్తు' అని వారికి తన సమ్మతి తెలియజేసెను. స్వర్లోక వాసులు హర్షాతిరేకమున దుందుభులు మ్రోగించి శివునిపై సుమ వర్షము కురిపించిరి.

తదనంతరము పద్మభవుని సమువున సప్త ర్షులు పార్వతి యొద్దకు పోయి— "ఓ శైలజా! కాలకంఠుని మనస్సు బహు కఠోరమైనది. అతడు కాముని సైతం దహించి వేసెను. ఇక నీ ప్రతిజ్ఞ, వ్యర్థమగు"నని ప్రసంగించెను.

వారి మాటలకు గిరిజ చిన్నగ నవ్వి— "ఋషులారా! మీ మాటలను బట్టి చూడ శివునింత వరకు మీరు భోగియని భావించినట్లున్నది. ఇది మీ యజ్ఞానము. శంకరుడు సదా నిర్వికారుడైన యోగి, కామరహితుడు కూడ. అతడట్టి వాడని తెలిసియే నేనతనిని సేవించుచున్నాను. ఆ ఫాలాక్షుడు తప్పక నా ప్రజ్ఞ మన్నించగలడని నా నమ్మిక. అగ్ని వలన మంచు కరిగిపోవునట్లు నిటలాక్షుని సమీపించి పాపమా మారుడు నశించెను గాబోలు." అనెను.

పార్వతి దృఢ సంకల్పమును ఋషులు మరొక్కమారు పరీక్షించి మెచ్చుకొనిరి. వారక్కడ నుండి హిమవంతుని యొద్దకు వెళ్లిరి. జరిగిన వృత్తాంతము నగరాజుకు విన్నవించిరి. దేవ హితార్థమైన అసువులు బాసిన అనంగుని త్యాగ మును హిమవంతుడు శ్లాఘించెను. అటుపిమ్మట పురోహితులను రావించి వేదోక్త ప్రకారము వివాహమునకు శుభముహూర్తము నిశ్చయింప జేసెను. హిమవంతుడిచ్చిన లగ్న పత్రిక గైకొని సప్తర్షులు బ్రహ్మలోకమునకు వచ్చిరి. బ్రహ్మాది దేవతలు పార్వతీ పరమేశ్వరుల పెండ్లి పత్రిక కన్నుల కద్దుకొని పరమానంద భరితులైరి.

పార్వతీ పరిణయము

దేవతలు దుందుభులు మ్రోగించి దిశలు ప్రతిధ్వనింప జేసిరి. అప్సరలు ఆడిరి, గంధర్వులు పాడిరి. శుభ శకునములు కన్పట్టెను. సర్వాలంకార శోభితులైన స్వర్లోకవాసులు సంతోష సరంభములతో తమతమ వాహనము అధిష్ఠించి ఒక్క శుభ సమయమున శంభుని పెండ్లికి బయలుదేరిరి.

పెండ్లికుమారుడు శివుని సింగారము అతని సిబ్బంది వాలకము చూడ ముచ్చటగా నుండెను. కురుల కొప్పు, పులితోలు, వంటిపై బూడిద పూత, రొమ్ముపై వ్రేలాడు పుర్రెల దండ, చేత తల చిప్ప, మేనిపై పాముల బుసబుసలు, త్రిపోతు జంజముతో ముక్కంటి ముచ్చటగా పెండ్లి కుమారుడయ్యెను. త్రిశూలము డమరు చేతబూని వృషభ వృష వాహనుండై బయలు దేరెను. శివుని వెంట చిత్ర విచిత్ర వేషధారులై వింతవింత ఆకారములతో నున్న భూత, ప్రేత, పిశాచ, శాకినీ, ఢాకినీ, యోగి గణములు నానా మృగ వాహనము లెక్కి శివుని వెంట నడచిరి. వారితో కలసి పయనించుచున్న స్వర్లోక వాసులు శంకరుని సిబ్బంది యొక్క వింత వాలకము చూచుకొని ముసిముసిగా నవ్వుకొనుచుండిరి.

పెండ్లి ఇల్లు హిమవంతుని గృహము అంద చందాలతో అలరారెను. వనోపవనములు, నదీ సరోవరములు, ఫలవృక్షములు, లతా వితానములు, గిరికందరములు, మున్నగు గిరి సంపదలచే నిత్య కల్యాణ పచ్చతోరణమై భాసించెను.

పెండ్లివారి గుంపు నగరము సమీపించగనే ఎదుర్కోలు సత్కారముచే వారిని ఆహ్వానించి హిమధాముడు వారిని సర్వసౌకర్యములు గలిగిన విడిది గృహములందు దింపెను.

ఒక పుస్తకాల షాపులోకి వచ్చింది ఒక పెద్దమనిషి భార్య.

"భారతం, భాగవతం వెంటనే కావాలి! ఎంత ధర అయినా సరే!" అంది.

"పై వారం వస్తున్నాయి. కబురు చేస్తాం!" అన్నాడు అంగడిలో మనిషి

"పై వారమా!" అని "మా మనవరాలుకి వచ్చేట్లు విల్లు రాశాను. అంతవరకూ ఆగటం ఎలా?" అంది పె. భా.

క. రా. (విజయవాడ)

పెండ్లికుమారుడు రుద్రమూర్తి భైరవాకారము, అతని పరివారము యొక్క వింత వైఖరులు చూచి ఆడవడుచు వారిలో కలకలము బయలు దేరెను.

"అయ్యో! ఈ దయ్యాల రాయుడేనా పెండ్లి కొడుకు! ఈ పాముల వానికేనా పార్వతిని ఈయ బోవుచున్నది. అతని వెంట వచ్చినవారు పెండ్లి వారా లేక యమభటులా! అని విస్తుపోయిరి. స్త్రీలు వృద్ధులు బాలురు ఆబాలగోపాలము ఈ విచిత్ర సంబంధమును తలంచుకొని చింతాక్రాంతులైరి. పార్వతి తల్లి మైనాకు కలిగిన దిగులు ఇంతంతని వర్ణింప వీలుగానిది—

"హరి హరీ! ఈ వెర్రిబాగుల వాడా పెండ్లి కొడుకు! నా బిడ్డ తహ తహలాడి తపస్సు చేసినది ఈ యప్ప కొరకేనా! సిగ్గూ ఎగ్గూ లేని ఈ బైరాగి వానిచేతిలో నా బిడ్డ నెట్లు పెట్టుదును! ఆ నారదునికి మేమేమి ద్రోహము చేసి యుంటిమి! అతడు అన్యాయముగా మా కొంప ముంచెనే! నా బంగారు బిడ్డను ఈ బికారివానికి కట్టిపెట్టుటకంటె బావిలో త్రోయుట మేలు." అని మైనా ఆక్రోశించి వలవల యేడ్చెను.

ఇట్లు దిగులుపడి దుఃఖించుచున్న మైనా వద్దకు హిమవంతుడు సప్తర్షులను నారదుని వెంట బెట్టుకొని వచ్చెను. నారదుడు మైనాకు పార్వతి పూర్వ చరిత్రను, ఆ జగజ్జనని మహాత్మ్యమును, శివపార్వతులకున్న యుగయుగాలనాటి అనుబంధమును వివరించి చెప్పి ఆమెను ఓదార్చెను. జగన్మాత సతి నా కడుపున బిడ్డగా పుట్టినదని తెలుసుకొని మైనా ఉప్పొంగి పోయెను.

తదుపరి లగ్నవేళ సమీపించుచున్నదని సప్తర్షులు హిమవంతుడు పెండ్లి వారిని మేళ తాళాలతో వివాహ మంటపమునకు తోడ్కొని వచ్చెను. వివాహ వేదిక మీద హోమగుండము నకు సమీపమున— ముత్తైదువులు మంగళ గీతములు పాడి హారతులెత్తు చుండ— శివుడు బ్రాహ్మణులకు నమస్కరించి బ్రహ్మచే ప్రత్యేకముగ నిర్మింపబడిన సువర్ణ సింహాసనముపై ఆసీను డయ్యెను.

ఋషులు సంకేతము చేయగా చక్కదనాల కుప్ప పార్వతి పెండ్లికూతురై చెలులతో కూడి వేదిక వద్దకు వచ్చి శంకరుని చరణద్వయమునకు సాష్టాంగ మొనర్చెను.

యథావిధి వివాహ విధులన్నియూ క్రమముగా జరిపించి హిమవంతుడు పార్వతిని శంకరుని చేతులలో బెట్టి కన్యాదానము చేసెను. వేద మంత్రములు పఠింప బడుచుండ, జయ జయ ధ్వనులు దిక్కులు పిక్కటిల్ల, అంతరిక్షము నుండి సుమనాక్షతలు రాలుచుండ, ముల్లోక వాసులు ముగ్ధులై చూచుచుండ శుభంకరుడగు శంకరుడు పార్వతి గళమున మంగళ సూత్రము గట్టెను. పార్వతీ పరమేశ్వరుల కల్యాణము శుభ ప్రదముగ జరిగెను.

అత్త మామలు అల్లునికి నమస్కరించి ధనకనకాది అపార సంపత్తితో వారిని సత్కరించిరి. సకల లోకవాసులు వధూవరులను అక్షతలచే ఆశీర్వదించిరి. వివాహానంతరము విందు వేడుకలతో కొన్ని దినములు సంతోషముతో గడిపి శివ పార్వతులు స్వగృహమునకు ప్రయాణ మయ్యిరి.

మైనా హిమవంతులు సుతాజా మాతలను సకల మర్యాదలచే సాగనంపిరి. శివుడు అత్త మామల ఆశీస్సులతో సతీ సమేతుడై ప్రమథ గణముల వెంట నిడుకొని కైలాసము చేరుకొనెను. స్వర్లోకవాసులు భవానీ భవులకు జోహార్లు పలికి నిజ నివాసములకు మరలి పోయిరి. ఆది దంపతులగు ఉమామహేశ్వరులు జగత్తునకు జననీ జనకులై యున్నందున గోస్వామి తులసీదాసు సతీ శంకరుల దాంపత్య శృంగారమును వర్ణించుట అపచారమని భావించి వదలి పెట్టెను.

పురాణ దంపతులగు ఉమాశంకరుల దాంపత్య జీవనము సుఖముగ అనేక యుగములు గడచిన పిమ్మట ఆ పుణ్యదంపతులకు ఆరు ముఖముల కుమారస్వామి జన్మించెను. ఆ కార్తికేయుడు దేవతలకు విరోధియగు— తారకాసురుని వధించి వారి చిరవాంఛితము నెరవేర్చెను.

పార్వతీ పరమేశుల వివాహ గాథ చదివినవారూ, వినినవారూ, గానముచేసినవారూ చిరంజీవులయి సకల భోగ్యములచే వర్ధిల్లగలరు.

(సశేషం)

నిట్టింగ్ ముఖ్య సూత్రాలు

క్రింది బొమ్మలూ, సూచనలూ నిట్టింగ్‌కి కావలసిన 'ప్రథమ సూత్రాలు' కొన్ని తెలుపుతాయి!

మాటలు ఎక్కువ ఇంగ్లీషువే వాడబడి ఉన్నాయి కాని రెండు, మూడు చోట్లమాత్రం తెలుగు అనువాదాలు ఇవ్వబడ్డాయి. 'లూప్'కి 'ఉచ్చు', కుట్టే 'నీడిల్'కి 'సూది' అని వ్రాయబడింది.

సూచనలు ఎంత స్పష్టంగా ఉన్నప్పటికీ నేరుగా చేసి చూపించినంత స్పష్టంగా ఉండవు. కొద్దో గొప్పో నిట్టింగ్ అనుభవం ఉన్నవారితో కలిసి ప్రయత్నిస్తే మంచి ఫలితాలు వస్తాయి ...

<u>కాస్టింగ్ ఆన్ :</u> థంబ్ మెథడ్ — ఈ స్టిచ్ ఎలా వెయ్యాలో బొమ్మలు 1 నుంచి 4 వరకూ సూచిస్తాయి.

నిట్టింగ్ అంతటికీ ఈ స్టిచ్ ఆధారం అని చెప్పవచ్చు. అంచులు కూడా శుభ్రంగా, వంకరలు లేకుండా ఉంటాయి.

బొమ్మ 1 లో చూపినట్లు ఉన్నిదారం, నిట్టింగ్ నీడిల్ ఏర్పాటు చేసుకోవాలి. బంతి కుడివైపే ఉంటుంది. ఎడంవైపు ఒకగజం వరకూ వెళ్లాడదీయవచ్చు.

బొమ్మ 2 : ఎడం చేతితో ఉచ్చువేసి నీడిల్ మీదకి వెయ్యాలి.

బొమ్మ 3 : బంతి వైపు దారం నీడిల్ మొనకి చుట్టాలి. ఎడంవైపు దారం సడలిపోరాదు.

బొమ్మ 4 : బొటనవేలు ఉచ్చు ద్వారా నీడిల్ మీద ఉచ్చులాగి బొటనవేలుమీద దారం జార విడిచెయ్యాలి.

ఇలా ఎన్నిసార్లు కావలిస్తే అన్నిసార్లు.

<u>కాస్టింగ్ ఆన్ :</u> రెండు నీడిల్‌లతో— ఈ పద్ధతి వల్ల అంచులు చక్కగా రావాలంటే మొదటి వరుస 'కాస్టాన్ స్టిచ్'ల వెనక్కి కుట్టాలి. ఇది కష్టంతో కూడిన పని. మెడ ఉన్న దుస్తులకి ఇది వాడటం మంచిది కాదు.

బొమ్మ 5 : ఇందులో సూచించినట్లు, ఎడంవైపు ఎక్కువ దారం వదలకుండా ఉచ్చు వేసుకోవాలి. ఉచ్చు రెండు నీడిల్‌ల మీదా ఉంటుంది.

బొమ్మ 6 : దారం రెండు నీడిల్‌ల మధ్య నుంచి తియ్యాలి. (ఉన్ని బంతి వైపునుంచి)

బొమ్మ 7 : కుడివైపు నీడిల్ కదిలించి ఈ దారం బొమ్మలో చూపించినట్లు అవతలకి తీస్తే రెండింటిమీదా ఉచ్చులు ఉంటాయి.

బొమ్మ 8 : తర్వాత, కుడి నీడిల్ మీద ఉన్న ఉచ్చు ఎడం నీడిల్ మీదకి మార్చాలి. ఆ పైన బొమ్మలు 6, నుంచి చెప్పినది ఎన్నిసార్లు కావలిస్తే అన్నిసార్లు చేసుకోవాలి.


<u>కాస్టింగ్ ఆన్: కార్డెడ్ పద్ధతి—</u> అంచు గట్టిగా వస్తుంది ఈ పద్ధతి అవలంబిస్తే. రెండు నీడిల్‌లు వాడినప్పుడు వేసే స్టిచ్‌లు రెండు ఎడం నీడిల్ మీద ఉన్నప్పుడు బొమ్మ 9లో చూపినట్లు కుడివైపు నీడిల్‌ని రెండు స్టిచ్‌ల మధ్యనా గుచ్చి మామూలుగా నిట్టింగ్ కొనసాగించాలి— నీడిల్ మొన ఎడంవైపు ఉచ్చుల మధ్య గుచ్చాలి కాని ప్రతి స్టిచ్‌కీ ఉచ్చులోకి గుచ్చకూడదు.

బొమ్మ 10 : సాక్స్, స్టాకింగ్స్ మొదలయిన వాటికి కావలసిన 'రౌండ్' నిట్టింగ్‌కి అవసరపడే పద్ధతి: మొదట చెప్పిన 'థంబ్' పద్ధతి వాడి కావలసినన్ని స్టిచ్‌లు వేసుకున్న తర్వాత వాటిని అవసరం అయినట్లు 3 నీడిల్‌ల మీదకి సమానంగా ఎక్కించాలి. (నిట్టింగ్ పుస్తకాలలో ఇది ఎలా చెయ్యాలో, కావలసిన దుస్తులకి వర్తించే క్రమ పద్ధతిలో చెబుతారు.) ఈ బొమ్మలో నాలుగవ నీడిల్ ఎలా తీసుకురావాలో సూచించి ఉంది.

సాక్స్‌కి, సాధారణంగా 'థంబ్' పద్ధతి వాడటం మంచిది. దారం సన్నటి దయితే 'కాస్ట్ ఆన్' అంచుకి మాత్రం రెండుపేటలు వేసి మిగతా ఒకే పేట వాడచ్చు.

<u>నిట్ లేక ప్లెయిన్ స్టిచ్ :</u> అసలు ఇది చాలా ముఖ్యమయినది.

బొమ్మ 11 : కావలసినన్ని స్టిచ్‌లు ఒక నీడిల్ మీద వేసి, నీడిల్ మొన బొటనవేలు, మొదటి వేలుకి సుమారు అర్ధ అంగుళం పైకి వచ్చేట్లుగా పట్టుకుని— తర్వాత, రెండవ నీడిల్ మొన మొదటి



స్టిచ్ లోపలికి గుచ్చాలి. ఇది స్టిచ్ ముందుగా వెళ్లి వెనక్కి రావాలి.

బొమ్మ 12 : తర్వాత దారం రెండు నీడిల్ మధ్య నుంచి లాగాలి.


ఆ పైన దారం వేళ్లమధ్య నుంచి జార విడవ కుండా ఉచ్చుని ఎడం నీడిల్ మీద మొదటి స్టిచ్ ద్వారా— కుడివైపు నీడిల్ మొన సహాయంతో— లాగాలి. (బొమ్మ 13.)


బొమ్మ 14 : ఎడంవైపు నీడిల్ మీద స్టిచ్ లాగేసి కుడివైపుది అలాగే ఉంచాలి.


తర్వాత బొమ్మ 11కి చెప్పిన పద్ధతి— కుడి వైపు నీడిల్ గుచ్చటం — వాడి, స్టిచ్‌లు అన్నీ ఎడంవైపు నీడిల్‌నుంచి అవతలవైపు నీడిల్‌కి మార్చెయ్యాలి.


మార్చిన తర్వాత నీడిల్‌ని అవతల చేతిలోకి— అంటే కుడివైపు నీడిల్ ఎడం చేతిలోకి అన్నమాట —మార్చి కాళీగా ఉన్న నీడిల్‌తో ఈ పద్ధతి క్రమాన్ని ఎన్నిసార్లు కావలిస్తే అన్నిసార్లు అవలంబించాలి.

<u>పర్‌ల్</u> : ఇది కూడా చాలా ముఖ్యమయిన స్టిచ్ లలో ఒకటి.










బొమ్మ 15 : నిట్ స్టిచ్‌లాగే స్టిచ్‌లు వేసిన నీడిల్ ఎడంచేతిలో పట్టుకుని కుడినీడిల్ మొన మొదటి స్టిచ్ ముందుగా గుచ్చాలి. పర్‌ల్ చేసే ప్పుడు ఉన్ని దారం ఎప్పుడూ అల్లికకి ముందు గానే ఉండాలి.


బొమ్మ 16 : కుడిచేతి మొదటివేలు వాడుతూ దారం రెండు నీడిల్‌ల మధ్య లాగాలి. తర్వాత కుడి నీడిల్‌కి చుట్టూ తా వచ్చేట్లు చెయ్యాలి. ఈ నీడిల్ మొనవాడి ఉచ్చు వెయ్యాలి. 'నిట్'లో వలెనే మొదటి స్టిచ్ ఎడంవైపు నీడిల్ మీద నుంచి జారి పోవాలి.


పరల్ వాడటంవల్ల అల్లిక ఒక వైపు నున్నగా ఉండదు కాని ఇది కూడా చూడటానికి బాగానే ఉంటుంది.


స్టాకింగ్ స్టిచ్:—ఒక వరస నిట్ చేసి, మరొక వరస 'పర్‌ల్' చేస్తే స్టాకింగ్ స్టిచ్ వస్తుంది. అన్నీ నిట్ చేస్తే (అంటే ప్లెయిన్ స్టిచ్ వేస్తే) గార్టర్ స్టిచ్ అంటారు. ఎత్తుగా లేచిన చారలు వస్తాయి.

స్ట్రయిప్:— అడ్డంగా 'చారలు' రావాలంటే గార్టర్ స్టిచ్‌తోబాటు స్టాకింగ్ స్టిచ్ మార్చి మార్చి వాడాలి. చారల వెడల్పు ఎంత కావలిస్తే అంత వస్తుంది.









<u>గ్రాఫ్‌టింగ్</u> :— కలపడం. రెండు వరసల నిట్టింగ్‌ని కలపడాన్నే గ్రాఫ్‌టింగ్ అంటారు.

రెండు నీడిల్‌లమీదకి సమంగా స్టిచ్‌లని విభజించిన తర్వాత అల్లికలని అవతల వైపులు ఎదురయ్యేట్లు ఉంచాలి. ఉన్ని దారం ఎక్కించిన సూదిని పర్‌ల్‌కి గుచ్చినట్లే ముందున్న నీడిల్ మొదటి స్టిచ్‌లోకి గుచ్చాలి. నిట్టింగ్ నీడిల్ స్టిచ్‌ని వదిలెయ్యాలి. తర్వాత రెండవ నీడిల్ మొదటి స్టిచ్‌లోనుంచి నిట్టింగ్‌లోలాగ తియ్యాలి. ఈ సారి నిట్టింగ్ నీడిల్ స్టిచ్‌ని వదిలెయ్యాలి.

a) సూదిని ముందు నీడిల్ మొదటి స్టిచ్‌లో నుంచి నిట్ వేసినట్లు తీసి లాగెయ్యాలి. ఉన్ని దారాన్ని పర్‌ల్‌లోలాగ ముందు నీడిల్ రెండవ స్టిచ్‌లోనుంచి తీసి అలాగే ఉంచాలి. సూదిని నిట్టింగ్‌లోవలె వెనక నీడిల్ రెండవ స్టిచ్‌లో నుంచి తీసి ఉంచాలి. a) తర్వాత చెప్పినదంతా మళ్లీ మళ్లీ అన్ని స్టిచ్‌లూ కలిసినంతవరకూ చెయ్యాలి.

<u>మాస్ స్టిచ్</u>:—బేసి సంఖ్యకల స్టిచ్‌లు కాస్టాన్ చేసి ఒక్కొక్క వరసకి ఒక నిట్, ఒక పర్‌ల్ వెయ్యాలి.

ఒకవేళ సరి సంఖ్యలో స్టిచ్‌లు వెయ్యవలసి వస్తే కూడా మాస్ స్టిచ్ వెయ్యొచ్చు. ప్రతి వరసనీ అంతకుముందు వాడిన స్టిచ్‌తోనే ప్రారంభించాలి.

<u>రిబ్బింగ్</u> : పైకి తేలిన చారలు ఒక నిట్ ఒక పర్‌ల్ వేస్తే ఒక రకమయినవి, రెండు నిట్‌లు, రెండు పర్‌ల్‌లు వేస్తే మరొక రకం వస్తాయి.

<u>కాస్టింగ్ అఫ్</u> :

చివరి వరసమీద స్టిచ్‌లు కట్టటాన్నే కాస్టింగ్ అఫ్ అంటారు. మొదటి రెండు స్టిచ్‌లు నిట్ చేసి, ఎడమ చేతి నీడిల్‌తో మొదటిస్టిచ్‌ని రెండవ దానిమీదకి వెయ్యాలి. చివరి స్టిచ్ వరకూ ఇలాగే చేసి, ఉన్ని దారం తెంపి, స్టిచ్ చివరి ఉచ్చు ద్వారా లాగెయ్యాలి. కాస్టింగ్ అఫ్ వల్ల అంచులలో అల్లిక ఊడి పోకుండా ఉంటుంది.

<u>డిక్రీసింగ్ (తగ్గింపు)</u> :


ఎడం చేతి నీడిల్ మీద స్టిచ్‌ని కుడి చేతి నీడిల్ మీదకి మార్చాలి కాని నిట్ వెయ్యరాదు. తర్వాత స్టిచ్ నిట్ చేసి ఎడం నీడిల్‌తో మొదట వేసిన స్టిచ్‌ని నిట్ చేసిన స్టిచ్ మీదకి లాగి నీడిల్ మొన మీద నుంచి తీసెయ్యాలి. రెండు స్టిచ్‌లు ఒకటి గా మారటం జరుగుతుంది.

ఎన్నో పద్ధతులు ఉన్నాయి కాని బాలెరోకి సరిపోయేది ఇలా ఉంటుంది. (ముందు చూడండి.)

2 స్టిచ్‌లు కలిపి నిట్ వెయ్యాలి. (టుగెదర్) అంటే, కుడి నీడిల్‌ని ఎడం నీడిల్ మీదనున్న మొదటి రెండు స్టిచ్‌ల లో నుంచి గుచ్చాలి. రెండిటినీ ఒక స్టిచ్‌గా వెయ్యాలి.

<u>ఇంక్రీసింగ్</u> :

ఒకే స్టిచ్‌లోనుంచి, మొదటముందు వైపు నుంచి తర్వాత వెనక వైపునుంచీ మొత్తం రెండు



సార్లు నిట్ చెయ్యాలి. ఇది నిట్‌కి పర్ల్‌కి అయితే నిట్ చేసే బదులు పర్ల్ చెయ్యాలి అంతే!

పికింగ్ అప్ :

అల్లిక ఎడం చేత్తో పట్టుకోవాలి. నీడిల్‌ని అల్లిక అంచుకి గుచ్చి (నిట్ వేసినట్లు) ఉచ్చు వెయ్యాలి. ఎన్నిసార్లు కావలసివస్తే అన్నిసార్లు ఇలా చెయ్యాలి.

బొలెరో అల్లే పద్ధతి

బొలెరో :

చిన్న కోటువంటి స్వెటర్. 3—ప్లై ఫింగరింగ్‌కాని అంగోరాకాని వాడచ్చు.

కొలతలు :

పొడుగు—15 అంగుళాలు. ఛాతీ 32, 34అం.

కావల్సిన వస్తువులు :

3—ప్లై ఉన్ని—5 ఔన్సులు.
నం. 12 నీడిల్—ఒక జత.
నం. 10 నీడిల్—ఒక జత.

గమనిక :

ఈ అల్లికలో మొత్తం స్టాకింగ్ స్టిచ్ ముఖ్యమైనది.

ముందుభాగం—కుడివైపు :

20 కాస్టాన్ స్టిచ్‌లు వెయ్యాలి. ఇష్టం వచ్చిన పద్ధతి వాడవచ్చు.

ముందు వైపు అంచులకి వరస విడిచి వరస ఇంక్రీజ్ (ఎక్కువ) చెయ్యాలి

పక్కల అంచులకి ప్రతి పదవ వరసకీ ఇంక్రీజ్ చెయ్యాలి.

ఈ విధంగా 48 స్టిచ్‌లు పూర్తి అయ్యే వరకూ అల్లాలి.

తర్వాత ప్రతి ఆరవ వరసకీ పక్కల అంచుకి మాత్రం ఒక ఇంక్రీజ్ చెయ్యాలి. ఇలా మొత్తం 48 స్టిచ్‌లు (అంటే 43 తర్వాత అదనంగా 5) పూర్తి కావాలి.

అల్లిక 7½ అంగుళాలు వచ్చేదాకా మామూలుగా స్టిచ్‌లు వేసుకుంటూ పోవాలి. ముగింపు పక్క అంచుమీద అవాలి.

చెయ్యి (దూర్చేభాగం లేక ఆర్మ్‌హోల్):

మొదటి 5 స్టిచ్‌లు కాస్టాఫ్ చెయ్యాలి. తర్వాత ఈ భాగం అంచు వెంబడే వరస విడిచి వరసలో 2 నిట్ స్టిచ్‌లు కలిపి వెయ్యాలి. ఇలా 33 స్టిచ్‌లు పూర్తి చెయ్యాలి.

33 అయిన తర్వాత మామూలు స్టాకింగ్ స్టిచ్‌తో 7¼ అంగుళాల నిడివి వచ్చేవరకూ అల్లాలి.

భుజం :

మొదటి వరసలో, ఆ తర్వాత వరస విడిచి వరసలో 11 చొప్పున మొత్తం 33 స్టిచ్‌లూ కాస్టాఫ్ చెయ్యాలి.

ముందుభాగం—ఎడంవైపు :

కుడివైపు చేసినట్లే కాని తిప్పి చెయ్యాలి.

వీపు :

నంబర్ 10 నీడిల్‌లు వాడాలి. 110 స్టిచ్‌లు వెయ్యాలి—5 వ వరసలో ఈ చివరా, ఆ చివరా ఒక ఇంక్రీజ్ చెయ్యాలి. తర్వాత ప్రతి 10 వ వరసలో కూడా అదేవిధంగా 120 స్టిచ్‌లు పూర్తి చెయ్యాలి. ఆపైన ప్రతి 6 వ వరసలోనూ 128 స్టిచ్‌లు అయ్యేవరకూ ఇంక్రీజ్ చెయ్యాలి. చెయి దూర్చే చోటు వచ్చేవరకూ నేరుగా సాగిపోవాలి.

చెయ్యి (దూర్చేభాగం) ఆకారం (షేపింగ్):

ఇరువైపులా 4 స్టిచ్‌లు, 2 వరసలలో కాస్టాఫ్ చెయ్యాలి. తర్వాత ప్రతి వరసలోనూ చెరొక వైపూ ఒక స్టిచ్ కలిపి తియ్యాలి. (టుగెదర్) ఈవిధంగా 100 స్టిచ్‌లు మిగిలేవరకూ తియ్యాలి. ముందరవైపు భుజం కొలతకి సరిపోవాలి.

భుజం ఆకారం (షేపింగ్):

తర్వాత 6 వరసలలోనూ ప్రతి వరస ప్రారంభంలో 11 స్టిచ్‌లు కాస్టాఫ్ చెయ్యాలి.

మిగిలిన 34 స్టిచ్‌లూ తర్వాత కాస్టాఫ్ చెయ్యాలి.

అంచు లేక పట్టీ :

కోటులాగ వేసుకునేది కాబట్టి పట్టీ ఉంటుంది.

12 నం. నీడిల్ వాడి 15 స్టిచ్‌లు కాస్టాన్ చెయ్యాలి. కాని వీటిని నిట్ 1, పర్ల్ 1, రిబ్‌గా చెయ్యాలి. ఇటూ, అటూ పర్ల్‌తోకాక, నిట్‌తో ముగించాలి (ప్రతి వరసలోనూ). పట్టీ నిడివి 66 అంగుళాలు.

చేతులు :

12 నం. నీడిల్ వాడి 15 స్టిచ్‌లు వెయ్యాలి. తర్వాత 13 అంగుళాల పట్టీవేసి కాస్టాఫ్ చెయ్యాలి

పట్టీ తీసుకుని దాని మంచి వైపునుంచి 92 స్టిచ్‌లు నీడిల్ మీదకి ఎక్కించాలి. (పిక్కింగ్ అప్). ఒక వరస పర్ల్ చెయ్యాలి.

ఆపైన స్టాకింగ్ స్టిచ్ వెయ్యాలి. తర్వాత వరసలో చెరొకవైపూ ఇంక్రీజ్ చెయ్యాలి. ప్రతి 6 వ వరసలో ఇటొకటి, అటొకటి 104 స్టిచ్‌లు వచ్చేవరకూ ఇంక్రీజ్ చెయ్యాలి. ఈ విధంగా 6 అంగుళాలు వచ్చేదాకా అల్లాలి.

చేతి పై భాగం షేపింగ్ :

10 స్టిచ్‌లు కాస్టాఫ్ చెయ్యాలి. రెండవ వరసలో కూడా అంతే. ప్రతి వరసలోనూ ఇటొకటి, అటొకటి 66 స్టిచ్‌లు వచ్చేవరకూ డిక్రీజ్ చెయ్యాలి. (తగ్గించాలి.)

తర్వాత వరస విడిచి వరస 48 స్టిచ్‌లు మిగిలేవరకూ డిక్రీజ్ చెయ్యాలి.

మళ్లీ డిక్రీజ్ చెయ్యాలికాని ప్రతి మూడవ వరసకి 38 మిగిలేవరకూ చెయ్యాలి.

ఇది అయిన తర్వాత మళ్లీ ప్రతి వరసలోనూ 20 స్టిచ్‌లు మిగిలేదాకా డిక్రీజ్ చెయ్యాలి.

మిగిలిన 20 స్టిచ్‌లకీ తర్వాత వరసలో కాస్టాఫ్ రెండవ చెయ్యి అంతే.

ముగింపు :


భుజం, పక్కలు, చెయ్యి, అడుగుభాగం అంచులు ఒక దాని కొకటి సరిపోయేట్లు అతకాలి. చేతులు 'బాడీ' (వళ్లు!)కి కలిపి కుట్టాలి.

పట్టీ బొలెరోకి కలపాలి. అతుకు కనిపించకుండా మెడదగ్గర కలపాలి.

ఎ. కమల ★



"పొయ్యి వెలిగించకుండానే వంటెలా చేస్తుందే పిచ్చితల్లీ?"
"మరి పుస్తకంలో ఆ విషయం లేదుకద పిన్నీ!"



ప్రేమకు పగ్గాలు

29 వ పేజీ తరువాయి

భాస్కరానికి తెలుసు. తనను తల్లివి కావు అంటే జానికమ్మగారు శూలాలతో పొడిచినట్లు బాధ పడుతుంది. కాని నోరు జారిపోయింది! చన్నీళ్ళు తెచ్చాడు. వేరే గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చాడు. తన ఇష్టదైవం తన కళ్ళముందరే కన్నీరు మున్నీరై పోయి, ఇలా స్తంభించిపోవడంతో భాస్కరం కళ్ళు కట్టలు తెగి పారాయి. దేవుణ్ణి ప్రార్థించడం భాస్కరం అదివరకెన్నడూ బుద్ధిపూర్వకంగా తప్ప మనస్ఫూర్తిగా చెయ్యలేదు. అప్పుడు మాత్రం అతని నెత్తురే దైవాన్ని తల్చుకున్నది. ఆవిడ కళ్ళు తెరిచింది. మళ్లీ నీర్సంగా మూసుకుంది.

జానికమ్మగారిని ఆశగాచూసి "అమ్మా!" అన్నాడు భాస్కరం.

"చచ్చిపోయింది మీ అమ్మ!" ఆమె అటు తిప్పుకుంది మొహం.

"నన్ను క్షమించు పిన్నీ! నన్ను క్షమించు పిన్నీ!" భాస్కరం ఆమె గుండెల్లో తలదూర్చి పసిపిల్లాడిలా వెక్కి వెక్కి ఏడిచాడు.

జానికమ్మగారు భాస్కరం తల నిమిరింది.

"నేను బతికే ఉన్నాను—చచ్చిపోయాక ఏడుద్దువుగానిలే......ఏడుపు దాచుకో" మన్నది.

భాస్కరాన్ని ఐదో ఏటినించి అలాగే వ్యక్తిత్వం ఎరగకుండా ఆమె అదుపు చేసింది. పాతికేళ్లవాడైన ఇప్పుడూ అలాగే చేస్తానంటుంది.

భాస్కరం ఏడవలేదు. "పిన్నీ! మంచినీళ్ళు తాగుతావా?" అన్నాడు.

లేచి కూచుని పయిట సవరించుకుని విడిపోయిన జుట్టు ముడివేసుకుని "సవితి కొడుకు కదూ నువ్వు నాకు?" అన్న దామె. ఆమె కళ్ళు ఎర్రగా ఉన్నాయి. కోపం అహం వాటిలో తాండవ మాడుతున్నది.

"కాను" అన్నాడు మంచినీళ్ల గ్లాసిచ్చి.

"పిల్లలొస్తారు—మీ నాన్నగారొస్తారు! లేచి మొహం కడుక్కోనిరా! లేకపోతే నేను సవతి తల్లి ప్రాపకంగా నిన్ను కొట్టాననుకుంటారు!" అన్నదామె.

భాస్కరం విలవిల లాడిపోయాడు. భగవంతుడు పిన్నికి ఇంత శూలల్లాంటి మాటలాడగల శక్తి నిచ్చినందుకు వాణ్ణి తిట్టుకున్నాడు.

"నన్ను చంపనేనా చంపవు పిన్నీ! చంపినా బాగుణ్ను" అనుకుంటూ మొహం చన్నీళ్లతో కడుక్కున్నాడు. వచ్చి కూచున్నాడు. ఆమె లేచి వంట ఇంట్లోకి వెళ్ళిపోయింది.

జానికమ్మగారికా రోజంతా ఎవరో ఉండి ఉండి శూలాలతో గుండెల్లో పొడుస్తున్నట్లే ఉంది. భాస్కరం నోటంటేగాదు. తాను సవతి తల్లిని అన్న మాట ఎవరి నోటి వెంట ఆమె వినలేదు. "వాడు నా భాసడు. వాణ్ణి నేను చేశాను" అన్నదే ఆమె విశ్వాసం. 'భాస్కరం కోసరం తను తన సర్వస్వాన్ని ఇస్తున్నాను ఇవ్వగలను' అన్నదే ఆమె నమ్మకం. భాస్కరం తన కోసరం ఏ త్యాగమూ చెయ్య నక్కరలేదు అనుకునే దామె.

"కాని ఇప్పుడో......ఇప్పుడో వాడు నన్ను పాతికేళ్ల తర్వాత సవితల్లి ననేస్తున్నాడు" అనే ఆమె బాధ.

"అంతే కాబోలు లోక ధర్మం" అనుకుందామె. ఆ మాటే ఆమెకు నచ్చనిది. లోకం తీరు దేవునిచేతా కూడా తనకూ "భాసడి"కీ మధ్య అడ్డు గోడలై నిలవరాదు. అన్నదే ఆమె ఆవేదన. కాని భాస్కరం తిరుగుబాటు చేసేశాడు! ఇక ఏం లాభం?....

కాని ధనమ్మకు ఇచ్చిన మాట?

"మా భాస్కరం సురేఖా ఇద్దరూ ఈడొచ్చిన పిల్లలు. ఆ ఇద్దరికి ఇష్టముంటే నాదేముంది. వదినా" అన్నది తను.'అంతకన్నాతనేమన్నది. గనుక?' అనుకున్నదామె. కాని ఈ సంజాయిషీ తనకే నచ్చలేదు. "ఇవాళ భాసడు నా మాట కాదన్నాడూ అని ఎలా చెప్పడం?"—అప్రతిష్ఠ కాదూ?

భాస్కరం అంత ఈడొచ్చిన వాడయ్యాడా? అదే ఆమె ఆవేదన.

ఆ రోజు రాత్రి 'పసేమిరా' నేను వూరికి వెళ్లనన్నాడు భాస్కరం. జానికమ్మగారు సుబ్బారావుగారికి ఫిర్యాదు చేసింది. "చూడండీ! వాడు అవతల పరీక్షలు పాఠాలూ దగ్గిర కొస్తున్నాయి, ఐపోతున్నాయి అంటూ, ఇవతల నా కేదో జబ్బు చేసిందని అంటూ ప్రయాణం మానేస్తున్నాడూ" అని.

సుబ్బారావుగారు భాస్కరాన్ని ఏమీ అడగలేదు. "అమ్మ వెళ్లమంటోందోయ్" అన్నాడు.

"రేపు వెళ్తానని చెప్పండి" అన్నాడు భాస్కరం. ఆ రాత్రి భాస్కరం జానికమ్మగారికి దగ్గరికి వెళ్దామనుకున్నాడు. పిల్లలిద్దరి దగ్గరా ఆమె పడుక్కుంటే బాగుణ్ణుకాని, ఆమె వేరుగా భర్త దగ్గరకివెళ్ళి అక్కడ కూచున్నది.

భాస్కరం అటువెళ్లలేదు. అతనికి తల్లీ, దండ్రీ ఇద్దరూ కూచున్నప్పుడు వెళ్లడం అలవాటులేదు. విసుక్కున్నాడు.

"అబ్బా! తలకాయ నొప్పి" అనుకున్నాడు. కాని జానికమ్మగారింక వాడితో మాటాడి ఏ విషయమూ కదప దల్చుకోలేదు. అలాగే భాస్కరం మగతగా కన్ను మూసేదాకా వూరుకున్నది.

పదిన్నర గంటలవేళ ఆమె కొడుకు మంచం దగ్గరగావచ్చి చూసి తిరిగి వెళ్లి అంజనం సీసా తెచ్చి కాస్త తలకి రాసింది. వెళ్లి పడుకున్నదేగాని, ఆమెకు నిద్ర పట్టనేలేదు.

భాస్కరం సురేఖను ఇష్టం లేదన్న మాట ఇన్నాళ్ళ మాని ఇప్పుడు ఎందుకు బయట పెట్టాడో ఆమెకు అవగాహన కాలేదు.

"ఒకవేళ ఇవాళ ధనమ్మగారి ఇంట, ఏమేనా జగడం జరిగిందా?" అన్న అనుమానం రాగానే ఆమె, ఆ ఒక్క ఆలోచనకే అవకాశమూ, నాతాపరణమూ కల్పించుకున్నది.

"బహుశా ధనమ్మగారు గర్వంగానూ స్వాతిశయం తోను ఏమేనా అన్నదేమో వీడికి మనను విరిగిపోయింది" అనిపించింది.

"ఏది ఏమైనా వాడు రేపు బళ్లోకి వెళ్లాల్సిందే. పాఠాలు పరీక్షలు ఈ విషయాల ప్రమేయంతో పాడవకూడదు" అని నిర్ణయించుకుని ఆమె బలవంతంగా కనులు మూసుకున్నది.

46

ధనమ్మగారు సురేఖను పిలిచింది. "బాగా చిక్కిపోయావు కాని......నువ్వు అలా 'రాను' అని నిష్కర్షగా అన్నందుకు ఆ అబ్బాయి భాస్కరం

ప్రేమకు పగ్గాలు

నొచ్చుకోలేదు..కదా? అనే ఆలోచిస్తున్నాను' అన్నది దగ్గర కూచో పెట్టుకుని.

సురేఖ పొడిగా నవ్వింది.

"ఎందుకు నొచ్చుకోడం—ఒకవేళ నొచ్చుకున్నా మనకేం దొడ్డమ్మా!" సురేఖ పొడి నవ్వు ధనమ్మగారికి చాలా కొత్తగా కనిపించింది.

"అదేమిటమ్మాయ్! అలా అంటావు...... భాస్కరం కాబోయే ఇంటి అల్లుడు తెలుసునా?"

"ఎవరింటి అల్లుడు దొడ్డమ్మా?" బరువుగా బిడియ పడుతూ అన్నది సురేఖ.

ధనమ్మగారు ఉలిక్కిపడి పరిశీలనగా చూసింది సురేఖను. తన సురేఖేనా? ఇలా మాట్లాడుతున్నది! ఆమె చకితయ్యింది.

"ఏం జరిగిందే! అమ్మాయ్!?"

"ఏమీ జరుగలేదు......భాస్కరం గారిని పెళ్లి చేసుకోమనకు దొడ్డమ్మా! నాకు పెళ్లే వద్దూ..." సురేఖ అక్కణ్ణించి లేచి చరచరా వెళ్లిపోయింది!

ధనమ్మగారికి తల కొట్టినట్లైంది. సురేఖ వెనుకనే వెళ్లి మంచంమీద బోర్లా పడున్న ఆ పిల్లను గద్దించింది.

"అసలేం జరిగిందే?" వని.

సురేఖ తల ఎత్తకుండానే "భాస్కరం అనే అతను మరో అమ్మాయీ....."

మధ్యలోనే ఆందోళనతోను, ఆవేశంతోను ధనమ్మగా రందుకుని "ఆఁ ఆఁ......భాస్కరం మరో అమ్మాయీ?......ఊఁ ఊఁ......ఏం చేశారేమిటి?...... చెప్పు చెప్పు......ఇంకా మించి పోలేదుతే......" అన్నది ఆమె సురేఖ మంచంమీద కూచుని ఆమె వీపుమీద చెయ్యి వేసింది.

సురేఖ భయపడ్డది. దొడ్డమ్మ ఇక విజృంభిస్తుందేమోనని!

"చెప్పమ్మాయ్! ఆ వ్యవహారం ఇప్పుడే తేల్చేయమని నలుగురి పెద్దలతోనూ చెప్పించుతానూ?"

"అది కాదు దొడ్డమ్మా!......వాళ్ళ ప్రేమించుకున్నారూ......"

"ఛీ! నోర్మూయ్! ప్రేమట! ఎవడిచ్చాడే ఆ హక్కు? ఒహొహొహొ......" ధనమ్మగారావేశంలో అంగ విన్యాసం కూడా ప్రారంభించి "నేను దీని అంతు చూస్తేగాని వదల్ను ఇల్లలకగానే పండుగా అని......చెల్లి పెళ్లి ఐందనగానే సంబరం అనుకుంటున్నాడేమో......"

ఆమె అక్కణ్ణించి విస విసా వెళ్లిపోయింది. సురేఖ సరిగ్గా అనుకున్నంతా అయింది. దొడ్డమ్మ మూర్ఖత్వం ఆ పిల్లకు బాగా తెలుసును!— కాని అలాగే వూరుకుంది.

"కాని! ఏం జరుగుతుందో అదే అవనీ...... ఎన్నాళ్లకో స్నేహం, త్యాగం అనే రంపపు కోతల మధ్య, హాలాహలంలా "భాస్కరం పద్మావతినే తప్ప తనను పెళ్లాడలేడూ అన్న మాట దాచడం?"

"అసలెందుకు అలా చెయ్యాలి?"

ఆ విషయం ఇవతలికి చెబితే కొన్ని జీవితాలు నాశనమవుతాయేమో తెలియదుకాని లోపల లోపల దాచుకోడంవల్ల గుండెలు నమిలేస్తున్నది.

సురేఖకు ఇంకేం జరిగినా ఫర్వాలేదనిపించింది! హృదయం తేలిక పడ్డట్లుంది. ఇక తనను పద్మావతి నిందించనక్కరలేదు. నిందవేయనక్కరలేదు. భాస్కరం దొంగ వేషాలు, కుతంత్రాలు పన్నుతూ "సురేఖగారూ!" అంటూ వక్క వినయం అభినయించ నక్కరలేదు.


సురేఖకు కష్టమనిపించింది. భాస్కరాన్ని తాను పెళ్లాడటానికి గల అవకాశాలున్నాయని ఎంత వారించుకున్నా మనసు ఎందుకనో ఘోషింతసాగింది! "విగ్రహించుకోవాలి"

సురేఖ కాదనుకున్నది. వాస్తవానికి సురేఖకు ఈ తలంపు ఇంతవరకూ అణుచుకున్నందున దాగిందే తప్ప ఇదివరకూ కలగక పోలేదు. కాని అదేనా? సంస్కారం!...... "అదిగాక నేను ఈ వ్యక్తిని— ఇంత పిరికివాణ్ణి కట్టుకుని ఏం సుఖపడతాను? అటు పద్మావతి కూడా సుఖపడదు" అనుకుంది!


భాస్కరం పిరికివాడేనా? అన్న ప్రశ్న మరో సారి ఆలోచించింది. "పాపం! అతని బలహీనతకు అసలు కారణం బాధ్యత......అదే వసంత పెళ్లి" అనుకున్నది మళ్లీ. "కాని అద్దైపోయిందిగా"

సురేఖకు ఎటూ పాలుపోలేదు. వాల్తేరు వెళ్ళగానే, మొదట క్లాసులో కనిపించేది పద్మావతి కదా!

"ఛీ! దాన్ని చూడగానే అదేమేనా అనొచ్చును. నేను దాన్ని కొట్టినా కొడతాను. ఇదో అప్రదిష్ట! ఉహూ.......పోతే పోయింది! వాళ్లంతా కలిసి ఏ సముద్రంలో దూకితే నాకేం! ఇక నాకీ చదువు వద్దు. నేను మా వూరు పోతాను" అనుకుంది వెంటనే.



"టికెట్లు నా జేబులోవుంటే ... ఆ రైలు ఎలా వెళ్లిపోతుందిరా ... అంత తొందరపడతావెందుకు రైలు వెళ్లిపోతుందని."



బ్రహ్మపుత్రా నదిమీద వంతెన

బ్రహ్మపుత్రా నది కిరుప్రక్కలనున్న అమిన్‌గాం పాండు పట్టణాలను కలుపుటకు కొత్తగా వేయబడిన వంతెనమీదుగా గూడ్సు ప్యాసింజరు బండ్లు చెవులు,ఘడియలు పడేట్టు శబ్దం చేసుకుంటూ రాత్రింబవళ్ళు ప్రయాణం చేస్తున్నయి. భారతీయులవల్ల సంపూర్ణముగ డిజైను చేయబడిన సరైఘాట్ వంతెనకు 7వ జూన్ 1963న ప్రధాన మంత్రి నెహ్రూ ప్రారంభోత్సవం జరపటంతో, 1910వ సంవత్సరంలో ప్రప్రథమంగా తలపెట్టిన ప్రణాళిక సఫలత చెందటం జరిగింది.

నవంబరు 1958లో పని ప్రారంభింపబడి, 10.6 కోట్ల రూపాయల ఖర్చుతో సుమారు నాలుగు సంవత్సరాలపాటు ఎడతెగని కృషితో కట్టలు తెగి పారు బ్రహ్మాండమైన నదిమీద వంతెన వేయ సాధ్యమైనది.

31వ అక్టోబరు 1962న ప్రథమంగా గూడ్సుబండి ఈ వంతెనమీద పోవటం భారతదేశపు ఈశాన్య ప్రాంతంలో శీఘ్రగతి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక సంపదకు నాంది అన్నమాట. అస్సాంలోని తేయాకు తోటలను, మానె గనులను దేశపు తదితర ప్రాంతాలతో కలిపే రోడ్డుతో కూడిన రైలుదారి ప్ర ంగా దీనివల్ల ఏర్పడ్డది.

పైన రోడ్డు, క్రింద రైలుదారి కలిగిన ఈ రెండంతస్తుల వంతెన 10 ఆర్చీలు కలిగి వున్నది. దీని కట్టుబడిలో 42 లక్షల ఘన అడుగుల కాంక్రీటు, 40,000 టన్నుల సిమెంటు, 14,000 టన్నుల ఉక్కు ఉపయోగింపబడినవి. ఈ వంతెనకు వేయబడిన ఇనప దూలాలకు 11,000 టన్నుల ముఖ్యముగు మైల్డు అండ్ హై టెన్‌సైల్ ఉక్కు వాడబడింది. అందులో నూటికి 60 పాళ్ళు జంషెడ్పూర్‌లోని ఉక్కు కర్మాగారం సరఫరా చేసింది. దేశసేవకు టాటా స్టీల్ ఉపకరించటంలో ఇది మరొక నిదర్శనం.

జాతీయ రక్షణ నిధికి
ఉదారంగా విరాళాలివ్వండి

టాటా స్టీల్

(The Tata Iron and Steel Company Limited)

IWTTN 18 A

అత్యవసరమైనట్లు గబగబ ధనమ్మగారి గదిలోకి వెళ్ళింది.

ధనమ్మగారు ఇనప్పెట్టె దీసి ఏదో దస్తావేజు కాగితాలు తీస్తున్నది. ఆమె వేళ్ళు కాగితాలను తిరగేస్తున్న తీరూ, తొందరా, ధోరణి చూస్తే ఆవిడ ఎంత మండి పడుతున్నదో ఇట్టే తెల్సుకోవచ్చును!

"దొడ్డమ్మా!" మెల్లిగా పిలిచింది సురేఖ, ఐదారు గజాలు ఎడంగా నిలబడి.

"ఏం?" ఆమె హుంకరించింది.

"నేను......నేనేమో......"

"నువ్వు భాస్కరాన్ని పెళ్ళి చేసుకోలేవు అంతేగా"

సురేఖ మాటాడలేదు.

"కాని నేను నీకు ఆ భాస్కరాన్ని ఇచ్చి పెళ్ళి చేస్తాను అన్న వాగ్దానమీదనే ఈ వసంత పెళ్ళి జరిపించాను తెలిసిందా?" ధనమ్మగారు గర్జించింది.

"నేను నేను.....ఇంటికి వెళ్ళి అమ్మనీ, నాన్న ఒకసారి చూసి వస్తాను......" సురేఖ ఇక అక్కడ నిలబడలేదు. వెనుదిరిగి వెళ్ళిపోయింది.

ధనమ్మగారికి కోపంతోనూ, ఆవేశంతోనూ రెండు క్షణాలు నోరు పెగల్లేదు. బుసలు కొట్టింది.

"హు....ఇంటికి వెళ్తుందిట! ఇల్లు..... ఇవాళ దీనికి అమ్మా, నాన్న.....అవసరం వచ్చారేం" అనుకున్నది. "అదీ చూస్తాను—" అన్నది తిరిగి కాగితాలు కట్టగట్టి సొరుగులో విసిరేసి, తలుపు "ధఢ"లున వేసేసింది!

సురేఖ వెళ్ళి మంచంమీద అలిగినట్లు పడుకున్నది. దొడ్డమ్మకు కరుణ కలగకపోతుందాని ఆ పిల్ల నమ్మకం.....

కాని ధనమ్మగారికి భాస్కరం మరొక అమ్మాయిని ప్రేమించడం—అది సురేఖకు తెలిసి—స్వయంగా తనకు చెప్పడం—చాలా అవమానంగా తోచింది.

"పిచ్చిపిల్ల! భాస్కరంమీద కోపంతో అలా అన్నదేమో" ననుకున్నది. కాని సురేఖ ధోరణి ముఖ్యంగా "ఇంటికి వెళ్ళి అమ్మనూ, నాన్ననూ చూస్తా ననడం" ఆమెకు పుండుమీద కారం జల్లినంత బాధగా ఉంది!

"ఉహ్....ఇవాళ ఈ భడవకి తల్లి దండ్రి కావల్సి వచ్చారన్నమాట!" అనుకున్నది పదే పదే.

"ఇంతకీ ఆ కుర్రవాడు బుద్ధిగా ఒప్పుకున్నాడు కదా? దీని కెందుకూ. అతగా డెవర్తెనో ప్రేమించాడట! ప్రేమ" అని సురేఖకు వినిపించేలా విసుక్కుంది. కాని సురేఖ ఉలకలేదు. పలకలేదు. ఆమెకు ఇది మరీ కష్టమనిపించింది.

"ఏమే? నీ కెవరు చెప్పారే మాట!" అన్నది సురేఖ గది గుమ్మంలో కెళ్ళి.

"నాకు తెల్సు" నన్నది సురేఖ.

"మరి......నిన్ను చూసి వెళ్ళిన్నాడు అతగాడి నోరు పెగల్లేదేం?"

బయటకు ఆమెకు వినిపించేలా ఏమీ అనలేదు. సురేఖ మనసులోమాత్రం "ఏమో.....అతన్నే అడుగు......నాకేం తెల్సు?" అనుకుంది.

ధనమ్మగారు దగ్గరిగా వచ్చింది. "మాడు సురేఖా! భాస్కరంలాంటి కుర్రవాణ్ణి నువ్వు అనుమానించి తృణీకరించడం భావ్యం కాదమ్మాయ్. హాయిగా చిల్కా గోర్వంకా అని ఈడూ జోడూగా ఉంటారనేకదా? నేను తాపత్రయం పడుతున్నది" అన్నది బుజ్జగింపుగా.

ప్రేమకు పగ్గాలు

సురేఖకు ఒంటిమీద చీమలు జెర్రులూ ప్రాకుతున్నట్లుంది. "కాదు దొడ్డమ్మా! ఆ అమ్మాయి పద్మావతిని నువ్వు చూశావు కూడా" నంది.

ధనమ్మగారు ఎవర్ని అన్నట్లు ప్రశ్నార్థకంగా చూసి—"ఎక్కడ చెప్మా!" అన్నది సురేఖ మాటలను నమ్మి.

"ముకుందరావు పెళ్ళిలో......" సురేఖ మాటలను అక్షరాలను లెక్కిస్తున్నట్లు విని ఆమె ఆలోచించింది. "ఎవరూ? ఆఁ ఆఁ..... పద్మ కుమారి అంటూ నీతో వచ్చింది నంగనాచి ఆ వయ్యారేనా?" కోపంగా అడిగింది.

సురేఖ ప్రక్కమీదనే లేచి కూచొని తల ఊపింది.

"వాళ్లవూరు?"

సురేఖకు చెప్పాలో మానాలో తెలియలేదు. వూరుకుంది.

"ఏమే! నీకు పిచ్చెత్తిందా? నువ్వా పింజారీని నిలా వెనుక వేసుకురాకు. నాకు చెప్పు...... నేను అదెవతైనాసరే ఇట్టే ఆ ప్రేమా గీమా

"చూశావా నా స్నేహితుడు నాకు జింకతోలు చెప్పులు, పర్సు, బెల్టు, టోపీ పంపాడు!"

"మీ స్నేహితుడు పెద్ద దాతలా గున్నాడే?"

"కాదు, మా స్నేహితుడు జింక."

కె వి ఎస్. (చీరాల)

వల్లకాట్లోకి పంపేస్తాను" ధనమ్మగారు సురేఖ తల పట్టుకుని ఎత్తి కళ్లల్లోకి సూటిగా చూసింది.

"అదికాదు దొడ్డమ్మా...."

"ఏది కాదు......దానికి డబ్బు అక్కరలేదు.... ప్రేమ కావాలి అంటావు అవునా?" ఆమె సురేఖ తలను విదిలించి మరీ వదిలింది. "డబ్బు విలువ నీ కెలా తెలుసే? గాబులో వుచ్చకాయలా పెరిగావు" అంది.

"పద్మావతి నా లాంటిదే. నా స్నేహితురాలు..." సురేఖ తల మోకాళ్లల్లో పెట్టేసుకుంది.

"ఓహో! అయితే ఇదంతా తమరి నిర్వాకమే నన్నమాట!" ధనమ్మగారు ఉగ్ర రూపం ధరించింది. "పెళ్లిళ్ల పేరక్క వయ్యావా? ఛీ!" చీదరించింది.

సురేఖను జుట్టు పట్టుకుని మెడ వెనక్కి వాల్చి నిలదీసింది.

"చెప్పు! ఎందుకు చేశావిదంతా? నీ కోసం గాకపోతే నేను ఆ వసంత పెళ్ళిని ఈ కంఠంలో ప్రాణం ఉండగా అవనిచ్చేదాన్ని కాదు.....కాని నువ్వు......నువ్వు ఇదంతా ఎందుకు చేశావ్? ఆ భాస్కరం ఈ పద్మావతి అందరు కూడబలుక్కున్నారా? హైఁ! ఎందుకు?" బాధతోను, దెబ్బ తిన్న అహంకారంతోనూ సురేఖ ధనమ్మను విడిపించుకుంది.

"ఔను! నాకు తెల్సు.....నువ్వు ముకుందరావు కిచ్చి నా మెడను ఉరి బోస్తావేమోననే భయంతో నోరుమూసుకుని వూరుకున్నాను" అన్నది దుఃఖావేశాలతో గాద్గదికమైన కంఠస్వరంతో సురేఖ.

ధనమ్మగారికి చెళ్ళు చెళ్ళున ఎవరో కొట్టినట్లైంది. "నేను నీకు ఉరిపోస్తానుటే?" అన్నది. గుడ్ల వెంట నిప్పులు కక్కుతూ...... అంతలోనే అటు తిరిగి గోడమున్న పటంకేసి తిరిగి భర్త నుద్దేశించి, "చూశారా! కనుక్కున్న బిడ్డ కాకపోతే చివరికి ఎలాంటి మాటలంటుందో?" నన్నది. అంతలోనే ఆమెకూ కన్నీళ్లు నిండుకొచ్చాయి. అక్కణ్ణించి వెళ్లిపోయింది.

సురేఖకు "ఆ మాట నిజంకాదు. దొడ్డమ్మా అంత మాట అనకు దొడ్డమ్మా" అని ఆక్రోశించింది హృదయం.

ధనమ్మగారు కన్నీరొత్తుకుంది. ఎంతకాదనుకున్నా "ఆమెకు తాను గొడ్రాలైనందువల్లనే కదా?" ఈ రంపపు కోత అన్న బాధ పోలేదు.

"సరే! నా మాట కాదని నా పరువు తీసిన దీనికి, నా ఆస్తి పాస్తులు మాత్రం ఎందుకు? ఒక్క చిల్లిగవ్వ ఇవ్వను" అనుకుంది. కసిగా కాని ఆమెను అవమానాగ్ని దహిస్తూనే ఉంది.

సురేఖకు ధనమ్మగారన్న మాటలు గుండె గాయం చేసినప్పటికీ, ఒకప్రక్క ఇన్నాళ్లుగా పడుతున్న వేదన తీరిందన్న మానసికోపశమనం కలిగింది.

"కాస్సేపు పోయి ప్రబిమాలితే సరి తానే ఒప్పుకుంటుంది" అనుకుంది. అమాయకంగా లేచి చడీ చప్పుడు కాకుండా, చన్నీళ్లతో మొహం కడుక్కొని వచ్చింది.

* * *

ధనమ్మగారినా రాత్రి వంటవాడు పలకరించలేకపోయాడు. సురేఖ భోజనం చేయనే లేదని ఆమెకు చెబుదామనుకుని వెళ్ళినవాడు తిరిగి వెనక్కి వచ్చేశాడు.

ఆమెకు స్తిమితం ఎంతకూ చిక్కలేదు సురేఖను తన సర్వస్వమూ అనుకుని పెంచింది. ఆ పిల్ల తన మాట వింటుందనుకుంది. తనకు నచ్చిన సమ్మంధం చేసుకుని, తను కనక పోయినా, కన్నకూతురివ్వగల సంతృప్తిని ఈ పిల్ల ద్వారా పొందుదామనుకుంది. కాని ఆ సురేఖ ఇవాళ ఏం చేసింది? ఎదురు తిరిగింది.

"తన పరువు ప్రతిష్ఠలను నాశనం చెయ్యాలని కుట్ర పన్నింది"—

భాస్కరాన్ని అవకాశమైతే పీక నలిపేద్దామనిపించింది. నల్లనివన్నీ నీళ్లు తెల్లనివన్నీ పాలూ అనుకుందే తప్ప ఆమె ఇంత కుచ్ఛితంగా భాస్కరం ఉంటాడనుకోలేదు. అతగాడు వసంతకు ముకుందరావులాంటి మంచి సమ్మంధం చూసుకున్నాడు—తను ఒక ఇష్టమైన పడుచుదాన్ని ప్రేమించా నన్నాడు. తననూ, సురేఖనూ, వెర్రి వెంగళమ్మలను చేశాడు అనుకుంది. భాస్కరం అతని మేనరికాన్ని, చిరుహాసం చిలికే పెదాలు, నొక్కులు జుట్టూ అన్నీ పెట్టుకుని ఎదురుగావచ్చి తనను వెక్కిరిస్తున్నట్లు అనిపించింది.

"సరే! ఈ ధనమ్మ సంగతి ఇంకా తెలీదు కాబోలు......చూస్తాను ఆ పద్మకుమారిని ఇతగాడెట్లా కట్టుకుంటాడో?" ఆమె పట్టుదలతోను, కసిగాను పిడికిళ్లు బిగించింది. (ఇంకా ఉంది)

వక్రగతులు

2ంవ పేజీ తరువాయి

విద్యార్థినులకు ఉండేదికాదు. లెక్చరర్ వచ్చే వరకు ద్వారం వద్దనే నిలబడి లెక్చరర్ లోనికి వెళ్ళగానే నీవు ముందంటే నీవు ముందని' వంతులు వేసుకొని 'క్యూ'లో వరుసగానో, లేక వంతులు తేలకపోతే ఒక్కసారిగా అంతా బిల బిలమంటూనో తమ స్థానాలు చేరుకొనేవారు.

"చూడండ్రా ! వీళందరకు పురుషులతో సమాన హక్కులు కావాలట ! లెక్చరర్ లేకపోతే క్లాసులో కూర్చోడానికి దమ్ములు లేవుగాని వీళ్ళు రాజ్యాంగం వెలగబెడతారట !" అని వాళ్ళకు వినిపించేటట్టు కాస్త బిగ్గరగానే అరచేవాడు వెనుకనుండి రాంబాబు. గొల్లుమనేవారు చుట్టు ప్రక్కలనున్న విద్యార్థులు.

తరువాత కొన్ని రోజులకు ఆ మాటలు విన డానికి విసుగెత్తో, లేక నిజంగానే ధైర్యం కలిగో లెక్చరర్ లేకపోయినా క్లాసులో కూర్చోవడం అలవాటు చేసుకున్నారు విద్యార్థినులు.

"అయితే సమాన హక్కులను ఉపయో గించుకోడంలో ట్రైనింగు తీసుకుంటున్నారన్న మాట. భేష్ ! వీళ్ళంతా రాజ్యాంగం ఏలడానికి పనికి వచ్చేట్టే ఉన్నారు" అని మరొక విధమైన విమర్శ వచ్చేది. అప్పుడు. రెండవ రకం విమ ర్శలో ప్రశంస ఉండడం వలన లాగుంది ఆ పద్ధ తిని మరి మార్చుకోలేదు విద్యార్థినులు.

మరొక రోజున విద్యార్థినులు తలలో పెట్టు కొని వచ్చే పూల గురించి ఈ విధంగా విమర్శిం చాడు రాంబాబు "మొక్కలపై పచ్చటి ఆకుల మధ్య, వయ్యారంగా, సన్నని తొడిమలతో, కల కలలాడే పుష్పాలనుచూసి ముగ్ధుడనవుతాను ప్రతి రోజు ఇంటిదగ్గర. ఖర్మ, ఇక్కడికి రాగానే నూనె వోడుతున్న తారులాటి నల్లటి వెంట్రుకలమీద ఆ అందమైన పూవులను చూడవలసి వస్తుంది. ఎంతో అందంగా, సుస్మితంగా కనిపించే ఈ అమ్మా యిలకు పూవులలోని అందాన్ని ఆ విధంగా నాశనం చేయడానికి చేతులెలా వస్తాయో ?"

ఆ మరునాడు ఏ అమ్మాయి కూడ జడలో పూలతో రాలేదు కాసుకు. రాంబాబు మాటలకు విద్యార్థినులపై ఉన్న ప్రభావాన్ని చూచి విద్యార్థు లంతా ఆశ్చర్యపోయారు. కాని వూరికనే పోనిచ్చే తత్వం కాదుగా రాంబాబుది. "ఈ రోజు వూరు లోని పూల దుకాణాల వాళ్ళంతా 'సమ్మె' కట్టు నట్టున్నారు. పాపం అంతా బోడిజడలతో వచ్చారు" అన్నాడు.

గొల్లుమనడం విద్యార్థులవంతు. ఉక్రోషం పట్టలేక ఒక అమ్మాయి వెనుకకు తిరిగి నాలుక బయటపెట్టి వెక్కిరించడం కూడ జరిగింది. ఆ రోజున అది మరింత వినోదాన్ని చేకూర్చింది. క్లాసులోని వాళ్ళకు ఆ విధంగా రాంబాబు క్లాసులో ఉన్న ప్రతిరోజు ఏదో విషయంపై క్లాసు గొల్లుమనేది, ముఖ్యంగా లెక్చరర్లు వెను కకు తిరిగి బ్లాక్ బోర్డుమీద ఏదైనా వ్రాసే సమయాల్లో. అలవాటు కావడం చేతనో, లేక అటువంటి సంఘటనలు క్రొత్తకాక పోవడం

వలనో లెక్చరర్ను గట్టిగా మందలించేవారు కారు.

మొదటి సంవత్సరం చివరకు వచ్చేసరికి రాంబాబు కార్య కలాపాలు మా క్లాసు ఒక్క దానికే పరిమితమై ఉండక కాలేజీ అంతకూ విస్తరించాయి. ఎన్నాళ్ళు కష్టపడ్డాడో యేమో, కాలేజీలో చదివే ప్రతి అమ్మాయి వూరి ఏ దిశనుండి వస్తుందో, ఎందరు అమ్మాయిలు సొంత కార్లలో వస్తారో, ఎందరు రిక్షాలలో వస్తారో, ఎందరు నడచి వస్తారో, ఎవరు ముందు వస్తారో, ఎవరు ఆలస్యంగా వస్తారో అన్న విషయాల మీద పరిపూర్ణ సమాచారం సేకరించాడు. రెండవ 'టెరం'లో కాలేజీ టెన్నిస్ క్లబ్‌లో మెంబరయాడు. అందువల్ల ప్రతిరోజు మధ్యాహ్నం పూటల్లో టెన్నిస్ దుస్తులు, అంటే తెల్లషర్ట్, తెల్లపాంట్, తెల్ల కాన్వాస్ షూలతో, చేతిలో టెన్నిస్ రాకెట్‌తో పెద్ద ఛాంపియన్ లాగ వచ్చేవాడు. ఎప్పుడు చూచినా పదిపదిహేను మంది విద్యార్థులు అతని చుట్టూ చేరి అతని ఘనకార్యాలను నోరు తెరచుకుని వినేవారు.

రెండవ సంవత్సరం ప్రారంభమైనా రాంబాబు వైఖరిలో ఏమీ మార్పురాలేదు. అతని ఘన కార్యాలు చాలమంది వింటూనే ఉన్నారు. ఎవ రైనా అతని సమీపంలో పాఠాల గురించి చర్చించారంటే వాళ్లకు కలం మూడిందే. "చూడండోయ్. భావి విశ్వ విద్యాలయ ప్రథములు" అని హేళన చేసేవాడు. అతనిని గూర్చి అందరకు తెలియడం వలన ఎవరూ పట్టించు కొనేవారుకారు. ఎల్లప్పుడు రంగేలీగా ఉండే అత ని చూచి కొందరు అతనికి చాల 'వ్యసనాలు' అలవడ్డాయని కూడ వదంతి పుట్టించారు. జీవితం అంటే బొత్తిగా తెలియని అమాయక విద్యార్థులు కొందరు అతనిని చూచి నిర్ఘాంత పోయారు చదువుతప్ప మిగతా ప్రపంచం తెలియని విద్యార్థులు అతనిని ఏవగించుకొని ఎలా పాసవుతాడో చూద్దాంగా !" అనుకొనే వారు. అతని అభిమానులుకూడ చాలమంది లేక పోలేదు ధైర్యం లేకగాని లేకపోతే ఆ విధమైన జీవితం గడపాలన్న కాంక్షగలవారు అనేకులున్నారు.

పబ్లిక్ పరీక్షలు మరి మూడు నెలలున్న వనుకుంటాను, కాలేజీనంతను కలవర పరచినది, రాంబాబు జీవితాన్ని సంపూర్ణంగా మార్చివేసిన సంఘటన జరిగింది. మూడు నాలుగు రోజులు వరుస కాలేజీకి రాలేదు రాంబాబు. అదేమంత అద్భుతమైన విషయం కాదు కాబట్టి ఎవరూ పట్టించుకోలేదు తరువాత వాత ఏదో ఒకరోజున ప్రత్యక్షమై, ఎవరైనా, కారణం అడిగితే ఎవరో ఒక అమ్మాయి తననే విధం పిలిచి పలుకరించిందో చక్కటి కథ సృష్టించి నోరూరేలా చెబుతాడు. ఆ రోజు ఉదయం 10 గంటలకు మొదటి పీరియడ్ కెమిస్ట్రీక్లాసు. పరీక్షలో తప్పకుండా అడిగేటటు వంటి ముఖ్యభాగాలు జరుగుతూండడం వలన అందరూ సరిగా సమయానికి చేరుకోడానికి దూసు కుంటూ వచ్చారు. కెమిస్ట్రీ లెక్చరర్ పాఠాన్ని ప్రారంభించి, తన వక్తృత్వానికి తనే మురిసి పోతూ, ఏదో లోపాన్ని దాని ఖనిజాన్నుండి ఎలా వేరు చేయాలో గంభీరంగా ఉపన్యసించుకొని పోతూన్నారు. కాని విద్యార్థులెవరూ ఆయన పాఠంవైపు దృష్టి మరల్చలేదు. ఆ రోజు స్థానిక దినపత్రిక ప్రతి ఒకటి బెంచీల చాటున చకచక ఒకరి నుండి మరొకరికి చేతులు ఎారజొచ్చింది కొన్నినిమిషాలలోనే గుసగుసలు హాలంతా వ్యాపించాయి ఆకస్మికంగా కెమిస్ట్రీ లెక్చరర్ తన పాఠాన్ని ఆపే శాడు. వ్యంగ్యంతో కూడిన చిరు నగవును మొహాన ధరించి, రెండవ సంవత్సరం పూర్తవుతున్నా క్లాసులోని వారెవరూ తనకు తెలియనట్టు నటిస్తూ ఈ విధంగా అన్నాడు.

"దిన పత్రికను శ్రద్ధగా పఠిస్తూన్న మహాశయునికి భంగపాటు కలిగిస్తే క్షంతవ్యుడను. రసాయనిక శాస్త్రము పాదరసమువలె చేజిక్కక జర్రున జారే అతి కఠినమైన శాస్త్రము అయినా విశ్వవిద్యాలయాధికారులు నిర్ణయించిన నియమావళిననుసరించి మీరందరు భావి విద్యాభ్యాసమును కొనసాగించుటకు దీనిలో కూడ ఉత్తీర్ణులు కావలసిన అవసరము కలదు. కాబట్టి ఈ శాస్త్రంపై మీరు చూపవలసిన మక్కువ ఎంతేని కలదని హెచ్చరించుచున్నాను ఏ మహాశయునికైనా అది కఠిన కార్యముగ కన్పడినచో ఆయన నిరభ్యంతరముగ బయటకు వెడలి తన పత్రికా పఠనమును కొనసాగింప వచ్చును."

ఆ సమయంలో పత్రిక చేతిలో ఉన్న విద్యార్థి పాపం, ఉక్కిరి బిక్కిరై పోయి సిగ్గుతో కంది, పోయాడు. గాభరాగా పత్రికను అటూ ఇటూ మడచి జేబులో కుక్కుకోడానికి ప్రయత్నించాడు.


"బహుశా జేబులో యిమిడేంత చిన్నది కాదను కుంటాను పత్రిక. ఆ మహాశయుడు పత్రికనిటు నా వద్దకు చేరిస్తే సంతోషిస్తాను" అని మరల అన్నాడు లెక్చరర్

అన్ని బెంచీలు దాటి లెక్చరర్ టేబుల్‌ని చేరింది పత్రిక. అప్పటికి ఆ 'మహాశయ' విద్యార్థికి కలిగించిన గాభరాతో సంతృప్తి చెందినట్టు తిరిగి ప్రశ్నించాడు లెక్చరర్.

"ఆ మహాశయునికి అత్యంతాసక్తి కలిగించిన విషయమేదో తెలుసుకో గోరుతున్నాను."

పత్రిక నిచ్చిన 'మహాశయ' విద్యార్థి మారు మాటాడక మేమంతా అంతవరకు ఏ విషయాన్ని చదివామో దానిని చూపించాడు లెక్చరర్ దగ్గరకు వెళ్లి లెక్చరర్ తనలో తాను ఆ విషయాన్ని చదువుకొంటూండగా మేము శ్రద్ధగా ఆయన ముఖ కవళికలను పరిశీలించాం. చదవడం ముగిసిన పిదప నిశ్శబ్దంగా పత్రికను మడచి ఒకప్రక్కపెట్టి అలిగి తన గంభీరోపన్యాసాన్నుపక్రమించా డాయన.

"క్రమశిక్షణకు వ్యతిరేకంగా ప్రవర్తించిన నేరంపై ఒక స్థానిక కాలేజి విద్యార్థి అరెస్టు—వారం రోజులు కారాగారవాస శిక్ష" అన్నది ఆ వార్త శీర్షిక. అప్పటికి 'మూడు రోజుల క్రిందట సైకిలు రిక్షాపై కాలేజీకి వెడుతున్న ఇద్దరు విద్యార్థినులను రాంబాబు అనే కాలేజీ విద్యార్థి మధ్యదారిలో అటకాయించి అల్లరి చేయ ప్రయత్నించాడని, సమీపంలోనున్న పోలీసు కానిస్టేబిల్ అది కనిపెట్టి అతనిని అరెస్టు చేశాడని, బెంచి



వక్రగతులు

మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచి ... వారం రోజులు కారాగారవాస శిక్ష విధించబడిందని, జుల్మానాతో నేరం తప్పిపోడానికి నిందితుని తరఫు వకీలు చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమయాయని, మిగతా విద్యార్థులు అటువంటి నేరాలు చేయకుండ ఉండడానికి ఆ శిక్ష ఒక గుణపాఠంగా ఉంటుందని బెంచి మేజిస్ట్రేట్ వ్యాఖ్యానించాడని ఆ వార్త సారాంశం (బెంచి మేజిస్ట్రేట్‌కు ఆరుగురు కుమార్తెలని తరువాత తెలిసిందిలెండి !)

ఆ సంఘటన రాంబాబు జీవిత క్రమాన్ని పూర్తిగ మార్చివేసినది. కారాగారం నుండి విడులయిన వేరుగా ప్రిన్సిపాల్ వద్దకు పోయి క్షమాభిక్ష వేడుకున్నాడు. అప్పటినుండి క్రమంతప్పక ప్రతి క్లాసుకు హాజరయ్యాడు. అందరను ఆశ్చర్యంలో ముంచెత్తిన విషయం అతని ప్రవర్తలో వచ్చిన మార్పుకాదు, పరీక్షా ఫలితాలు తెలిసిన రోజున అతను ప్రథమ తరగతిలో ఉత్తీర్ణుడు కావడం. ఎందరి మొహాలో వెలవెలపోయాయి. పెద్ద ఎక్కువ మార్కులతో క్లాసు సంపాదించకపోయినా స్వతహాగా తెలివైన వాడయినందుకు సంతోషించాను. అటు పిమ్మట నేను ఇంజనీరింగుకు వెళ్ళాను. తిరిగి రాంబాబును చూడడం అదే ప్రథమం.

తెరమీద సినిమా చిత్రాలలాగ అప్పటి సంఘటనలు స్మృతి పథంలో గిర్రున తిరిగాయి.

"మిమ్మల్నీవిధంగా కలుసుకోవడం చాల సంతోషంగా ఉంది. ఏం చేస్తున్నారిక్కడ ? అప్పటి మీ వేషభాషలకు ఇప్పటి మీరూపానికి సమన్వయం కలిగించాలంటే చాల పెద్ద సమాధానమే అవసరమయేలా తోస్తోంది. అసలు నేను ఇక్కడకు వచ్చి రోజైనా గడవలేదు. వచ్చిన వాడిని నేనేనని ఎలా తెలుసుకోగలిగారు ?" ఆశ్చర్యంగా ఉంది." అన్నాను నేను.

"మీ అమూల్యమైన సమయాన్ని ఇప్పుడు వృథా పరచడం నాకిష్టంలేదు. మీరన్నట్టుగా అప్పటి రాంబాబుకు ఇప్పటి రాంబాబుకు సమన్వయ పరచడానికి కథనం చాల ఉంది. ఈ 'ప్రాజెక్ట్'కు మీరు నియమింప బడ్డట్టు ముందుగానే తెలిసింది. మీకు తెలియకుండానే మీ అభిమానులలో నేనొకడిని. అందుకే ఓసారి చూసి పోదామని వచ్చాను."

"నా ఉద్యోగ ధర్మాన్ని జ్ఞప్తికి తెచ్చినందుకు చాలథాంక్స్. చిన్నతనాన నాతో చదివిన విద్యార్థులంతా ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో, ఏ విధమైన జీవితాలను గడుపుతున్నారో అన్న ఆలోచనలు అప్పుడప్పుడు వస్తుంటాయి. ఇంటర్మీడియట్ ఒక పెద్ద కూడలి. స్థానికంగా ఉండే పాఠశాలల నుండే కాక చుట్టు ప్రక్కల నుండి కూడ అనేకులు కాలేజీ చదువుకు వస్తారు. ఇంటరు కాగానే పలుమార్గాలు కనిపిస్తాయి భావిలోకి నడవడానికి. ఒక్కొక్కమార్గము ఒక్కొక్క విధంగా వ్యక్తుల జీవితాన్ని మలుస్తుంది. నేను తీసుకున్న మార్గాన్ని కాక, మిగతా మార్గాలలో నడచినవారి జీవితాలు నన్నెప్పుడూ ఆకర్షిస్తాయి. నాకు అవకాశంలేని అద్భుతాలేవో వారి అనుభవాని కొచ్చుంటాయని భావిస్తుంటాను. ఇంతకూ

మీరిక్కడ చేస్తున్న ఉద్యోగమేమిటో చెప్పారుకారు. కారు.''

''బడి పంతులు. బ్రతుకలేక కాదులెండి. మోజుపడే! సరే, మీకు అభ్యంతరం లేకపోతే సాయంత్రం మళ్ళీ ఇక్కడకు వస్తాను. ఇద్దరం కలసి మా ఇంటికి వెడదాం. మీరు ఆనకట్ట నిర్మాణంపబోయే స్థలం కూడ అక్కడకు దగ్గరే.''

''అలాగే నాకేమీ అభ్యంతరంలేదు. మీచరిత్ర వినాలని చాల కుతూహలంగా కూడ ఉంది.''

''సంతోషం. సాయంత్రం కలుస్తా. నమస్తే.''

పదిహేనేళ్ళ క్రితం పరిచయమున్న ముఖాన్ని అప్పుడు చూస్తే క్రితం జన్మలోని ఆత్మీయుణ్ణెవరినో ఈ జన్మలో కలసినట్లుంది.

అయిదు కొట్టిన అనంతరం సాయంత్రం మళ్ళీ వచ్చాడు రాంబాబు. అప్పటికి ఆ రోజుకు ముగియవలసిన పనులన్నీ పూర్తయాయి. ఆనకట్ట వెలియవలసిన స్థలం నైసర్గిక స్వరూపాన్నంతా పటాల సహాయంతో మనోఫలకంపై చిత్రించుకున్నాను. మరునాడు స్వయంగా వెళ్ళి పరిశీలించడానికి నిర్ణయమైంది.

బయటకు వెళ్ళే ప్రయత్నాన్ని చూసి 'జీప్'ను ఆఫీసు ముందుకు తీసుకొచ్చి నిలిపాడు డ్రైవరు. తాత్కాలిక నివాసార్థం ఒంటి ఇటుక గోడలతోను, 'ఏస్బెస్టస్' రేకులతోను కట్టిన ఇళ్ళు అవి. ఆఫీసు పనిచేస్తున్న సిబ్బందిని కలసి ఓ అరడజను ఇళ్ళు మాత్రమే ఉంటాయి. ఆనకట్ట నిర్మాణం ప్రారంభమైతే ఇంకా చాల ఇళ్ళు లేచి అదే ఒక గ్రామంగా కనిపిస్తుంది.

రాంబాబు ఇల్లు ఆ ప్రదేశానికి ఏ మాత్రం దూరం ఉంటుందో అడిగాను.

''మూడు ఫర్లాంగులకంటె ఎక్కువ ఉండదు. మహా అయితే అరమైలు''

''అయితే నడచే పోదాం. నాకు నడక అలవాటే'' అన్నాను రాంబాబు వాలకం చూసి కాయకష్టం చేయడం అతనికి అలవాటేనని గ్రహించి.

''పోనీ తిరిగి రావడానికి జీప్‌ను తీసుకు రమ్మంటారా?'' అని ప్రశ్నించాడు డ్రైవరు.

''తిరిగి వచ్చేటప్పటికి టైమెంతవుతుందని?'' రాంబాబు వైపు చూసి అడిగాను.

''ఈ రాత్రి భోజనం అక్కడే ఏర్పాటు చేయిస్తున్నాను. పది దాటుతుందేమో''

''అబ్బే, అటువంటివేమీవద్దు. ఇక్కడ మా 'స్టాఫ్' అంతా నాకోసం ఎదురు చూస్తుంటారు.''

''క్షమించాలి. ఇటువంటి గ్రామంలో మీ ప్రాణ స్నేహితుడే ఒకడుంటే, మీరు ఎంత పెద్ద ప్రభుత్వోద్యోగి అయినా, మీ సంరక్షణ భారమంతా తనే వహించేవాడు. మీరు కూడ అభ్యంతర పరచేవారు కారు. నేనా స్థానంలో లేనన్నదే నా విచారం.''

మారు మాటాడలేకపోయాను. నాకు తెలియకుండానే ఏదో అనిర్వచనీయమైన అతని ప్రభావానికి లోనవుతున్నట్టుయింది.

''సరే అయితే మీ ఇల్లెక్కడో డ్రైవరుకు చెప్పండి'' అన్నాను.

గోడకు తగిలించిన ఆ ప్రాంతం తాలూకు పటంమీద అరవై డెబ్బై అడుగులు ఎత్తుండే ఒక గుట్టను చూపిస్తూ 'దానిపైనే' అని చెప్పాడు రాంబాబు. మేమున్న ప్రదేశం నుండి యేరు వెంబడే యేరు కభిముఖంగా మూడు ఫర్లాంగులు నడిస్తే అక్కడకు చేరుకుంటాం.

''అవునవును. ఆ ఇల్లు నాకెరికే. సర్వే పని మీద చాల మార్లు అటెడుతుండే వాళ్ళం. అదితప్ప మరొక ఇల్లులేదు ఆ చుట్టుపట్ల. అందరూ దానిని ఏదో కుటీరం అంటారు. ఆనకట్ట పని పూర్తయితే దానికి బోలెడు అందం వస్తుందని అయ్యగార్లంతా అనుకుంటుంటారు. తొమ్మిది దాటిన తరువాత అక్కడి కొచ్చేస్తాను లెండి బాబూ'' అన్నాడు డ్రైవరు.

రెండుమూడు నిమిషాలు నడిచేసరికి యేటి వారన పోయే కాలిబాటన పడ్డాం. దానిప్రక్కనే కొన్ని నెలలుగా జీప్‌లూ, ఎడ్లబళ్ళూ నడవడం వల్ల గడ్డి నలిగిపోయి, మన్ను బయటపడి ఒక గతుకుల రోడ్డు తయారయింది. పశ్చిమానికి దిగిపోయే సూర్యుడు మేము నడచిపోతున్న దిక్కుగా మా కాళ్ళ దగ్గర నుండి మా పొడవుకు రెట్టింపు నీడను నేలపై ప్రసరింప చేస్తున్నాడు. వర్ష ఋతువు గడచి కొన్నిమాసాలవడం వలన నీరంతా ఇంకిపోయి ఎర్రటి ఇసుక బయట పడింది. అక్కడక్కడ చాకలాళ్ళు బట్టలు ఉతకడానికి, దగ్గరలో నున్న ప్రజల నీటి వాడకానికి యేటిలోనే త్రవ్వబడ్డ బావులు కనిపిస్తున్నాయి.

మవునాన్ని ఛేదిస్తూ ''ఎప్పుడూ పలుకరించుకోక పోయినా నేనంటే మీకింత అభిమానం కలుగడం వింతగా ఉంది.'' అని నేనే మొదలు పెట్టాను.

''అదే నేనూ చెబుతామనుకుంటున్నాను. ఎక్కడ ప్రారంభించాలో తెలియలేదు. ఆ రోజులన్నీ మీకు జ్ఞాపకానికొచ్చాయని భావిస్తాను. ఫైనలియర్‌లో 'ఆ సంఘటన' జరిగిన తరువాత మిగతా బుద్ధిమంతుళ్ళలాగే నేను కూడా ఏ క్లాసూ విడవకుండా హాజరయేవాడిని జ్ఞాపకముందా?'' అనడిగాడు రాంబాబు.

''అప్పటి సంగతులన్నీ నిన్న జరిగినంత పచ్చిగా మనసులో కొచ్చాయి. ఆ విషయంలో సంశయపడ నవసరంలేదు. కానివ్వచ్చు'' అన్నాను నేను.

రాంబాబు ప్రారంభించాడు.

''ఆ సంఘటన జరిగే టప్పటికి కళ్ళు బైర్లు కమ్మేయని చెప్పాలి. ఆ 'వారం రోజులు' పశ్చాత్తాపం నన్ను దగ్ధం కావించింది. నిశితమైన ఆత్మ విమర్శకు గురయ్యాను. ఎవరో చురకలు వేసి నేను నడుస్తున్నది సరైన మార్గం కాదని చెప్పినట్టుయింది. నా చుట్టూ కొన్ని గోడలు నిర్మించుకొని ఒక రకపు ప్రపంచంలో గడిపానంతవరకు. మిగతా వ్యక్తులలో ఒకడిని కావాలంటే నా జీవన విధానం ద్వారా నేను కోల్పోయినంతదంతా ఇతరులలో వెదికి గ్రహించాలని తలచాను. అప్పటి నుండి పాఠలు వినడంతోపాటు తోటి విద్యార్థులను విమర్శనాత్మకంగా పరిశీలించడం కూడ నా జీవన క్రమంలో ఒకటైంది.''

(సశేషం)★

సంస్కారం

11 వ పేజీ తరువాయి

బామ్మగారిని వచ్చి వెళ్ళమని చెప్పండి'' అంది రాజేశ్వరి.

తన విధానానుభవాల పరిజ్ఞానంతో రాజేశ్వరిని పరీక్షించి చూచిన బామ్మగారు "చూడు నాయనా ఇదేమిటో విడ్డూరంగా ఉంది. అమ్మాయి నెలలు పూర్తికాలే దంటుంది. కానీ, చెబుతున్న లక్షణా లనుబట్టి ఆమాట నమ్మడానికి లేదు. ఎందుకైనా మంచిది. మీవాళ్ల కెవరికైనా కబురు పెట్టు'' అంది.

మధ్యాహ్నం హోటల్లో నుంచీ కారియర్‌లో భోజనం తెప్పించాడు రమాపతి. తింటేగానీ ఒప్పుకో నని మొండికెత్తి కూర్చున్న రమాపతి సంతృప్తి కోసం రాజేశ్వరి పట్టెడన్నం తిని, తిన్నదంతా వమనం చేసుకుంది.

మామూలు ప్రకారం సాయంకాలపు వాహ్యాళికి బయల్దేరిన హైస్కూలు మిత్రులు వీధిలో నిల్చుని ఎలుగెత్తి రమాపతిని పిలిచారు. తెరలు తెరలుగా దిగులు పొరాడుతున్న ముఖంతో రమాపతి ఈవలికి వచ్చి హఠాత్తుగా తానెదుర్కొ వలసి వచ్చిన పరిస్థితిని గురించి స్నేహితులతో చెప్పుకున్నాడు. మిత్రులందరూ ఏకకంఠంతో సానుభూతి ప్రకటించారు. "ఈ వూళ్లో మంచి వైద్య సహాయం లభిస్తుందా రమాపతీ !'' పట్నానికి తీసుకెళ్లి ఉంటే బాగుండేది'' అన్నా రొకరు. "ఎందుకూ ! డబ్బివ్వగలిగితే రాణీపేట నుండి నర్సు పరుగెత్తుకుంటూ రాదూ'' అన్నారు వేరొకరు. "ఐనా, డాక్టర్లు, నర్సులు చేయగలిగింది మాత్రం ఏముంది ? ఎవరైనా ఆత్మీయులు అండగా ఉండటం అవసరం'' అన్నారింకొకరు. ఎవరికి తోచిన అభిప్రాయాన్ని వారు సెలవిచ్చి, నవ్వులతో, కేరింతలతో దూరంగా వెళ్లిపోతున్న మిత్రుల్ని చూస్తూ వేడిగా నిట్టూర్చాడు రమాపతి.

అర్థరాత్రి వరకూ ఉండి ఉండి నొప్పులు కనిపించాయి. ఆపైన రాజేశ్వరికి కాస్త కునుకు పట్టింది. కానీ, రమాపతి మాత్రం నిద్రపోగలిగిన స్థితిలో లేడు. ఇలాంటి సందర్భాల్లో ఏ సమయానికి ఎలా ఉంటుందో వూహించడం కష్టం. దేవుడి దయవల్ల ప్రస్తుతాని కేమీ తొందర లేక పోతే రేపు సాయంకాలానికల్లా అత్తగారిని తీసుకు రావచ్చు ననుకున్నాడు.

మిగిలిన రాత్రి ప్రశాంతంగానే గడిచింది. ఉదయం మొదటి బస్సుకే అత్తగారి వూరికి బయల్దేరాడు రమాపతి. బస్సు పాతికమైళ్ల వేగంతో పరుగెడితే మూడుమైళ్లల్లో అవూరు చేరుకోవచ్చు కానీ, వాయువేగాన్ని మించి పయనించే మనోవేగం ముందు బస్సు వేగం ఏపాటిది ? పోగా మార్గ మధ్యంలో ఎదురైన ప్రతి నాష్టా అంగడి దగ్గరా బస్సు ఆగిపోతూ వచ్చింది. అయిన టీ నీళ్లన్నీ త్రాగి ఆపసోపాలు పడిపోతున్న మహోదరుడైన బస్సు డ్రయివరు తన కాయాన్ని కదలిస్తున్నంత మెల్లగానే బస్సును కూడా తరలిస్తున్నాడు. మధ్యాహ్నం పన్నెండు గంటలకు గానీ బస్సు గమ్యస్థానం లేకపోయింది. చేరుకోరిక్షా

చేసుకుని అత్తగారింటి ఎదుట వాలాడు రమాపతి. వాలగానే ఏమైంది ? మూసిన కిటికీలతో, వేసిన తలుపులతో బిగించిన తాళాలతో ప్రత్యక్షమైన అత్తగారింటి ఎదుట చేష్టలు దక్కి విగ్రహంలా నిల్చుండిపోయాడు రమాపతి.

కోలుకున్న తర్వాత వాకబు చేయగా తెలిసింది— అత్తమామ లిద్దరూ యాత్రా స్పెషల్లో బయల్దేరి పూరీ, కలకత్తాల మీదుగా ఉత్తరదేశ యాత్రలకు వెళ్లిపోయారని !

ఆ క్షణాన బంధువర్గం మీద రమాపతికి పట్టరానంత కోపం వచ్చిన మాట వాస్తవం ! ప్రసవానికింకా ఒకటి రెండు మాసాల వ్యవధి ఉండవచ్చునని తాను సూచనగా జాబు వ్రాసిన మాట నిజమే! ఐతే మాత్రం ? తీర్థయాత్రల కిదా సమయం ? అసలీ అత్తారింటి వారికి ఆదినుంచీ తనపట్ల చిన్న చూపు కద్దు ! మొదటి అల్లుడేదో ఇంజనీరు. రెండో అల్లుడు బాగా ఆర్జిస్తున్న లాయరు. ఎటొచ్చీ మూడో అల్లుడైన తాను మాత్రమే బడిపంతులు!

'ఛా ఛా, ఏం మనుషులు!'—అనుకున్నాడు రమాపతి.

అత్తగారి వూరునించీ రమాపతి సరాసరి స్వగ్రామానికి బయల్దేరాడు. రాత్రి పది గంటలప్పుడు గ్రామంలో బస్సు దిగాడు. వసారాలో మంచం పైన పడుకున్న నరసింహంగారు, ఓ కార్డు ముక్కయినా లేకుండా హఠాత్తుగా వూడిపడిన కుమారుణ్ణి చూచి కంగారు పడిపోయారు. "ఏమిట్రా రమాపతీ ! ఏమైంది ? అమ్మాయి కులాసాగా ఉంది కదూ ?" అంటూ పరామర్శించారు.

"కులాసాగానే ఉంది నాన్నా ! నొప్పులు ప్రారంభమౌతున్నట్లున్నాయని చెబితే అమ్మను పిలుచుక పోదామని వచ్చాను' అన్నాడు రమాపతి.

"మీ అమ్మను పిలుచుక పోదామనా ! అందు కోసం వచ్చావా ! అదెక్కడుందిరా రమాపతీ ! మీ అక్కయ్యకు ప్రసవం చేయడానికి అని మొన్ననే హిందూపురం వెళ్లిపోయిందిగా ! ఐనా అమ్మాయికి ఇది మొదటి ప్రసవం గదా ? రమాపతీ ! ఆవిడ పుట్టింటివాళ్లేమయిపోయారు ?" విస్తుపోతూ అడిగారు నరసింహంగారు.

రమాపతి హతాశుడై అరుగుపైన చతికిల బడిపోయాడు.

* * *

మరునాటి ఉదయం తొమ్మిది గంటలకు భూమి గుండ్రంగానే ఉందని ఋజువుచేస్తూ క్రితంరోజు ఉదయం ఎక్కడైతే బయల్దేరాడో అక్కడే బస్సు దిగాడు రమాపతి. సుడిగాలిలో సూలు తెగిన గాలిపటంలా కొట్టుకపోతూ అతడు సందు మలుపు-తిరగగానే తల పైకెత్తి ఇంటి వైపు చూచాడు. చూచిన క్షణంలో అతడి శరీరంలోని రక్తం నరాల వెంట శరవేగంతో పరుగులు తీసింది. ఎందుకోగానీ ఇంటి ఎదుట జనసందోహం ప్రోగైంది. రమాపతి యిప్పుడు నడవడంలేదు. పరుగెడుతున్నాడు.

"శుభవార్తరా రమాపతీ ! నోటి నిండుకూ చక్కెర పోసిన తర్వాత గానీ చెప్పను. తెరువు. నోరు తెరువు"—చక్కెర కోసం చేతులు చాస్తున్న కుర్రాళ్ల నందరినీ తొలగ ద్రోసుకుని రమాపతి ఎదుటకు వచ్చేస్తున్నాడు కామేశం !

"బలేవారండీ మీరు ! లేకపోతే లోపలికైనా రానివ్వకుండా వీధిలోనే నిలబెట్టేస్తారా ! నాన్నగారు కనిపించలేదనేమో, కుర్రకుంక అదేపనిగా గొంతు చించుకుంటున్నాడు" అంది తలుపు చాటున నిల్చున్న కామేశం భార్య.

మిత్రుడి ఎదుట ముఖాముఖిగా నిల్చోలేక ముఖం ఆవలికి త్రిప్పుకున్నాడు రమాపతి. పుత్రోదయం మాటకేమి గానీ రమాపతికి జ్ఞానోదయం కూడా అయింది. జ్ఞానోదయానికి చిహ్నాలే అతడి కళ్లల్లో నిలిచిన ఆనంద బాష్పాలు ! ★

క్కైన గౌరవ, ప్రతిష్ఠలతో కూడుకున్న కుటుంబం. జానకి. (జమున) రామశేషయ్య కూతురు. సంగీతం - లలిత కళలపై అసక్తి ఎక్కువ. జానకి సంగీతానికి అప్పుడప్పుడు మోహన్ తాళంవేస్తూ లీనం అవుతుండేవాడు. ఇది గ్రహించిన అన్నపూర్ణమ్మ జానకిని మోహన్ కిచ్చి చేయాలనుకుంది. ఆ విషయం రామశేషయ్యకు తెలియజేసి మాట ఖరారు చేసింది కూడ. పెండ్లి నిర్ణయం సంగతి తెలుసుకున్న మోహన్ రామశేషయ్య ఇంటికి వెళ్లి తను జానకిని పెళ్లి చేసుకోవడం లేదని, మరొకరెవరినైనా మంచివరుడ్ని చూసి జానకికి పెండిచేస్తే వరుడికి కట్నం - ఖర్చులు మొదలగునవి వేసిస్తానని అంటాడు.

నా కూతురు పెండ్లికి నీవెందుకు కట్నం ఇవ్వాలి. నా కూతురు వివాహం నేను చేసుకో



'అద్దాలమేడ'లో రాధారాణి

గలను. అంటాడు రామశేషయ్య. మోహన్ ఇల్లు చేరుకుంటాడు.

"ఇప్పుడు చూడు ఎంత విషమ పరిస్థితి వచ్చి పడిందో నన్నడక్కుండా నువ్వసలు ఎందుకు మాట ఇవ్వాలి చెప్పు ?"

"ఏం ? చెయ్యరానిపని ఏమ్నేం చెయ్యమన లేదే ! పెళ్లి చేసుకోమన్నాను. అంతేగా."

"అది నువ్వన్నంత తేలిక పనికాదు."

"ఆహాఁ! కాకపోతే పెళ్లి పెటాకులూ లేకుండా సన్యాసుల్లో కలుస్తావా ?"

"ఏం........ కలిస్తే !"

"అయితే ఇంకేం ! ఫో— ఈ ఇల్లు వాకిలీ ఎందుకు ? పోయి అడవుల్లో ముక్కు మూసుకొని తపస్సు చేసుకో."

"చేసుకుంటే అదీ చేసుకుంటాను."

"ఆ తపస్సులు చేసిన వాళ్లంతా పెళ్లిళ్లు చేసుకొని సంసారాలు చేసిన వాళ్లే."

"పరేషమ్మా ! నా నమ్మకం వాడి. ఈ పెళ్లి -

అవీ - ఇవీ - అన్నీ

13 వ పేజీ తరువాయి

సంసారం— జీవితానికి ప్రతి బంధకాలని నాకో నమ్మకం. అది తప్పో, ఒప్పో నాకే తెలీదు. అది ఒప్పు అనీ, అందర్నీ ఒప్పుకోమని నేనేం బలవంతం పెట్టడంలేదు. ఒకవేళ తప్పు అయితే దాని వల్ల వచ్చే కష్టాలూ, నష్టాలూ భరించేవాణ్ణి నేను. అది కేవలం నా వ్యక్తిగత విషయం— నాకు వది లెయ్యగూడదూ.— ఇతరుల జోక్యం ఎందుకు ఇందులో."

"అయితే నాకేం సంబంధం లేదన్నమాట. అవున్లే నీకు నేనెవర్ని గనుక."

"పిన్నీ ! అలా విష్టూరంగా మాట్లాడకు పిన్నీ. నువ్వు తప్ప నాకీలోకంలో ఎవరున్నారు. నీ మాటకు ఎన్నడైనా ఎదురు చెప్పానా ?

అవీ - ఇవీ - అన్నీ

ఈ ఒక్కటేగా విన్నడిగేది. ఈ ఒక్క విషయమూ నాకు వదల కూడదా ! నాకు ఇష్టం లేని పనిచెయ్యమనడం నీకు మాత్రం ఏం న్యాయం ?''

"అవును...... నేను చెప్పిందంతా అన్యాయం. నువ్వు చేసిందంతా న్యాయం.— ఫూ ! పిచ్చి వాడు తాళువిసిరాడని దెబ్బతగలక మానదా పాపం ! ఆ తల్లిదండ్రులు ఎంత ఇదయ్యారో ఈ మాటవిని—''

"అదే నేను చెప్పేది ! ఒక్క మాట గూడ వినిపించుకోకుండా పాపం ఆయన ఆవేశంతో తల క్రిందులైనాడు. అక్కడ నిలబడలేక వచ్చే శాను. దీనికంతకూ కారణం.... నీ తొందర పాటు.''

"అవును నాయనా ! తప్పు నాదే.... ఈ చేసిన తప్పుకు నాకు శిక్ష భగవంతుడే విధిస్తాడు



"గురువును మించిన శిష్యుడు"లో రాజశ్రీ.

నే నిక్కడితోకానికి నా ముఖం చూపలేను. వన్నెక్కడ కయినా పంపించు.... పుణ్యక్షేత్రాల్లో నాలుగు రోజులు అట్లా తిరిగితే తప్ప నా కిక్కడ మనశ్శాంతి ఉండదు. ఈ వేళ రైలు ఎక్కించు — నీకు పుణ్య మంటుంది.''

ఈ సన్నివేశం _ హైదరాబాద్ మూవీస్‌వారి పౌరాణిక చిత్రంలోనిది. నిరుపమాదేవి వ్రాసి "అన్నపూర్ణా మందిరం'' బెంగాలీ కథ మూలాధారంగా తీస్తున్నారు.

మాటలు : డి. వి. నరసరాజు, పాటలు : ఆత్రేయ, ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, కొసరాజు, ఛాయ : జె. వి. సత్యనారాయణ, సంగీతం : కోదండపాణి, నృత్యం : చిన్ని సంపత్, కళ : మారన్న, దర్శకత్వం : సి. యస్ రావు, నిర్మాత : గంగాధరరావు.

ఈ చిత్రంలో అక్కినేని, జమున, గుమ్మడి,

అవీ-ఇవీ-అన్నీ

కరుణారెడ్డి, చలం, కన్నాంబ, సూర్యకాంతం, హేమలత, వాసంతి, గీతాంజలి మొదలగువారు నటిస్తున్నారు.

శ్రీ రాజరాజేశ్వరీ ఫిలిం కంపెనీ

పై కంపెనీవారు తీయనున్న తాజా సాంఘిక చిత్రానికి వీనస్ స్టూడియోలో ప్రారంభోత్సవం జరుగనున్నది.

ఈ చిత్రంలో జగ్గయ్య, కాంతారావు, మిక్కిలినేని, నాగయ్య, రాజబాబు, కృష్ణకుమారి, వాసంతి, శారదలను ఇంతవరకు ఎన్నిక చేసుకున్నారు. ఇంకా నటీనటుల ఎన్నిక జరుగుతుంది.

మాటలు, పాటలు : సముద్రాల (జూనియర్), సంగీతం : అశ్వత్థామ, ఛాయ : లక్ష్మణగోరే, కళ : మేకం, స్టూడియో : వీనస్, దర్శకుడు : కె. బి. నాగభూషణం.

పెంచిన ప్రేమ

శ్రీ కృష్ణసాయీ ఫిలింస్‌వారి "పెంచిన ప్రేమ" చిత్రమును విజయదశమి పండుగకు విడుదల చేయుటకు నిర్మాతలు సర్వ సన్నాహాలు చేస్తున్నారు.

ఈ చిత్రంలో చెల్లెలి బిడ్డను పెంచి, పెద్ద చేసిన తర్వాత ఆ బిడ్డే ఆమెను "నీవు నా తల్లివి కావు" నన్నప్పుడు ఆమెలో కలిగే కలవరం అతీతము. ఇటువంటి ఉదాత్తమైన సంఘటనలను భానుమతి ఎంతో ప్రతిభావంతంగా నటించిందని తెలుస్తుంది. భానుమతి, ఎస్. వి. రంగారావు, జానకి, హరనాథ్ మున్నగువారు నటించిన యీ చిత్రంలో భానుమతి పాటలు ప్రత్యేక ఆకర్షణ. దర్శకత్వం: కృష్ణస్వామి, నిర్మాత : యర్రా అప్పారావు.

శ్రీ జగ్గయ్యకు సన్మానం

ఈమధ్య సామర్లకోటలో "గాంధీ జయంతి" ఉత్సవాలు గాంధీచౌక్ దగ్గర జరిగాయి. యీ సందర్భంలో నటుడు, ఆదర్శభావాలు గల వ్యక్తి, రాజకీయ వేత్త అయిన శ్రీ జగ్గయ్యకు టౌన్ కాంగ్రెస్ కమిటీవారు సన్మానం చేశారు. రాత్రి 9 గం. లకు సశాస్త్రీయమైన మంగళవాయిద్యాల మధ్య శ్రీ జగ్గయ్య వేదిక నలంకరించారు. హాస్య బ్రహ్మ శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ శ్రీ జగ్గయ్యను ప్రజానీకానికి పరిచయం చేశారు. సభకు శ్రీ బేతిన వెంకటరాజు ఎం. బి. ఎస్. అధ్యక్షత వహించారు.

సన్మాన సంఘంవారు శ్రీ జగ్గయ్యకు జాతిపిత షీల్డు, సన్మానపత్రం, చందన తాంబూలాది సత్కారములతో అందజేశారు. తర్వాత స్థానిక సమాజములవారు, చుట్టుప్రక్కల గ్రామాలలోని సమాజములవారు శ్రీ జగ్గయ్యగారికి సన్మాన పత్రాలు, పూలమాలలు సమర్పించి సత్కరించారు.

శ్రీ జగ్గయ్య సన్మానానికి సమాధానంగా నాకు సన్మాన అర్హత, వయస్సు, ప్రజ్ఞ లేవని, సన్మానాలు పొందడానికి అర్హతలు రావాలంటే కొన్ని సంవత్సరాలు పట్టవచ్చునని, అప్పటికైనా అర్హుడనో, కాదో తెల్సుకోవడం చాల కష్టం అనీ, కనుక ఈ సన్మానానికి కారణం తెరపై నన్ను చూసి నాపై గౌరవ, మర్యాదలు, ఆదరాభిమానాలు కలగడమేనని భావిస్తున్నానని— అందుకు కృతజ్ఞత తెలియజేశారు.

సి. ధర్మారావు. ★

మనమూ-మన దేహస్థితి

15 వ పేజీ తరువాయి

కములు సంకోచించి మల విసర్జన జరుగుతుంది.

చిన్న ప్రేగు నిర్మితి, జఠరాశయం డుయోడినముల నిర్మితిని పోలి ఉంటుంది. అంటే దీని గోడలో పైనుంచి లోపలకు క్రమంగా (1) సీరస్ పొర, (2) మధ్య కండరముల పొర, లోపల (3) మ్యూకస్ పొర ఉంటవి. అయితే చిన్న ప్రేగు మ్యూకస్ పొరలో కొన్ని భాగములు వ్రేళ్లలాగా చిన్న ప్రేగు అంతరాళంలోకి పొడుచుకుని ఉంటవి. ఈ వ్రేళ్ళవంటి నిర్మాతలను విల్లస్సులు అంటారు. ఈ ఏర్పాటువల్ల ఆహారమును ఆహరించే (Absorb) ప్రదేశపు వైశాల్యం అధికమవుతుంది. 'ఆహరణ'కు అనుకూలంగా ఈ విల్లస్సుల నిర్మితి ఏర్పడింది.


కోలన్ నిర్మితి ఈ విధంగా ఉండదు. చిన్న ప్రేగు గోడలో కండరముల స్థానంలో కండరములన్నీ ఒక విధంగా ఉండవు. అవి వెలుపల నిలువు తీరులోనూ (Longitudinal) లోపల ఉంగరములలాగా ఏర్పడి ఉంటవి. పెద్ద ప్రేగులో ఈ నిలువు తీరులో ఉండే కండరములు పెద్ద ప్రేగు అంతటా ఉండక మూడు పట్టీలుగా ఏర్పడి ఉంటవి. స్థూలాంత్రం పొడుగుకంటె నీటి పొడవు తక్కువ. అందువల్ల స్థూలాంత్రం టొమేటో పళ్ల దండలాగా బుడగలు బుడగలు గల గోడ కలిగి ఉంటుంది. చిన్న ప్రేగులో ఆహరించుకునే ప్రదేశం విల్లస్సులవల్ల అధికమైనట్లే, నీటిని మిగిలిపోయిన ఆహార పదార్థములనూ పీల్చుకునే ప్రదేశం ఈ బుడగలవల్ల పెద్ద ప్రేగులో అధికం అవుతుంది.

శరీరంలో ఏ ప్రదేశంలోనైనా తటస్థించే వ్యాధి విశేషాలు మూడవు. అవి (1) ఇన్‌ఫ్లమేషను, (2) అపాయము, (3) డీజెనరేషను, (4) నూతన దుర్మాంసవృద్ధి (Neo Plasm)

వ్యాధివల్ల నిర్మితిలో మార్పులు కలుగుతవి. నిర్మితిలో మార్పులు కలగగానే అంగములు తమ విద్యుక్త ధర్మములను నిర్వహించలేవు. అంగములు తమ ధర్మములను నిర్వహించలేక పోవడమే రోగ స్థితి. ఒక్కొక్కప్పుడు అంగముల నిర్మితి మారక పోయినా నైరిక కారణములవల్ల, ఇతర కారణముల వల్ల వాటి ధర్మములను అవి నిర్వర్తించక పోవచ్చు. నిర్మితిలో లోపములవల్ల సంభవించే వ్యాధులను "అంగికములు" అని (Organic) నిర్మితి మారక పోయినా ధర్మ భంగం మాత్రమే తటస్థించే వ్యాధి విశేషములను ధార్మికములని (Functional) అంటారు. కారణం తెలియకుండా రోగ నివారణ సాధ్యం కాదు. ★

రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కూడ విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన.



Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 Thambuchetty Street
Madras-1. Chief Editor S. Sambhu Prasad.



"నర్తనశాల" లో ఎన్. టి. రామారావు.

Regd No. 4479 . ANDHRA SACHITRA VARA PATRIKA.